పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 157 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మంగళవారం 8-9-2026 పేజీలు 12 వెల 5/-

# ఇస్రో ప్రైవేటీకరణ జరగదు

**అంతరిక్ష వ్యవస్థ విస్తరణకే ప్రైవేటుతో భాగస్వామ్యం..**

**ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం: ఇస్రో చైర్మన్**



**బెంగళూరు, సెప్టెంబరు 7: మీడియా టుడే**

ఇస్రో ప్రభుత్వ రంగ సంస్థగానే కొనసాగుతుందని, ప్రైవేటీకరణ జరగబోదని ఆ సంస్థ చైర్మన్ వి నారాయణన్ స్పష్టం చేశారు. దేశ అంతరిక్ష వ్యవస్థను విస్తరించేందుకే ప్రైవేటు కంపెనీలు, స్టార్టప్‌లతో కలిసి పనిచేస్తున్నట్టు చెప్పారు. ఉద్యోగుల ఆందోళన చెందాల్సిన పనిలేదని, వారి సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. తయారీ, నిర్వహణ విధులను ప్రైవేటు సంస్థలకు బదిలీ చేయాలన్న ప్రతిపాదనపై అధికారిక వివరణ కోరుతూ ఈ నెల 4న తొమ్మిది ఉద్యోగ సంఘాలు ఇస్రో చైర్మన్‌కు లేఖరాసిన నేపథ్యంలో నారాయణన్ ఈ మేరకు స్పష్టత ఇచ్చారు. సోమవారం 'బెంగళూరు స్పేస్ ఎక్స్‌పో'(బీఎ?సఎక్స్) ప్రారంభోత్సవం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భారత అంతరిక్ష కార్యక్రమాలకు సుమారు 65 ఏళ్ల చరిత్ర ఉందని, ప్రస్తుతం దేశంలోని సామాన్య ప్రజలకు సేవలందిస్తున్న 56 ఉపగ్రహాలు అంతరిక్షంలో ఉన్నాయని చెప్పారు. ఇంకా వీటి అవసరం భారీ సంఖ్యలోనే ఉందన్నారు. ఆరేళ్ల క్రితమే అంతరిక్ష రంగంలో సంస్కరణలు మొదలైన విషయాన్ని నారాయణన్ గుర్తుచేశారు. ప్రైవేటు రంగం, స్టార్టప్‌లకు చేయూతనిస్తూ అంతరిక్ష రంగ వ్యవస్థను మరింత వృద్ధి చేయాల్సి ఉందని అన్నారు. 'పీఎ?సఎల్వీ లేదా జీఎ?సఎల్వీ ప్రయోగాలు జరిగినప్పుడల్లా దాదాపు 80% బడ్జెట్ మన దేశంలోని స్థానిక సంస్థలు, పరిశ్రమలకే వెళ్తున్నాయి. ఇస్రో కోసం మొత్తం 450 పరిశ్రమలు పనిచేస్తున్నాయి' అని చెప్పారు.

## 'ఎక్స్' నుంచి ఆ జర్నలిస్టు సమాచారం మీకెందుకు?

**ప్రమాదకర డ్రైవింగ్ కేసులో ఆయన ఇంటర్నెట్ వివరాల అవసరమేంటి..**

**యూపీ పోలీసులకు సుప్రీంకోర్టు ప్రశ్న**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: మీడియా టుడే**

అయోధ్య రామాలయంలో విరాళాల చోరీ గురించి బయటపెట్టిన స్వతంత్ర జర్నలిస్టు అభిషేక్ ఉపాధ్యాయ్ కేసులో సుప్రీంకోర్టు యూపీ గాజియాబాద్ పోలీసులపై ప్రశ్నలవర్షం కురిపించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫాం 'ఎక్స్' నుంచి ఆయన సమాచారాన్ని ఎందుకడిగారు.. ఇంటర్నెట్‌లో ఆయన కార్యకలాపాల అవసరమేంటని నిలదీసింది. ఉపాధ్యాయ్ కారును ప్రమాదకరంగా డ్రైవింగ్ చేస్తూ తన మోటారుసైకిల్‌ను ఢీకొట్టారని.. తర్వాత తనను దూషించి బెదిరించారని నిక్కీ గౌతమ్ అనే వ్యక్తి గత నెల 18న గాజియాబాద్ పోలీసులకు ఫిర్యాదుచేశాడు. కేసు నమోదైంది. దీనిపై అభిషేక్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అరెస్టు చేయకుండా రక్షణ కల్పిస్తూ కోర్టు గత నెల 25న ఆదేశాలిచ్చింది. తాజాగా మళ్లీ విచారించింది. ప్రమాదకర డ్రైవింగ్ కేసు దర్యాప్తులో నిందితుడి డిజిటల్ పాదముద్ర అవసరమేంటో అఫిడవిట్ దాఖలుచేయాలని పోలీసులకు స్పష్టంచేసింది. సదరు సమాచారం ఎందుకో పోలీసులు అఫిడవిట్ వేశాక.. దానిని తదుపరి ఆదేశాలిచ్చేదాకా పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని ఆదేశించింది.

# తల్లిని అవమానిస్తే.. కొడుకు రక్తం మరగదా?

## స్పీకర్‌ను దూషించిన ఎమ్మెల్సీని బర్తరఫ్ చేయాల్సిందే

**కేసీఆర్ క్షమాపణ చెప్పాల్సిందే**

**దళితులకే కాదు.. తెలంగాణ సమాజానికే అవమానం**

**బీఆర్ఎస్ పార్టీ పుట్టుకతోనే దళితులకు వ్యతిరేకం**

**అసెంబ్లీలో సీఎం రేవంత్ వ్యాఖ్యలు**

**హైదరాబాద్, సెప్టెంబరు 7: మీడియా టుడే**

"కన్నతల్లిని అవమానకరంగా మాట్లాడితే.. ఏ కొడుకుకైనా రక్తం మరగదా? స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మనసు గాయపడేలా బీఆర్ఎస్ వ్యవహరించింది. ఇది వ్యక్తిగా గడ్డం ప్రసాద్ కుమార్‌కు కలిగిన అవమానం కాదు. మాతోపాటు సభకు, యావత్ తెలంగాణ సమాజానికి జరిగిన అవమానంగా భావిస్తున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. స్పీకర్ పదవి అనేది ఒక అత్యున్నత స్థానమని, సభాపతిని గౌరవించటం మన సంప్రదాయమని, అలాంటి స్పీకర్‌పై సభ్య సమాజం తలదించుకునేలా బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు వ్యాఖ్యలు చేయటం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను సభకు జరిగిన అవమానంగా భావించి సోమవారం అసెంబ్లీలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు అనుచిత భాషతో దూషించటం క్షమించరాని నేరమని మండిపడ్డారు. సభాపతిని, ఆయన కుటుంబ సభ్యులను అవమానించేలా మాట్లాడారని, ఇది దళితులకు మాత్రమే జరిగిన అవమానం కాదని, 4 కోట్ల తెలంగాణ ప్రజలకు కలిగిన అవమానమని వ్యాఖ్యానించారు. తెలంగాణకు ఇది చీకటి రోజని అన్నారు. "బీఆర్ఎస్ పార్టీ పుట్టుకతోనే దళితులకు వ్యతిరేకం. తెలంగాణ వస్తే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని, దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామని, దళిత బంధు ఇస్తామని నమ్మించి.. ఓట్లు వేయించుకొని కేసీఆర్ మోసం చేశారు. నేరెళ్లలో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నందుకు దళితులను లారీలతో తొక్కించి చంపారు. ఖమ్మంలో గిరిజనులకు బేడీలు వేయించి నడిబజార్లో నడిపించారు. సీఎల్పీ నాయకుడిగా ఉన్న భట్టి విక్రమార్కను ప్రధాన ప్రతిపక్ష నేత పదవి నుంచి తొలగించారు. అందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను లోబరుచుకొని పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారు. దళితుడిని ప్రతిపక్ష నేతగా చూడలేకపోయారు" అని గుర్తు చేశారు. ఫాంహౌజ్‌లో ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో భాష గురించి మాట్లాడారని, ఒకవేళ ఆయన సభకు వస్తే.. చట్టసభల్లో మాట్లాడే భాష, ప్రజా వేదికల్లో మాట్లాడే భాషపై చర్చ పెడదామని భావించానని తెలిపారు. భాషపై స్వీయ నియంత్రణ పెట్టుకోవాలని, సభ్యులు అనాగరికంగా మాట్లాడటాన్ని నియంత్రించాలని, విశృంఖలత్వం, అడ్డగోలుతనం, ఏం మాట్లాడినా చెల్లుతుందనే అహంకారం పోవాలని స్పష్టం చేశారు. "నేను 20 ఏళ్ల రాజకీయ జీవితంలో రాజ్యసభ మినహా అన్ని చట్టసభలు చూశాను. జడ్పీటీసీగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా అన్ని సభల్లో ప్రాతినిధ్యం వహించాను. కానీ, ఇంత జుగుప్సాకరమైన భాష ఏ సందర్భంలోనూ, ఎవరూ మాట్లాడలేదు. స్వతంత్ర భారతదేశంలో ఎప్పుడూ ఎక్కడా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు మాట్లాడిన భాష ఎవరూ మాట్లాడిన దాఖలాలు లేవు. ఇలాంటి భాషను మాట్లాడే వారిని రాజకీయాలకతీతంగా ముక్తకంఠంతో ఖండించాలి. ఇలాంటి దుర్మార్గపు పోకడలను నియంత్రించాలి" అని స్పష్టం చేశారు. ప్రభుత్వం సంయమనం పాటిస్తే.. దానిని చేతకానితనం అనుకుంటున్నారని, అదిరించి, బెదిరించి వ్యవస్థలను లొంగ దీసుకుంటామంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుతోపాటు వారికి నాయకుడైన కేసీఆర్ కూడా ఇందుకు బాధ్యత వహించాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. సదరు ఎమ్మెల్సీతో తక్షణమే రాజీనామా చేయించాలని, కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవేళ సభ్యుడు రాజీనామా చేయకపోతే.. మండలి చైర్‌పర్సన్ స్పందించి తాతా మధును ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. పార్టీలకతీతంగా బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులతోపాటు బీఆర్ఎ?సలో ఉన్న ప్రజాస్వామికవాదులు ఖండించాలని కోరారు. ముఖ్యమంత్రి అయినా, ప్రతిపక్ష నేత అయినా, శాసన సభ్యుడు అయినా... సభలో స్పీకర్‌కు అందరూ సమానమేనని, అది గుర్తెరిగి నడుచుకోవాలని హితవు పలికారు.



స్పీకర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్చ జరుగుతుంటే బీజేపీ సభ్యులు అడ్డుకోవటం వారి చీకటి మిత్రులను కాపాడుకునేందుకేనని ముఖ్యమంత్రి ఆరోపించారు.

**అసెంబ్లీలో సెంట్రల్ హాల్‌ను ప్రారంభించిన సీఎం**

హైదరాబాద్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): శాసనసభ లాబీల్లో కొత్తగా ఏర్పాటు చేసిన 'సెంట్రల్ హాల్'ను సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందుగానే దీనిని వేద మంత్రోచ్చరణల మధ్య ప్రారంభించారు. ఈ హాల్‌కు శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు పేరు పెట్టారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. అనంతరం హాల్‌లో ప్రజాప్రతినిధులు కూర్చుని అల్పాహార విందును స్వీకరించారు.

# డిఫెన్స్‌కు దేశీ ఊతం!

## త్రివిధ దళాలకు రూ.1.10 లక్షల కోట్ల పరికరాలు

**98 శాతం స్వదేశ పరిశ్రమల నుంచే కొనుగోలు**


**రక్షణ శాఖ కీలక నిర్ణయం..'ఏవోఎన్'కు ఓకే**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: మీడియా టుడే**

త్రివిధ దళాలకు సంబంధించిన రూ.1.10 లక్షల కోట్ల ప్రతిపాదనలను రక్షణ శాఖ ఆమోదించింది. కెమికల్ బయోలాజికల్ రేడియోలాజికల్ అండ్ న్యూక్లియర్ (సీబీఆర్ఎన్), రీకనయిజెన్స్ వెహికల్స్, హై మొబిలిటీ వెహికల్స్, సెల్ఫ్ ప్రొపెల్డ్ మెకానికల్ మైన్ లేయర్స్, అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్లు, ట్వాల్ ట్యాంకులు, సర్వత్రా బ్రిడ్జి సిస్టమ్ ఆర్మీ కోసం సేకరించనున్నారు. ఈ మేరకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ నేతృత్వంలో సమావేశమైన రక్షణ పరికరాల సేకరణ మండలి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. . త్రివిధ దళాల కోసం 98 శాతం పైగా పరికరాలను మన దేశంలోని పరిశ్రమల నుంచే సేకరించనున్నట్టు రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. ఆరుద్ర రాడార్లు, వాటి నవీకరణ ఆకృతులు, మెరైన్ గ్యాస్ టర్బైన్లను నావికాదళం కోసం సేకరిస్తారు. ప్రస్తుతం వినియోగిస్తున్న ఎయిర్ రూట్ సర్వైలెన్స్ రాడార్ల స్థానంలో 'ఆరుద్ర'లను ప్రవేశపెట్టనున్నారు. యుద్ధనౌకల చాలనం కోసం మెరైన్ గ్యాస్ టర్బైన్లను వాడతారు. నావికా దళానికి అవసరమైన పరికరాల కోసం విదేశాలపై ఆధారపడటం తగ్గించడం ద్వారా వాటి ఆకృతులను భారత్‌లోనే అభివృద్ధి చేయనున్నారు. ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్, ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్, హెలికాప్టర్లను వాయుసేన కోసం సేకరిస్తారు. అలాగే, గ్రౌండ్ బేస్డ్ మల్టీపర్పస్ జామర్లు, సెక్యూర్ అసెస్ కార్డు సిస్టమ్‌లను కూడా సేకరించాలని 'డీఏసీ' నిర్ణయించింది.

**సుఖోయ్-30 నవీకరణకు గ్రీన్‌సిగ్నల్**

వాయుసేనను మరింత బలోపేతం చేస్తూ కీలక నిర్ణయాన్ని రక్షణ శాఖ తీసుకుంది. గగనతలం నుంచి గగనతలం వరకు దూసుకెళ్లే ఆర్‌వీవీ బీడీ క్షిపణుల్లో అమరేలా సుఖోయ్- 30 ఎమ్‌కేఎల్ ఫైటర్లను నవీకరించాలని నిర్ణయించింది. దానివల్ల 300 కిలోమీటర్ల దూరంలోని శత్రు లక్ష్యాన్ని అత్యంత వేగంతో పూర్తి కచ్చితత్వంతో ఛేదించే సామర్థ్యం లభిస్తుందని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. బ్రిక్స్ సదస్సు కోసం రష్యా అధ్యక్షుడు వ్లదమీర్ పుతిన్ భారత్‌కు వస్తున్నారు. ఈ నేపథ్యంలో సుఖోయ్‌లకు సంబంధించిన ప్రతిపాదనను రక్షణ శాఖ పరిశీలిస్తుండటం గమనార్హం. పుతిన్ పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య కీలక రక్షణ ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. ఇందులో సుఖోయ్- 30 నవీకరణ అంశం కూడా



ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# అన్నాదురై, ఎంజీఆర్, ఎన్టీఆర్ తర్వాత నేనే!

**తమిళనాడు అసెంబ్లీలో విజయ్ వ్యాఖ్యలు..**

**మహిళలను దూషిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక**

**చెన్నై, సెప్టెంబరు 7: మీడియా టుడే**

"అన్నాదురై, ఎంజీఆర్, ఎన్టీఆర్ తర్వాత నేనే!"- అని తమిళనాడు సీఎం విజయ్ వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. "1967, 1977, 1982, 2026.. అన్నాదురై, ఎంజీఆర్, ఎన్టీఆర్. ఈ వరుసలో ప్రస్తుతం విజయ్. ప్రజలంతా ఇలానే భావిస్తున్నారు. ప్రకృతితో పాటు ప్రజలు కూడా మాకు ఎల్లవేళలా అండగా ఉంటారు" అని అన్నారు. ఇక, మహిళలను దూషించినా, వ్యక్తిగత దాడులు చేసినా, డబుల్ మీనింగ్ డైలాగులతో మానసిక వేదనకు గురిచేసినా.. కఠిన చర్యలు తప్పవని ప్రతిపక్ష డీఎంకే నేతలను ఉద్దేశించి సీఎం విజయ్ హెచ్చరించారు. తొలుత జయలలిత పేరును ప్రస్తావించిన విజయ్.. 1989లో డీఎంకే అధికారంలో ఉన్నప్పుడు సభలో జయలలితకు జరిగిన అవమానాన్ని గుర్తుచేస్తూ.. ఆ రోజును 'చీకటి రోజు'గా అభివర్ణించారు. అలాంటి రోజులను పునరావృతం కానివ్వబోమని వ్యాఖ్యానించారు. అనంతరం.. నటి త్రిషపై ఇటీవల కొందరు చేసిన వ్యాఖ్యలను పరోక్షంగా ప్రస్తావిస్తూ.. ప్రజా జీవితంలో ఉన్న మహిళలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. రాజకీయపరంగా విమర్శించుకోవడంలో తప్పులేదని, అయితే వ్యక్తిగతంగా మహిళలను కించపరిచేలా మాట్లాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డీఎంకే పాలన అంతా అవినీతిమయమని, గతంలో డీఎంకే



అధ్యక్షుడిగా ఉన్న కరుణానిధి సీఎం పదవిని దుర్వినియోగం చేశారని విజయ్ ఆరోపించారు. కరుణానిధి సీఎంగా ఉన్నప్పుడే తన మేనల్లుడు మురసోలిమారన్.. వీరాణం టెండర్ల జారీకి కాంట్రాక్టర్ల నుండి 2.5% దాకా ముడుపులు వసూలు చేశారని విమర్శించారు. మాయమాటలతో ప్రజలను మోసగించిన డీఎంకే బూటకపు బ్రాండ్‌ను త్వరలోనే ధ్వంసం చేస్తానని శపథం చేశారు. అయితే, కరుణానిధి పట్ల తనకు గౌరవం ఉందని తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) విడుదల చేసిన 100 పేజీల నివేదికలో పార్టీ ఫండ్ పేరుతో డీఎంకే సాగించిన వసూళ్ల బండారం బయటపడిందన్నారు. పార్టీ ఫండ్ పేరుతో వసూళ్లు సాగించి మాజీ సీఎం స్టాలిన్, మాజీ ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి లబ్ధిపొందారని ఆరోపించారు.

# రాష్ట్రంలో 'సర్' గడువు పొడిగింపు


**క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు అక్టోబరు 7 వరకు అవకాశం**

**నవంబరు 5 వరకు నోటీసులు, విచారణ.. 9న తుది జాబితా**

**సవరించిన షెడ్యూల్ విడుదలచేసిన ఎన్నికల సంఘం**

**హైదరాబాద్, సెప్టెంబరు 7: మీడియా టుడే**

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) గడువును పొడిగిస్తూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణతో పాటు వాటిపై నోటీసుల జారీ, విచారణ, పరిష్కారం, తుది ఓటర్ల జాబితా ప్రచురణకు సంబంధించిన గడువు తేదీలను సవరించింది. ఈ మేరకు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం సోమవారం ఓ ప్రకటన విడుదల చేసింది. గత షెడ్యూల్ ప్రకారం క్లెయిమ్‌లు, అభ్యంతరాల దాఖలుకు ఆగస్టు 17 నుంచి సెప్టెంబరు 16 వరకు అవకాశం ఉండగా.. ప్రస్తుతం సవరించిన షెడ్యూల్‌లో ఈ గడువును అక్టోబరు 7 వరకు పొడిగించారు. దీంతో ఓటర్ల జాబితాలో తమ పేరు, చిరునామా, ఇతర వివరాలకు సంబంధించి మార్పులు, అభ్యంతరాలు ఉన్నవారికి మరింత సమయాన్ని వినియోగించుకునే అవకాశం లభించింది. క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై నోటీసుల జారీ, విచారణ, పరిష్కార ప్రక్రియకు సంబంధించిన గడువును కూడా ఎన్నికల సంఘం పెంచింది. గత షెడ్యూల్ ప్రకారం అక్టోబరు 15 వరకు ఉన్న ఈ గడువును.. సవరించిన షెడ్యూల్‌లో నవంబరు 5 వరకు పొడిగించారు. దీంతో 'సర్'లో వచ్చిన అభ్యంతరాలను సంబంధిత ఎన్నికల అధికారులు పరిశీలించి, అవసరమైన విచారణ అనంతరం నిర్ణయం




తీసుకునేందుకు అదనపు సమయం అందుబాటులోకి వచ్చింది. ఈ ప్రక్రియలు పూర్తయిన అనంతరం నవంబరు 9న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు ఈసీ పేర్కొంది.

# ఏపీ భవన్‌లో రైస్ అవుట్‌లెట్

**ప్రారంభించిన మంత్రి నాదెండ్ల**

**తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం, సరుకులు**

**కేఎన్‌ఎం, బీపీటీ అందుబాటులో ఉంచుతాం: నాదెండ్ల**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: మీడియా టుడే**

దేశ రాజధాని న్యూఢిల్లీలో నివసిస్తున్న తెలుగు ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం, నిత్యావసర సరుకులు అందించడమే లక్ష్యంగా ఏపీ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక 'రైస్ అవుట్‌లెట్'ను సోమవారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఢిల్లీలో నివసిస్తున్న తెలుగు ప్రజలకు స్వచ్ఛమైన, నాణ్యమైన మన ఊరి రుచులను, వరి వంగడాలను అందించాలనే ఉద్దేశంతోనే రైస్ అవుట్‌లెట్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు. కేఎన్‌ఎం, బీపీటీ, తదితర రకాల బియ్యం రకాలతోపాటు, ఎన్‌సీసీఎఫ్ ద్వారా సేకరించిన 64 రకాల నాణ్యమైన సరుకులను కూడా సబ్సిడీ రేట్లతో విక్రయిస్తామన్నారు.

# రేవంత్ రెడ్డి సారు మమ్మల్ని ఆదుకోండి

## రాష్ట్రంలో వెన్నెముక గాయాలతో బాధపడుతున్న దివ్యాంగులను ప్రభుత్వం ఆదుకోవాలి - నరేష్



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 07:** నా పేరు నరేష్ మాది మరికల్ గ్రామం,చౌడపూర్ మండలం,వికారాబాద్ జిల్లా.?జీవితం ఎప్పుడు ఎలాంటి మలుపు తిరుగుతుందో ఎవరూ ఊహించలేరు.నాకు 18 సంవత్సరాల క్రితం ఆటో ప్రమాదం వల్ల వెన్నుముక విరిగింది అప్పటినుంచి నేను మంచానికి పరిమితం అయ్యాను.ఏ పనులు చేసుకోవాలన్న అమ్మా నాన్నల సహకారం అవసరం. రోడ్డు ప్రమాదం తర్వాత వెన్నుముక్క విరిగి మంచానికి పరిమితమైన నేను నా వల్ల కుటుంబం చాలా ఇబ్బందులు పడింది.ఆ సమయంలో నాకంటే ఎక్కువగా నా కుటుంబం తీవ్ర వేదనను అనుభవించింది .నన్ను పూర్వపు స్థితికి తీసుకురావాలన్న తాపత్రయంతో నిమ్స్ (చీ×మీా) హాస్పిటల్లో దాదాపు రెండు సంవత్సరాలకు పైగా చికిత్స చేయించారు.

**ట్రీట్మెంట్ కోసం 20 పశువులను,కొంత భూమిని కూడా అమ్మి నాకోసం ఖర్చు చేశారు**

అయినా కూడా ఎటువంటి ఇంప్రూవ్మెంట్ లేదు మమ్మల్ని చూసుకోవడానికి ఒక సంరక్షకులు ఎప్పుడు మావెంటే ఉండాలి.?ఆ చీకటి రోజుల్లో జీవితంపై ఆశలు సన్నగిల్లుతున్న వేళ... నా జీవితంలోకి హోప్ 4 స్పందన ఒక స్వచ్ఛంద సంస్థ పరిచయమై శ్రీ కోట లక్ష్మీ నరసింహ సర్ ,రఘు అరికపూడి సర్ నా పరిస్థితిని అర్థం చేసుకుని, నేను స్వయం సమృద్ధిగా జీవించడానికి నాకు ఒక చిన్న కిరాణా షాప్ పెట్టి ఇవ్వడం జరిగింది. అలాగే నాలాంటి వెన్నుముక బాధితులకు హోప్ 4 స్పందన ఫౌండేషన్ లిస్పైనల్ కార్డ్ మెడికల్ కిట్ కూడా ఇవ్వడం జరుగుతుంది. రాష్ట్రంలో వెన్నెముక గాయాలతో బాధపడుతున్న దివ్యాంగులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదుకోవాలి అని నరేష్ విజ్ఞప్తి చేశాడు.వీల్ చైర్ ఆటల గురించి తెలుసుకొని వీల్ చైర్ క్రికెట్లో తెలంగాణ వీల్ చైర్ క్రికెట్ టీం కి ఆడుతున్నాను అలాగే స్టేట్ లెవెల్ ప్యార గేమ్స్ లో జావేలిన్ త్రో లో, మెడల్స్ గెలవడం జరిగింది అని తెలిపాడు.?మంచానికే పరిమితమైన స్థాయి నుంచి నేడు క్రీడా మైదానంలో పతకాలు గెలిచే స్థాయికి చేరుకోవడానికి కారణం నా కుటుంబం చేసిన త్యాగం, "హోప్ ఫర్ స్పందన" అందించిన చేయూత, నాలోని ఆత్మవిశ్వాసం. వైకల్యం శరీరానికే కానీ ఆలోచనలకు, సంకల్పానికి కాదు!. ప్రపంచ వెన్నెముక మరియు వెన్నుపాము గాయాల దినోత్సవాన్ని (ఔశీతీశ్రీ‌ం రాజూఅఖుశ్రీ జశీతీం ×అయిబతీఎ ఋుఎ) ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5 న జరుపుకుంటారు.సెప్టెంబర్ 5 న హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్క్లబ్లో విలేకరుల సమావేశం,అవగాహన సదస్సు నిర్వహించారు.తెలంగాణ వెన్నెముక గాయాల దివ్యాంగుల సంఘం (రాజ×రూ) రాష్ట్ర అధ్యక్షుడిగా ఎం.డి. షఫీ అహ్మద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇంటర్నేషనల్ స్పైనల్ కార్డ్ సొసైటీ (×రూజశీూ) సంస్థ 2016 వ సంవత్సరంలో ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది .వెన్నుముక మరియు వెన్నుపాముకు జరిగే గాయాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచడం. ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన తక్షణ జాగ్రత్తలు, అధునాతన శస్త్రచికిత్సల ప్రాధాన్యతను వివరించడం. వీల్చైర్కే పరిమితమైన బాధితులకు సమాజంలో సమాన అవకాశాలు కల్పిస్తూ వారిలో ఆత్మస్థైర్యం నింపడం.వెన్నెముక గాయం అనేది జీవితాన్ని పూర్తిగా మార్చివేసే తీవ్రమైన సమస్య అని, సకాలంలో సరైన చికిత్స అందకపోతే పరిస్థితి మరింత విషమిస్తుందని మలమూత్రాలు ఆధీనంలో ఉండక డైపర్లు యూరిన్ క్యాటరు వాడాల్సి వస్తుంది. పుండ్లు పడి చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది అని పేర్కొన్నారు.?రోడ్డు ప్రమాదాలు మరియు ఎత్తుల నుండి పడటం వంటి సమయాల్లో వెన్నుముక దెబ్బతినకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వైద్య నిపుణులు ఈ సమావేశంలో సూచించారు.

**అవసరమైన సదుపాయాలు:**

బాధితులకు సకాలంలో ఫిజియోథెరపీ, మెరుగైన వైద్యం, వీల్చైర్ వంటి సహాయ పరికరాలు అందించాలని కోరారు.వెన్నెముక దెబ్బతిని ఇతరులపై ఆధారపడి జీవిస్తున్న వారి పట్ల ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, ఆంధ్రప్రదేశ్ తరహాలో నెలకు ?15 వేల ఆర్థిక భరోసా (పెన్షన్/సాయం) కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగ తీవ్రమైన వికలాంగులను గుర్తించి పునారావస కేంద్రాలు ఏర్పాటు చేసి మెరుగైన ఫిజియోథెరపీ అందించాలి స్పైనల్ కార్డ్ బాధితులు ఆర్థికంగా ఎదగడానికి జీవనోపాధి కల్పించి ప్రభుత్వం సహకారం అందించాలి అని అన్నారు.

# సబితా ఇంద్రారెడ్డిపై పోలీసుల అమానుష వైఖరికి నిరసనగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

## మహిళా ఎమ్మెల్యేను గౌరవించకుండా పోలీసులు వ్యవహరించడం ప్రజాస్వామ్య విరుద్ధమని బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 07 న్యూస్**

: అసెంబ్లీ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా ఆమె జుట్టు పట్టుకుని పోలీసులు అమానుషంగా వ్యవహరించారని ఆరోపిస్తూ తీవ్ర నిరసన తెలిపారు.అసెంబ్లీకి నల్ల టీషర్టులతో వస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని నాయకులు విమర్శించారు. అసెంబ్లీకి రావాలని పిలిచి, తీరా వచ్చిన తర్వాత అరెస్టులు చేయించడం వెనుక కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతోందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిపారు.ఈ ఘటనకు నిరసనగా బడంగ్పేట్ సర్కిల్, మీర్పేట్ 58, 59, 60 డివిజన్ల బీఆర్ఎస్ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపే హక్కును అడ్డుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, మాజీ మీర్పేట్ అధ్యక్షులు కామేష్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దీపులాల్ చౌహాన్, మాజీ ఎంపీటీసీ శ్రీను నాయక్, మాజీ కార్పొరేటర్లు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, రాజ్ కుమార్, మాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్త మాధురి రమేష్, యాదగిరి ముదిరాజ్, సిద్దాల అంజయ్య, సుర్వి లత, మాజీ గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మాధవి, మహిళా నాయకురాలు సునీత, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు లలిత, కోఆప్షన్ సభ్యురాలు స్నేహలత, మహిళా నాయకులు పద్మ, బిందు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మోహన్ నాయక్, వెంకటేష్ కుర్మా, ఉప్పాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## గరిడేపల్లి బస్టాండ్ ప్రయాణికులకు అన్ని వసతులు కల్పించాలని

# ప్రజా సంఘాలు,రాజకీయపక్షల ఆధ్వర్యంలో నిరసన




**గరిడేపల్లి : సెప్టెంబర్ 7: మీడియా టుడే:**

సూర్యాపేట జిల్లాలోని గరిడేపల్లి మండల కేంద్రంలో గల నిరుపయోగంగా 26 సంవత్సరాల నుండి ఉన్న బస్టాండ్ ముందు వీ=రూ,దీ=ూ,ూ×ఖజ, మీూ మరియు వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇట్టి నిరసన కార్యక్రమంలో వివిధ నాయకులు పాల్గొని మాట్లాడుతూ, స్వయాన జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దత్తత తీసుకున్న గ్రామం గరిడేపల్లి అని, అలాంటి గ్రామం ఇప్పుడు చాలా ప్రధాన సమస్యలకు నిలియంగా మారింది అని తెలుపుతూ గ్రామంలో ఒక గ్రంథాలయం లేదు ఒక బస్టాండ్ లేదు ముఖ్యంగా బస్టాండ్ గురించి మాట్లాడుతూ వారు2000 వ సంవత్సరశీలో ప్రజల డబ్బు లక్షల రూపాయలతో ప్రారంభించిన గరిడేపల్లి బస్టాండ్ నేడు శిథిలావస్థకు చేరింది. 26 సంవత్సరాలుగా ఒక్క రిపేర్ లేదు. ఉపయోగము లేదు,నేడు ఏదో ఆదాల బాధల నామామాత్రపు పనులు చేసి, ప్రజలను ఇబ్బంది పెట్టి, బస్టాండ్ లో ఎలాంటి సౌకర్యాలు లేకుండా, ప్రయాణికులను బస్టాండ్లోకి రప్పించడం చాలా బాధాకరమైన విషయం అని, తక్షణమే =జ అధికారులు, ప్రభుత్వం స్పందించి మండల ప్రజాల ఇబ్బందులు తొలగించాలని, బస్టాండ్ కి సంబంధించిన లోపాలు మరియు కావాల్సిన అవసరాలు వారు మీడియాకీ తెలియపరిచారు.ప్రధాన సమస్యలు:1. ప్రాణాలకు ఎసరు: పైకప్పు పెచ్చులు ఊడి పడుతున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియదు. ప్రజల ప్రాణాలకు అనుకోకుండా ఏమైనా జరిగితే ఎవరు బాధ్యులు,బస్సులు బస్టాండ్ లోకి వచ్చే మార్గం అంతా బురదమయం, సీసీ రోడ్డు నిర్మించాలి.2. వసతులు శూన్యం: టాయిలెట్లు లేవు, నీరు లేదు, లైట్లు, ఫ్యాన్లు, చైర్స్, ఎంక్వయిరీ, జజ కెమెరాలు ఏమీ లేవు. జిల్లా కేంద్రానికి మరియు ఇతర రాష్ట్రాలకు వెళ్లే బస్సులు కూడా ఇక్కడ ఆగుతాయని, కనీసం ఊర్లకు సంబంధించిన బోర్డ్స్ లేవు.3. అపరిశుభ్రం: ప్రహరీ లేదు. చుట్టూ చెత్త, కంప, పాములు. జంతు కళేబరాలు. ఇక్కడ మనుషులు కూడా చనిపోయారు.4. నిర్మాణ లోపం: బస్టాండ్ కిందికి ఉంది. వర్షానికి నీరు నిలుస్తుంది. ముందు రోడ్డు మట్టి. పక్కనే 33/11 పవర్ స్టేషన్.5. దుర్వినియోగం: బెల్ట్ షాప్ కు పర్మిషన్. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా.6. ప్రజలను ఇబ్బంది: టూ-సైడ్ బస్సులు ఆపడం లేదు. ప్రజా అవసరాల రవాణాకు దూరంగా ఉంది.ప్రజల డిమాండ్: కోరిక సెంటర్ లోని పోలీస్ స్టేషన్ స్థలంలో నూతన బస్టాండ్ కట్టాలి. అక్కడ నిర్మిస్తే ప్రజలకి సౌకర్యంవంతంగా ఉంటుంది మరియు షాపింగ్ మాల్స్, ఇతర జనరల్ స్టోర్స్, షెటర్స్ ఏర్పాటు చేస్తే ఆర్టీసీకి కూడా ఆదాయం వస్తుంది. అవసరమైతే ఇప్పుడు బస్టాండ్ ఉన్న స్థలంలోకి పోలీస్ స్టేషన్ తరలించాలని, అలా చేస్తే పోలీస్ స్టేషన్ కూడా ప్రశాంతమైన వాతావరణం ఉంటుందని ప్రజలకు, మరియు పోలీసులు కూడా సౌకర్యవంతంగా ఉంటుందని ప్రజలు కోరుకుంటున్నారు.తక్షణమే ప్రభుత్వం మరియు ఆర్టీసీ స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రజా సంఘ నాయకులు ప్రభుత్వాన్ని కోరుతూ మరియు హెచ్చరిస్తూ మీడియాకు తెలపడం, అనంతరం ఎంపీడీవో గారి ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, గరిడేపల్లి మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి, హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, ఏఐటియుసి,మండల అధ్యక్షులు బెజ్జశీ రమేష్, బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రధాని సైదులు, పిఎసిఎస్, మాజీ చైర్మన్ శంబిరెడ్డి, జై భీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవి, ఎమ్మార్పీఎస్, నాయకులు ఆలంపల్లి శేఖర్, పిట్ట నాగరాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ మన్సూర్ అలీ, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు పెండెం ధనయ్య గౌడ్, పెండెం వినోద్, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ట వెంకటేష్, నకిరేకంటి సతీష్, మచ్చ మట్టయ్య, కొత్తపల్లి పవన్, మచ్చ ఆదాం, ప్రయాణికులు మొదలైన వారు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు ఎమ్మెల్యే పదవి ఎందుకు? వెంటనే రాజీనామా చేయాలి: సురేందర్



**వికారాబాద్ మీడియా టుడే సెప్టెంబర్ 6:-**

మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే కేసీఆర్ ప్రజలకు, అసెంబ్లీకి దూరంగా ఉంటూ ఫామ్హౌస్కే పరిమితం కావడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానపరిచే విధంగా ఉందని యూత్ కాంగ్రెస్ పూడూర్ మండల అధ్యక్షుడు సురేందర్ తీవ్రంగా విమర్శించారు. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కేసీఆర్పై ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్నా, ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో విఫలమయ్యారని సురేందర్ ఆరోపించారు. తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీ వేదికగా పోరాడాల్సిన ప్రతిపక్షం ప్రజలకు దూరంగా ఉండటం బాధాకరమన్నారు.గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, ఆర్థిక వ్యవహారాలు, నిధుల వినియోగంపై ప్రజలకు అనేక ప్రశ్నలు ఉన్నాయని, వాటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత అప్పటి ముఖ్యమంత్రిగా కేసీఆర్పై ఉందన్నారు. ప్రజలకు సమాధానం చెప్పకుండా కేవలం బయట ప్రెస్మీట్లు, రాజకీయ ప్రకటనలకే పరిమితం కావడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని విమర్శించారు. కేసీఆర్కు బదులుగా బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీశ్రావు తదితరులు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని, అయితే ప్రజలు ఎన్నుకున్న ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ స్వయంగా ప్రజా సమస్యలపై ముందుకు రావాలని సురేందర్ అన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండకుండా ఎమ్మెల్యే పదవిని కొనసాగించడం వల్ల ప్రజలకు ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు.ప్రజలు ఎన్నుకున్న పదవికి న్యాయం చేయలేని పరిస్థితిలో ఎమ్మెల్యే పదవిని కొనసాగించడం ఎందుకని ప్రశ్నిస్తూ, కేసీఆర్ ఇప్పటికైనా తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ పూడూర్ మండల అధ్యక్షుడు సురేందర్ డిమాండ్ చేశారు.

## శాసనసభ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన సెంట్రల్ హాల్ కు మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు సెంట్రల్ హాలుగా నామకరణం



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 07:**

శాసనసభ ప్రాంగణంలో నూతనంగా రూపుదిద్దుకున్న సెంట్రల్ హాల్‌ను సభా నాయకుడు, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు సెంట్రల్ హాలుగా నామకరణం చేసిన ఈ ప్రాంగణ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రితో పాటు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు మంత్రులు, ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. మాజీ శాసనసభ స్పీకర్ శ్రీపాద రావు గారి చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి గౌరవ సభ్యులతో కలిసి బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బల్మూర్ మండలంలో బీజేపీ, బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్.

**విద్యార్థుల పక్షాన పోరాడుతుంటే అక్రమ అరెస్టులు?**

**ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై మండిపడ్డ బిజెపి శ్రేణులు.**




**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 7):**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గత కొన్ని రోజులుగా నిరసనలు ఉధృతమయ్యాయి. ఈ క్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండల కేంద్రంలో శాంతియుతంగా ధర్నాకు సిద్ధమవుతున్న బీజేపీ మరియు బీజేవైఎం ముఖ్య నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు.ప్రభుత్వ నిరంకుశ వైఖరికి, పోలీసుల అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతుంటే అక్రమంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు.అరెస్టయినముఖ్యనాయకులు బాలస్వామి యాదవ్ గారు (బల్మూర్ మండల బీజేపీ అధ్యక్షులు), రమేష్, ఆంజనేయులు,సైదులు యాదవ్ ఈనాం స్వర్ణ, అజయ్, (బీజేవైఎంమల్లేష్, (వార్డ్ నెంబర్ బాధ్యులు) చంద్రశేఖర్ గారువిద్యార్థులకు న్యాయం జరిగే వరకు మరియు బకాయిల నిధులు పూర్తిగా విడుదల చేసేంత వరకు బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో ఈ పోరాటం ఆగేది లేదని నాయకులు స్పష్టం చేశారు.

# ఆర్టీఎఫ్ నిధులను విడుదల చేయాలి

**జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 7**




తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ (టి. పి.డి.పి ఏం.ఏ) పిలుపుమేరకు గత నాలుగు సంవత్సరాలుగా బకాయి ఉన్న =ఖీ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ జగిత్యాల పట్టణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల యజమాన్యం మరియు సిబ్బంది తరఫున జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో వినతి పత్రం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, నలంద డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి సురేష్ కుమార్, ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కస్తూరి మల్లికార్జున్ మరియు వివిధ కళాశాలల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును బాధ్యతగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు జిల్లా సెప్టెంబర్07(మీడియా టుడే)**



ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును అధికారులు బాధ్యతతో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలు 9, ఇందిరమ్మ ఇండ్లు 1, పింఛన్లు 1, ఉద్యోగాలు 15, ఇతర శాఖలకు సంబంధించినవి 10 కలిపి మొత్తం 36 దరఖాస్తులు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు. పరిష్కారానికి అవకాశం ఉన్న సమస్యలపై జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుల పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు అర్జీదారులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ కృష్ణవేణి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

మంగళవారం, సెప్టెంబర్ 8, 2026

# రసాయన శాస్త్రంలో కళ్యాణి మల్లాదికి పీహెచ్.డీ.



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 7 :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని కళ్యాణి మల్లాది డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'కొత్త పైరిమిడిన్ ఆధారిత కార్బోసైక్లిక్ న్యూక్లియోసైడ్, ఫ్యూజ్డ్ హెటెరోసైక్లిక్ ఉత్పన్నాలు: సంశ్లేషణ, ఇన్-సిలికో, మధుమేహ నిరోధక, సూక్ష్మక్రిమి నిరోధక మూల్యాంకనం'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ రాంబాబు గుండ్ల సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం, మధుమేహ నిరోధక, సూక్ష్మజీవ నిరోధక అనువర్తనాలకు సంభావ్యత ఉన్న నూతన పిరిమిడిన్-ఆధారిత సమ్మేళనాల అభివృద్ధిని అన్వేషిస్తుందని తెలియజేశారు. ఈ అధ్యయనం అనేక ఆశాజనకమైన --గ్లూకోసిడేస్ నిరోధకాలను గుర్తించిందన్నారు. వీటిలో ఎంపిక చేసిన సమ్మేళనాలు బలమైన నిరోధక చర్యను, అనుకూలమైన మాలిక్యులర్-డాకింగ్ ప్రొఫైల్స్ ను, గణనీయమైన యాంటీ బాక్టీరియల్ చర్యను, ఆశాజనకమైన డ్రగ్-లైక్ నెస్, ఏడీఎంఈ, టాక్సిసిటీ లక్షణాలను ప్రదర్శించినట్టు తెలిపారు. మధుమేహం, సూక్ష్మజీవుల సంక్రమణలకు సురక్షితమైన, మరింత ప్రభావవంతమైన చికిత్సా అభ్యర్థుల కోసం జరుగుతున్న అన్వేషణకు ఈ పరిశోధన దోహదపడుతుందని వివరించారు. డాక్టర్ కళ్యాణి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, రసాయ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పరిశోధనకు ఆమె చేసి గణనీయమై కృషిని అభినందించినట్టు తెలిపారు. డాక్టరేట్ పరిశోధన అంతటా అంకితభావంతో మార్గనిర్దేశనం చేయడంతో పాటు సలహాలు అందించినందుకు ప్రొఫెసర్ రాంబాబు గుండ్లను కూడా ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా సెప్టెంబర్07(మీడియా టుడే)** వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు కాలుష్యానికి గురవుచున్నాయని, అందుచే కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని తన ఛాంబర్లో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణం పై అవగహన కల్పించేందుకు, మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగంగా 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణంపై అహగహన కార్యక్రమాలను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారిచే నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చెరువుల్లో మట్టి మేటలను తొలిగించటానికి చెరువులో స్వచ్చత కాపాడటానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలని మట్టి తో వినాయక విగ్రహాలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. మట్టి విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఏ ఈ ఎస్, టి జి పి సి బి నోడల్ ఆఫీసర్ ములుగు అరుణ దేవి, డి పి ఆర్ ఓ రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను వెంటనే నెరవేర్చాలి

**గ్యారంటీలు, 420 హామీలపై శ్వేతపత్రం విడుదల చేయాలి: బీఆర్ఎస్**





**ములుగు జిల్లా ఏటూరునాగారం సెప్టెంబర్ 07(మీడియా టుడే)** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ ఏటూరునాగారం మండల కమిటీ డిమాండ్ చేసింది. ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు సోమవారం ఏటూరునాగారం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో, తహసీల్దార్ అధికారులకు వివిధ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు, 13 డిక్లరేషన్లను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఇప్పటివరకు ప్రభుత్వం ఎన్ని హామీలు అమలు చేసిందో ప్రజలకు స్పష్టం చేస్తూ వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా అమలు చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ తెలంగాణ ఉద్యమకారులు, మండల పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టరేట్ ఆవరణలో బిఆర్ఎస్ ధర్నా

**ప్రజావాణికి వచ్చిన సామాన్యులకు ఇబ్బందులు -సందిగ్ధం లో పోలీసులు**

**ఇప్పటికే ప్రభుత్వానికి అనుబంధ సంస్థగా పోలీస్ శాఖ పనిచేస్తుందని విమర్శిస్తున్న ప్రతిపక్ష పార్టీ..**



**జగిత్యాల మీడియా టుడే - సెప్టెంబర్ 7**

జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం రోజు కలెక్టరే లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు...ఆ తర్వాత కలెక్టరేట్ ఆవరణ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మరియు మాజీ జెడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడారు..జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన పూర్తిగా వైఫల్యమైందని రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు మరియు ఆరు గ్యారెంటీ ల అమలులో విఫలమయ్యారని ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర అసహనంతో ఉన్నారు అని అన్నారు..జిల్లా కలెక్టర్ తన పరిధిలో ఉన్న రెవెన్యూ శాఖ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్ విషయంలో ఎలాంటి పారదర్శకాలు పాటించడం లేదని కనీస టెండర్ ప్రక్రియ కూడా పూర్తి చేయకుండా పెట్రోల్ బంకు సంస్థకు కేటాయించడం నిర్ణయించిన అద్దె కూడా చాలా తక్కువ.. పోలీస్ శాఖ ప్రస్తుత ప్రభుత్వానికి అనుబంధ సంస్థగా పనిచేస్తున్న కూడా గతంలో పోలీస్ క్వార్టర్ సమీపంలో వారు ఏర్పాటు చేయాలనుకున్నా పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం పారదర్శకత పాటించారని టెండర్ నిర్వహించారని పేర్కొన్నారు..చలిగల్ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ప్రతిపాదించగా ప్రతిపాదించిన కలెక్టర్ ప్రభుత్వానికి నివేదించగా అందుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే కూడా ఆమోదం తెలిపారు.. కానీ ఏమైందో తాటిపల్లి లో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేస్తున్నారు.. అందుకోసం గుట్టలు మోరం అమ్ముతున్నారు.. 20 ఎకరాల స్థలం కు ఐదు కోట్లకు కొనుగోలు చేయవచ్చు.. .తాటిపల్లి పరిసరాలలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేయడానికి గుట్టలు తవ్వాల్సిన అవసరం ఏముంది..? అక్కడ స్థలం కొనుగోలు చేస్తే ఐదు నుండి ఆరు కోట్ల ఖర్చవుతుంది.. కానీ గుట్టలు తవ్వడం వలన 5 కోట్ల మొరం అమ్మారు అని జీవన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు..

### కొత్త బస్టాండ్ పెట్రోల్ బంకు విషయంలో కలెక్టర్ జోక్యం చేసుకోవాలి..

138 సర్వే నెంబర్ లో గతంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం 20గంటల స్థలం కేటాయించగా పెట్రోల్ బంక్ 4 గుంటలో ఏర్పాటుచేసి 16 గుంటలలో వాణిజ్య సముదాయం నిర్మించారు.. దాదాపు 100 కోట్ల ప్రజా ఆస్తి దుర్వినియోగం పాలవుతుంది.. దీనిపై ఇప్పటికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన జిల్లా కలెక్టర్ గారు చర్యలు తీసుకోకపోవడం శోచనీయం..నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ కాదు... ఖాళీ క్యాలెండర్ మిగిలింది.. దావా వసంత..జడ్పీ మాజీ చైర్పర్సన్ దావా వసంత సురేష్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమంపై దృష్టి కేంద్రీకరించిందని ప్రజాపాలన ధ్యేయంగా పనిచేసేందని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారు..ప్రజలకు పాలన అందుబాటులో ఉండాలని జగిత్యాల జిల్లా కేంద్రంలో కలెక్టర్ కలెక్టర్ కార్యాలయం గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది.. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చింది..కానీ రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలను మోసం చేయడమే కాకుండా నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తా నని ఇప్పటివరకు ఎలాంటి నోటిఫికేషన్లు జారీ చేయలేదు.. అది జాబ్ క్యాలెండర్ కాదు ఖాళీ క్యాలెండర్ గా మిగిలిపోయింది అని విమర్శించారు..

### పాపం పోలీసులు...

అయితే బి ఆర్ ఎస్ నాయకులు కలెక్టరేట్లో ఫిర్యాదు చేసిన తర్వాత వారి ప్రసంగాలు ప్రజా సంక్షేమంపై ఉన్న చిత్తశుద్ధి నీ ఎవరు తప్పు పట్టరు కానీ ఆ తర్వాత వారు కలెక్టరేట్ ఆవరణలో ధర్నాకు కూర్చోవడం విస్మయానికి గురిచేసింది.. వీరి ధర్నా వలన ప్రజావాణిలో ఫిర్యాదు చేయడానికి వచ్చిన సామాన్యులకు ఇబ్బందులు ఎదురయ్యాయి... పోలీసులు కూడా పాపం ఏమి చేయలేని స్థితిలో ఉండిపోయారు..! ఇప్పటికే పోలీస్ శాఖ ప్రభుత్వానికి అనుబంధంగా పనిచేస్తుందని బిఆర్ఎస్ నాయకులు విమర్శిస్తుండడంతో వారు నిశ్శబ్దంగా చూస్తూ ఊరుకున్నారు.. ఆ తర్వాత బి ఆర్ ఎస్ నాయకులు ధర్నా ముగించి తిరిగి వెళ్లారు..కానీ వీరి ధర్నా జరిగిన అర్ధగంట సమయం కూడా కలెక్టర్ కార్యాలయానికి ఫిర్యాదు చేయడానికి వచ్చిన సామాన్యులకు మరియు అధికారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి అని ప్రజావాణికి వచ్చిన సామాన్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు..

# ఉపసర్పంచుల చెక్ పవర్ రద్దు చేస్తే మరో ఉద్యమమే

**గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపసర్పంచులను ప్రభుత్వం చిన్నచూపు చూడటం తగదు**

**చెక్ పవర్ రద్దు చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవు - హక్కుల కోసం ప్రతి ఉపసర్పంచ్ ఉద్యమానికి సిద్ధం కావాలి**

**అమరణ నిరాహార దీక్షకైనా వెనుకాడం - ఉపసర్పంచ్ ఫోరం ములుగు జిల్లా అధ్యక్షుడు అంకం సురేష్ ముదిరాజ్**

**ములుగు, సెప్టెంబర్ 7:( మీడియా టుడే)** గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారంలో కీలకంగా పనిచేస్తున్న ఉపసర్పంచులను ప్రభుత్వం చిన్నచూపు చూడటం సరికాదని ఉపసర్పంచుల ఫోరం ములుగు జిల్లా అధ్యక్షుడు అంకం సురేష్ ముదిరాజ్ అన్నారు. ఉపసర్పంచులకు ఉన్న చెక్ పవర్ను రద్దు చేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చెక్ పవర్ను రద్దు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు .గ్రామపంచాయతీల పాలనలో సర్పంచులతో పాటు ఉపసర్పంచులు కూడా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని సురేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, అంతర్గత రహదారులు, వీధి దీపాలు, అభివృద్ధి పనులు తదితర అంశాల్లో ఉపసర్పంచులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నారని తెలిపారు. అలాంటి ఉపసర్పంచుల అధికారాలను తగ్గించడం లేదా వారికి ఉన్న చెక్ పవర్ను రద్దు చేయడం వల్ల గ్రామపంచాయతీల పాలనలో సమన్వయం దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ఉపసర్పంచులకు రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా ఉన్న హక్కులు, అధికారాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.

### హక్కులను హరించే ప్రయత్నాలను సహించం

ఉపసర్పంచుల హక్కులను హరించే విధంగా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా సహించేది లేదని సురేష్ ముదిరాజ్ హెచ్చరించారు. రాష్ట్రంలోని ప్రతి ఉపసర్పంచ్ తమ హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అవసరమైతే మండల, జిల్లా స్థాయిల్లో ఆందోళనలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తా మని అన్నారు. ఉపసర్పంచుల సమస్యల ను ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చడంతో పాటు, వారి అధికారాలు, విధులు, బాధ్యతలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. గ్రామాల అభివృద్ధిలో ఉపసర్పంచుల పాత్రను గుర్తించి వారికి మరింత ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

### అమరణ నిరాహార దీక్షకైనా సిద్ధం



చెక్ పవర్ రద్దు నిర్ణయం తీసుకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అంకం సురేష్ ముదిరాజ్ స్పష్టం చేశారు. ఉపసర్పంచుల హక్కుల కోసం అవసరమైతే అమరణ నిరాహార దీక్ష చేయడానికైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రభుత్వం తమ హెచ్చరికను తీవ్రంగా పరిగణించి ఉపసర్పంచుల చెక్ పవర్ రద్దు ఆలోచనను విరమించుకోవాలని కోరారు. గ్రామపంచాయతీల్లో ప్రజాస్వామ్య బద్ధమైన పాలన కొనసాగాలంటే సర్పంచులు, ఉపసర్పంచులు సమన్వయంతో పనిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఉపసర్పం చులను బలహీనపరిచే నిర్ణయాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలనపై ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు.

### "ఉపసర్పంచుల ఐక్యతను ఎవరూ అడ్డుకోలేరు"

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపసర్పంచులందరూ ఐక్యంగా ఉండాలని, హక్కుల పరిరక్షణ కోసం కలిసికట్టుగా పోరాడాలని సురేష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపసర్పంచుల సమస్యలపై చర్చించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అవమానకరంగా మాట్లాడినఎమ్మెల్సీతాతామధుని వెంటనే పదవి నుంచి తొలగించాలి

**ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడుబొడ్డుబొందయ్య డిమాండ్**



**నేలకొండపల్లి సెప్టెంబర్ 7 మీడియా టుడే ప్రతినిధి**

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అహంకారం తో మాట్లాడిన బి ఆర్ ఎస్ ఎం ఎల్ సి తాత మధును వెంటనే పదవి నుంచి తొలగించాలని. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య డిమాండ్ చేశారు. సోమవారం నేలకొండపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ. స్పీకర్ పై ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే ఉపసంహారించు కోవాలని, దళిత జాతికి క్షమాపణ చెప్పాలని. బొడ్డు బొందయ్య డిమాండ్ చేశారు. స్పీకర్ పదవి ఏ ఒక్క పార్టీకి, వ్యక్తికి సంబంధించినది కాదని. అది శాసనసభ గౌరవానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీక అని. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్ను కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. స్పీకర్ను అవమానించడం అంటే శాసనసభను, ప్రజాస్వామ్య వ్యవస్థన ుఅవమానపరిచిన్నట్టనితెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్ పై తన నోటికి వచ్చినట్టు బూతులు తిట్టడని సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు, మీ బి ఆర్ ఎస్ పార్టీ నిన్న నియమించిన బి ఆర్ ఎస్. శానసభ పక్ష మీటింగ్ లో మీ నాయకులు కెసిఆర్ కేటీర్ హరీష్ ఇవే నేర్పించి సభకు పంపించారా అని ఆయన ప్రశ్నించారు. నీవు పెద్ద చదువులు చదివి వేరే దేశం లో ఉద్యోగం చేశావుకదా ఇదేనా నీ సంస్కారం అని బొందయ్య ప్రశ్నించారు. మనిషిని గౌరవించలేని? నువ్వు దళిత సమాజన్ని ఏమిగౌరవిస్తావని బొందయ్య ప్రశ్నించారు. నువ్వు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడుగానే కాదు ఎమ్మెల్సీగా కూడా పనికి రావాని బొందయ్య పేర్కొన్నారు. తాత మధు వెంటనే దళిత జాతికి క్షమాపణ చెప్పాలని బొందయ్య డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పకపోతే బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీస్ ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

# బండారుపల్లిలో పల్లె ప్రకృతి వనం కొనసాగించాలీ

**ప్రజల అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలి**

**కలెక్టర్కు గ్రామస్థుల వినయపూర్వక విజ్ఞప్తి**



**ములుగు మున్సిపాలిటీ సెప్టెంబర్07(మీడియా టుడే)** ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి గ్రామంలో గతంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాన్ని కొనసాగించి, గ్రామ ప్రజల అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని గ్రామ పెద్దలు, ప్రజలు జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసినప్పటి నుంచి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, ప్రస్తుతం సరైన నిర్వహణ లేకపోవడంతో పచ్చదనం, మొక్కల సంరక్షణతో పాటు పలు సమస్యలు ఏర్పడుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. ప్రకృతి వనాన్ని కొనసాగిస్తూ అందులో పచ్చదనం పెంచడం, మొక్కలను సంరక్షించడం, అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా గ్రామ ప్రజలకు మరింత ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. బండారుపల్లి గ్రామంలో బహుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు బతుకమ్మ ఆడుకోవడానికి సరైన బహిరంగ స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని, పల్లె ప్రకృతి వనాన్ని అభివృద్ధి చేస్తే బతుకమ్మ పండుగతో పాటు ఇతర ప్రజా కార్యక్రమాలకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్థులు వివరించారు. కావున ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని బండారుపల్లిలోని పల్లె ప్రకృతి వనాన్ని కొనసాగించి, అభివృద్ధి చేయడంతో పాటు ఇతర ప్రజా అవసరాలకు వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ను గ్రామ పెద్దలు, ప్రజలు కోరారు. ఈ విషయంలో అధికారులు స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటే గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండటమే కాకుండా, పల్లె ప్రకృతి వనం మరింత ఆహ్లాదకరంగా మారి ప్రజలందరూ సంతోషిస్తారని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు

# భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించాలి

**శాంతిభద్రతలు, ప్రజల సౌకర్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**




**ములుగు జిల్లా సెప్టెంబర్ 07(మీడియా టుడే)** వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వినాయక మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలను నమోదు చేసి అనుమతి పొందాలని సూచించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోలేని వారు సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనుమతులు పొందిన తర్వాతే మండపాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. మండపాల వద్ద జూదం, అభ్యంతరకర ప్రసంగాలు, అవాంఛనీయ కార్యకలాపాలకు తావివ్వకుండా భక్తి కార్యక్రమాలు మాత్రమే నిర్వహించాలని తెలిపారు. మసీదులు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు తదితర ప్రాంతాల సమీపంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రార్థనా సమయాల్లో మసీదుల సమీపంలోని మండపాల నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని కలెక్టర్ సూచించారు. డీజేలకు అనుమతి లేదని, మండపాల వద్ద భక్తిగీతాలను మాత్రమే వినిపించాలని స్పష్టం చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ తీగలు, స్విచ్ బోర్డులు, దీపాలను సురక్షితంగా ఏర్పాటు చేయాలని, విద్యుత్ కనెక్షన్ల కోసం ముందుగానే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు .ప్రమాదాలకు తావులేకుండా నాణ్యమైన విద్యుత్ పరికరాలను వినియోగించాలని తెలిపారు. పురపాలక, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు, తాగునీరు తదితర ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. మండల స్థాయిలో తహసీల్దార్లు పంచాయతీ కార్యదర్శులు, గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించి అవసరమైన ఏర్పాట్లపై కార్యాచరణ రూపొందించాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి వినాయక చవితి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బండారుపల్లిలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ గారికి 11వ వార్డు కౌన్సిలర్ నవీన్ కేశెట్టి వినతి**



**ములుగు జిల్లా ములుగు మున్సిపాలిటీ సెప్టెంబర్07(మీడి యా టుడే)** ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి గ్రామంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాఠశాల సమీపంలో, ప్రధాన కూడళ్ల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ 11వ వార్డు కౌన్సిలర్ నవీన్ కేశెట్టి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. బండారుపల్లి గ్రామంలో పాఠశాల సమీపంలోని ప్రధాన కూడళ్ల వద్ద వాహనాల రాకపోకలు అధికంగా ఉంటున్నాయని, ముఖ్యంగా పాఠశాల సమయాల్లో విద్యార్థులు రోడ్డు దాటే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కౌన్సిలర్ తెలిపారు. వాహనదారులు వేగంగా ప్రయాణించకుండా నియంత్రించేందుకు ఆయా ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, బండారుపల్లి గ్రామంలోని పాఠశాల సమీపంలో, అవసరమైన ప్రధాన కూడళ్ల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి వీలైనంత త్వరగా పనులు చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తే విద్యార్థులు, పాదచారులు, గ్రామ ప్రజలకు రహదారి భద్రత మెరుగుపడి ప్రమాదాల నివారణకు దోహదపడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కౌన్సిలర్ చేసిన ఈ వినతిపై అధికారులు సానుకూలంగా స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు సత్వరమే పరిష్కరించి ఫిర్యాదు దారునికి

# సమాచార ఇవ్వాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎన్ భీమ్య నాయక్ ఆదేశించారు.



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 7** సోమవారం అదనపు కలెక్టర్ ఐ డి ఓ సి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు, వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అధికారులకు సూచనలు ఇస్తూ, ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి అట్టి సమాచారాన్ని సంబంధిత ఫిర్యాదు దారునికి పంపించటమే కాకుండా ఆన్లైన్ లో పెట్టాలని ఆదేశించారు. ఒకవేళ ఫిర్యాదుకు సంబంధించిన అంశం తమ శాఖ పరిధిలో లేనిది అయితే సంబంధిత శాఖకు లేఖ రాస్తూ పంపించాలని తెలియజేశారు. పరిష్కరించలేని అంశం ఏదైనా ఉంటే పై అధికారులకు పంపించడం లేదా ఏ నిబంధన ప్రకారం పరిష్కారం చేయలేమో ఫిర్యాదు దారునికి తెలియజేయాలి తప్ప తమ వద్ద పెండింగ్ లో పెట్టుకోవద్దని సూచించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి నుంచి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను సైతం సత్వరం పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో 34 దరఖాస్తులు వచ్చాయి. ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 4 దరఖాస్తు వచ్చింది కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, జెడ్పి సీఈవో యాదయ్య, ఎ. ఓ భాను ప్రకాష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రంజిత్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులఫీజుబకాయి లను వెంటనే చెల్లించాలి

**అసెంబ్లీముట్టడిప్రయత్నంచేసిన ఖమ్మంజిల్లానాయకుడు నున్నా రవి కుమార్**



**నేలకొండపల్లి సెప్టెంబర్ 7 మీడియా టుడే ప్రతినిధి** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ఆధ్వర్యంలో సోమవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకుడు. పాలేరు అసెంబ్లీ నియోజ కవర్గ ఇన్చార్జ్ నున్నా రవికుమార్ విద్యార్థులకు స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని విద్యార్థుల భవిష్యత్తుపై దెబ్బతీస్తున్నటువంటి ఫీజు బకాయిలను,ధరణి తీసేసి భూభారతి పెట్టి 22 ఖ అనేక భూములను నిషేధిత జాబితాలో చేర్చడం వల్లపేద మధ్యతరగతి వారికిఎంతో ఇబ్బంది కరంగా మారిందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. వెంటనే 22ఏ ని వెత్తివేయాలని నున్నా రవికుమార్ డిమాండ్ చేశారు. ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో. భద్రాద్రి కొత్తగూడెం జిల్లానాయకులు ముసుకు శ్రీనివాసరెడ్డి, మేడ్చల్ అర్బన్ జిల్లా ఇన్చార్జ్ బీజేవైఎం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్ , కరీంనగర్ జిల్లా కిసాన్ మోర్చాఅధ్యక్షుడు మోతే గంగారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిచింత కాయలరఘూన్సీ,బీజేవైఎం నాయకుల ం,నల్గొండ జిల్లా. మెదక్ జిల్లా నాయకుల తోపాటు వివిధ జిల్లాల నాయకులను ఓల్డ్ సిటీలోనే శాహలిబండ పోలీస్ స్టేషన్లో కి తరలించారు.

## ఉద్యమకారులను గుర్తించాలని ప్రజావాణిలో దరఖాస్తు

## అందజేసిన : సంగిశెట్టి క్రిస్టఫర్, జోగు అంజయ్య




**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 07** స్వరాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను గుర్తించాలని ప్రజావాణిలో దరఖాస్తు అందజేసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య లు సోమవారం ప్రజావాణిలో దరఖాస్తు అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారుల సంక్షేమం గుర్తింపు పట్ల క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు ఉద్యమకారులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రభుత్వం దగ్గర స్పష్టమైన సమాచారం ఉందని కానీ ప్రత్యేక వెబ్ సైట్ ప్రారంభించాలని కాలయాపన చేయవద్దని వారు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికీ అనేక మంది ఉద్యమకారులు చనిపోయారని మరికొంత మందిని ఆదుకోవడానికి వేగంగా అడుగులు వేయాలని వారు అన్నారు.

## గంగారం గ్రామంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**కొత్త రేషన్ కార్డులు అందడంతో గ్రామ ప్రజల్లో ఆనందం**



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 07 న్యూస్** గ్రామపంచాయతీ పరిధిలో గ్రామసభల ద్వారా కొత్త రేషన్ కార్డులు, స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. కొత్త రేషన్ కార్డులు అందుకున్న గ్రామ ప్రజలు, ముఖ్యంగా మహిళలు, సంతోషం వ్యక్తం చేశారు. గత పాలకుల హయాంలో పదేళ్లుగా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రామాల్లో అర్హులైన ప్రజలకు కొత్త రేషన్ కార్డులు అందుతున్నందుకు వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, ఉపసర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు ఎం. మోహన్, పద్మ, దేవా, ధర్మ, రజిత, రాజు, లావణ్య, శ్రీనివాస్, జ్యోతి, గోపి, ఎ=హా శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు రూప, అనిత, డాక్రా మహిళా ప్రతినిధి మంజుల, గ్రామ పెద్దలు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి



**వరంగల్, సెప్టెంబర్ 7 (మీడియా టుడే):** నర్సంపేట నియోజకవర్గ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిద్దగోని జయశ్రీ ని తన కార్యాలయంలో గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పుష్ప గుచ్ఛములతో సోమవారం సత్కరించడం జరిగింది . ఈ సందర్భంగా గౌడ జన హక్కులపోరాట సమితి మోకుదెబ్బ అనంతుల రమేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల సమస్య లు పరిష్కారం చేయాలన్నారు. తాటి, ఈత చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని,ఇతర కులాల వారికి లైసెన్స్ లు ఇవ్వకూడదని, గౌడ కులస్థులు దరఖాస్తు చేసుకున్న వారందరికీ వారం రోజుల్లో సభ్యత్వం ఇవ్వాలని తెలియ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గొపగాని వెంకట్ గౌడ్,సలహాదారులు సొల్టి సారయ్య గౌడ్,రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి కందుల శ్రీనివాస్ గౌడ్,జిల్లా కోశాధికారి మర్ద గణేష్ గౌడ్,గంప రాజేశ్వర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు తాబేటి శ్రీనివాస్ గౌడ్, గౌడ్,చెన్నారావుపేట మండల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, దుగ్గొండి మండలం అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్, తదితరులు పాల్గోనడం జరిగింధి.

# 1000రోజుల కాంగ్రెస్ పాల8న విఫలమై పాదయాత్ర

**ప్రజావాన్ని లో వందలాది మంది సమస్యలపై నిలదీత.**

**అడిషనల్ కలెక్టర్ ఖీమా నాయక్ గారికి వినతిపత్రం సమర్పణ.**




**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 7** కాంగ్రెస్ 1000రోజుల విఫల పాలనపై ఈరోజు అడిషనల్ కలెక్టర్ ఖీమా నాయక్ గారికి బి.ఆర్.ఎస్ శ్రేణులు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమములో వాకిటి.శ్రీధర్,పలుస.రమేష్ గౌడ్,నందిమల్ల. అశోక్,గంధం. పరంజ్యోతి కౌన్సిలర్ శ్రీకర్ గౌడ్ మహిళా నాయకులు కవితా నాయక్, షెమిం బేగం,సీనియర్ నాయకులు ప్రేమ నాథ్ రెడ్డి,బండారు .కృష్ణ,నాగన్నయాదవ్, రఘువర్ధన్ రెడ్డి, దేవర్ల.నరసింహ,మహేశ్వర్ రెడ్డి, గులాం ఖాదర్ ఖాన్,హేమంత్ ముదిరాజ్, సునీల్ వాల్మీకి,సూర్యవంశం.గిరి, జోహెబ్ హుస్సేన్,చిట్యాల. రాము,నందిమల్ల. రమేష్, వెంకట్ సాగర్,మంద.రాము, ఆస్లామ్, శ్రీవాటి.శంకర్, అలీం,తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేల అక్రమ అరెస్టుపై మెరుపు ధర్నా. బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేయడానికి బయలుదేరితే రేవంత్ రెడ్డి అక్రమంగా అరెస్టు చేశారని బి.ఆర్.ఎస్ నాయకులు వాకిటి.శ్రీధర్,రమేష్ గౌడ్,నందిమల్ల.అశోక్ కలెక్టరేట్ ముందు మెరుపు ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అక్రమంగా అరెస్టు చేసిన బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రజావాణితో సమస్యలకు సత్వర పరిష్కారం

**ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడిన ఎస్పీ పరితోష్ పంకజ్**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, సెప్టెంబరు 7.** ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించిన ఆయన.. వారితో నేరుగా మాట్లాడి సమస్యలను ఓపికగా విన్నారు.సంబంధిత పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్ఓలతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి కారణాలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమస్య పరిష్కారం కాకపోతే ప్రజలు భయపడాల్సిన అవసరం లేదన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని చట్టపరమైన పరిష్కారం చూపడమే ప్రజావాణి ప్రధాన ఉద్దేశమని ఎస్పీ పేర్కొన్నారు.



# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి లక్ష్యం

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - ఐడీఓసీలో 190 దరఖాస్తులు స్వీకరణ



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 07**

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.అధికారులు ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కాగా ఐడీఓసీలో ప్రజావాణికి మొత్తం 190 దరఖాస్తులు వచ్చాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి. పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 06 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 04 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు.

**మండలాల్లో స్వీకరణ**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01 గంట వరకు ప్రజావాణి ఎంపీడీఓలు నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండలాల వారీగా దరఖాస్తులు వివరాలు బోయినపల్లి ఎంపీడీఓ కార్యాలయానికి 24, చందుర్తి మండలం 02, ఇల్లంతకుంట మండలం 09, గంభీరావుపేట మండలం 08, కోనరావుపేట మండలం 05, ముస్తాబాద్ 12, రుద్రంగి మండలం 0, తంగళ్లపల్లి మండలం 32, వీర్నపల్లి మండలం 09, వేములవాడ అర్బన్ మండలం 02, వేములవాడ రూరల్ మండలం 11, ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ కార్యాలయానికి 12 చొప్పున వచ్చాయి.

**ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంతోపాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాలు, అన్ని ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అన్ని చోట్ల అప్లికేషన్లు ఆన్లైన్ చేస్తారని పేర్కొన్నారు. ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

### ఫీజు బకాయిలపై లడాయి ఇందిరా పార్క్ ధర్నాకు వెళ్లకుండా

# మండల బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 07**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ తలపెట్టిన ఫీజు బకాయి, బిజెపి లడాయి ఇందిరా పార్క్ వద్ద నిర్వహించ తలపెట్టిన ధర్నాకు వలిగొండ మండలం నుండి ఎవరు వెళ్లకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల నాయకులను కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేయడం జరిగినది. వారిని బిజెపి నిర్వహించే ధర్నాకు వెళ్లకుండా అడ్డుకోవడం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసే కుట్రపూరిత రాజకీయాలకు నిదర్శనం అని చెప్పవచ్చు. అరెస్టుల ద్వారా బిజెపి నిర్వహించే ప్రజా పోరాటాలను అడ్డుకోలేదని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ పత్రికా ప్రకటన తెలియజేయడం జరిగినది. రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారం చేపడుతుందని, ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని వారు తెలియజేశారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి జిల్లా నాయకులు బందారపు లింగస్వామి, కణతాల అశోక్ రెడ్డి, రాచకొండ కృష్ణ, మైసోళ్ళ రామ నర్సు, మండల నాయకులు మందుల నాగరాజు, బుంగమట్ల చిన్న మహేష్, పోలు నాగయ్య, సంకబుడ్డి హరికృష్ణ తదితర




కార్యకర్తలు ఉన్నారు.

# ట్రాన్స్‌జెండర్ల పేరుతో ఇబ్బందులకు పాల్పడితే కఠిన చర్యలు

### జిల్లాలో ఎక్కడైనా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి

### ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు.. ఫిర్యాదులపై నిష్పక్షపాతంగా విచారణ:

### జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, సెప్టెంబర్ 7.**

ట్రాఫిక్ సిగ్నళ్లు, ప్రధాన కూడళ్లు, మార్కెట్లు, వ్యాపార సముదాయాలు, శుభకార్యాలు తదితర ప్రాంతాల్లో ట్రాన్స్‌జెండర్ల పేరుతో కొందరు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తమైంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ ప్రజలకు కీలక సూచనలు చేశారు. జిల్లాలోని ఏ ప్రాంతంలోనైనా ట్రాన్స్‌జెండర్ల పేరుతో బలవంతపు వసూళ్లు, బెదిరింపులు, వేధింపులు లేదా ఇతర ఇబ్బందులకు గురిచేస్తే ప్రజలు భయపడకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.ట్రాన్స్‌జెండర్లు కూడా సమాజంలో అంతర్భాగమేనని, వారి పట్ల పోలీసులు గౌరవంగా, మానవతా దృక్పథంతో వ్యవహరిస్తారని ఎస్పీ తెలిపారు. అదే సమయంలో చట్టాన్ని అతిక్రమించి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేసే చర్యలను మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ఎవరు చట్టాన్ని ఉల్లంఘించినా వారి చర్యలను బట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు ,ప్రధానంగా ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహనదారులను అడ్డుకోవడం, వ్యాపార సంస్థల వద్ద డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేయడం, శుభకార్యాలు, వేడుకల సమయంలో బలవంతంగా నగదు వసూలు చేయడం వంటి ఘటనలు చోటుచేసుకుంటే వాటిని పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఎస్పీ సూచించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా వ్యవహరించడం, అసభ్యంగా ప్రవర్తించడం, బెదిరింపులకు పాల్పడటం వంటి చర్యలు చట్టవిరుద్ధమైతే సంబంధిత వ్యక్తులపై నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

**ఫిర్యాదు చేసేందుకు భయపడొద్దు అని**

జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి ఘటన ఎదురైతే బాధితులు మౌనంగా ఉండకుండా పోలీసులకు సమాచారం అందించాలని పరితోష్ పంకజ్ సూచించారు. సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు అవసరమైతే జిల్లా పోలీస్ కార్యాలయాన్ని కూడా సంప్రదించవచ్చన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని చట్టపరమైన పరిష్కారం అందించడమే పోలీస్ శాఖ లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కూడా ప్రజలు సద్వినియోగం చేసుకోవచ్చని ఎస్పీ తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం, వారి గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన అవకాశాల కల్పనకు ప్రభుత్వం, పోలీస్ శాఖ ప్రాధాన్యం ఇస్తున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. సమాజంలో వారిపై వివక్ష లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. అయితే సంక్షేమం పేరుతో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడటం లేదా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం అనుమతించ బోమన్నారు.




జిల్లాలో ఎక్కడైనా ట్రాన్స్‌జెండర్ల పేరుతో మిమ్మల్ని ఇబ్బందులకు గురిచేసినా, బలవంతపు వసూళ్లకు పాల్పడినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదు. ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, తప్పు చేసినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం" అని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ స్పష్టం చేశారు.

# చట్టసభల సాక్షిగా ప్రజాస్వామ్య ఖూనీ

### కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై కోదాడ గాంధీ చౌక్ వద్ద మాజీ శాసనసభ్యులు

### బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణుల మెరుపు రాస్తారోకో!



**కోదాడ, సెప్టెంబర్ 07 (మీడియా టుడే)–:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అప్రజాస్వామిక, నిరంకుశ పోకడలపై,ప్రజాస్వామ్య దేవాలయమైన అసెంబ్లీని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక 'కౌరవ సభ'గా మార్చిందనిధ్వజమెత్తుతూ, కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణ కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున రాస్తారోకో నిర్వహించారు.ప్రజా సమస్యలపై అసెంబ్లీలో నిలదీస్తారనే భయంతో బీఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులను, శాసనమండలి సభ్యులను సభకు రాకుండా పోలీసు బలగాలతో అక్రమంగా అడ్డుకోవడంఅత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవనీయులు కేటీఆర్ మరియు మాజీ మంత్రి, సీనియర్ నేత తన్నీరు హరీష్ పై పోలీసులు ప్రదర్శించిన దురుసు ప్రవర్తన, దాష్టీకాన్ని ఖండించారు. కనీసం మహిళా ప్రజాప్రతినిధులు అని కూడా చూడకుండా, మహిళల పట్ల పాటించాల్సిన నైతిక విలువలను పక్కనబెట్టి పోలీసులతో భౌతిక దాడులు చేయించడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకేరక్షణ లేకపోతే, సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.తుపాకీలు, లాఠీలతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తేతెలంగాణ సమాజం ఊరుకోదని హెచ్చరించారు. అదేవిదంగా బీఆర్ఎస్ అగ్రనేతలు, మహిళా ప్రజాప్రతినిధులపై భౌతిక దాడులకు తెగబడిన పోలీసులపై తక్షణమే శాఖాపరమైన మరియు చట్టపరమైనకఠిన చర్యలు తీసుకోవాలి. అసెంబ్లీ వేదికగా జరిగిన ఈ దారుణ ఘటనకుప్రభుత్వ పెద్దలు రాష్ట్ర ప్రజలకు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకుబేషరతుగా క్షమాపణ చెప్పాలనీ డిమాండ్ చేశారు.

## ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏ ఎదుట విద్యార్థుల నిరసన ధర్నా

### బాలికల గురుకుల పాఠశాలలో

### నీటి సౌకర్యం లేక ఇబంది పడుతున్న విద్యార్థులు..



**ములుగు జిల్లా వాజేడు సెప్టెంబర్07(మీడియా టుడే)**

ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో మరుగుదోడ్లు, తాగునీటి బోరు, పాఠశాల భవనం సరిగా లేకపోవడంతో ఐటీడీఏ అధికారులకు గురుకులం అధ్యాపకులు తెలపగా అట్టి గురుకులంలోని విద్యార్థులను ఐటీడీఏ ఎదుట నూతనంగా నిర్మించబడినా భవనానికి సుమారు వంద మంది విద్యార్థులను తరలించారు.ఐతే ఇక్కడ కూడా అదే పరిస్థితి నెలకొనడంతో విద్యార్థులు రోజువారి కాలకృత్యాలు తీసుకోవడానికి స్నానాలు చెయ్యడానికి నీటి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు అంతే కాకుండా దీంతో ఉపాధ్యాయులు తక్కువగా ఉన్నారు ఆదివాసీ సంఘాల నాయకుల మద్దతుతో తమకు సౌకర్యాలు కల్పించాలని ఐటీడీఏ ఎదుట బైటాయించి నిరసన ధర్నా చేపట్టారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి: ఎస్సై కురుమయ్య

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 7**



నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు..పాన్ గల్ ఎస్సై కురుమయ్య సూచనలుపాన్ గల్: మండలంలోని అన్ని గ్రామాల్లో గణేష్ ఉత్సవాలను శాంతియ ుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని స్థానిక మండల ఎస్సై కురుమయ్య సూచించారు. సోమవారం తన పోలీస్ కార్యాలయంలో మండల ప్రజలు,యువకులతో పీస్ ఫుల్ కమిటీ నిర్వహించిన సమావేశంలో ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన నిబంధనలు, భద్రతా చర్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు మైకులు, లౌడ్‌స్పీకర్ల వినియోగం పూర్తిగా (ఐజీ లు) నిషేధమని ఎస్సై తెలిపారు. అనుమతించిన సమయంలోనూ నిర్దేశిత ధ్వని పరిమితికి లోబడే స్పీకర్లను వినియోగించాలని సూచించారు. స్పీకర్లను నివాస ప్రాంతాలు, ఆసుపత్రులు, పాఠశాలల వైపు కాకుండా ఏర్పాటు చేయాలని, నిమజ్జన ఊరేగింపు వాహనాలపై లౌడ్‌స్పీకర్లు ఏర్పాటు చేయరాదన్నారు.గణేష్ మండపాల ఏర్పాటుకు స్థానిక పోలీసుల అనుమతితో పాటు సంబంధిత అధికారుల నుంచి ముందుగానే లిఖితపూర్వక అనుమతి తీసుకోవాలని సూచించారు. మండపాలు, విగ్రహాల భద్రత కోసం కనీసం ముగ్గురు నిర్వాహకులు లేదా స్వచ్ఛంద కార్యకర్తలు నిరంతరం అందుబాటులో ఉండాలని, నిర్వాహకులు, స్వచ్ఛంద కార్యకర్తలు గుర్తింపు కార్డులు ధరించాలని తెలిపారు. మండపాల వద్ద భద్రతా చర్యల్లో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌లకు అవకాశం లేకుండా నాణ్యమైన వైరింగ్ మాత్రమే ఉపయోగించాలని ఎస్సై సూచించారు. బహిరంగంగా వేలాడే విద్యుత్ తీగలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాలు ట్రాఫిక్‌కు, ఇళ్ల ప్రవేశ మార్గాలకు, అత్యవసర మార్గాలకు ఆటంకం కలిగించేలా ఏర్పాటు చేయకూడదని స్పష్టం చేశారు. మండపాల పరిసరాల్లో, బహిరంగ రహదారులపై బాణాసంచా కాల్చడం నిషేధమని తెలిపారు. ఉత్సవాల పేరుతో ప్రజలను బలవంతంగా చందాలు వసూలు చేయరాదన్నారు.ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.నిమజ్జనం రోజు పోలీసులకు సహకరించాలన్నారు.పరిమితికి మించి డీజే సౌండ్లను పెట్టుకోవద్దని,ఎలాంటి గొడవలకు తావులేకుండా శోభయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని కోరారు.స్థానిక ఈవెంట్‌లను కనుగొనండిమండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు. కేబుల్ వైర్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. సూచించిన ప్రదేశాల్లో నిమజ్జనం చేయాలని తెలిపారు.మరి ముఖ్యంగా గణేశ్ మండపాల ఏర్పాటు, నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాల వద్ద మద్యం తాగడం, పేకాట ఆడటం, అసభ్యకర నృత్యాలు చేయడం, అన్యమతస్తులను కించపరిచే ప్రసంగాలు చేయడం, పాటలు పాడడటం నిషేధమన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్,శ్రీనివాసులు, కానిస్టేబుల్ మల్లేష్,రమేష్,తదితర యువకులు పాల్గొన్నారు.

## పలు కాలనీలలో పర్యటించిన మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

### ఎన్ ఆర్ పి కాలనీలో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణానికి స్థల పరిశీలన



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 7 :**

పటాన్ చెరు నియోజకవర్గంలోని పలు కాలనీలలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ సోమవారం పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ పి కాలనీలో మంజూరైన నూతన సీసీ రోడ్ల నిర్మాణం కోసం స్థానిక కాలనీవాసులతో కలిసి ప్రతిపాదిత ప్రాంతాలను పరిశీలించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చొరవతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఇప్పటికే రూ.2.50 కోట్ల నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. మిగిలిన అవసరమైన నిధులు కూడా త్వరలో మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం జేపీ కాలనీలో వినాయక మండపం ఏర్పాటు చేయనున్న స్థలాన్ని పరిశీలించారు. అక్కడ పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, మట్టి, చెత్తా చెదారాన్ని తొలగించాలని స్థానికులు కోరడంతో వెంటనే జీహెచ్ఎంసీ సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేపట్టించారు. కాలనీల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని మెట్టు కుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయాలి

## కోస్గి ప్రజావాణిలో బీఆర్ఎస్ నేతల మెమోరాండాల సమర్పణ




**కోస్గి మీడియా టుడే , సెప్టెంబర్ 7 :**
ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు, 13 అంశాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం కోస్గి ఎంఆర్ఓ కార్యాలయంలో అధికారులకు మెమోరాండాలు సమర్పించారు. సుమారు 300 మెమోరాండాలను అందజేసినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు వెంకట్ నర్సింలు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని, ప్రభుత్వం ఏర్పడి సుమారు 1000 రోజులు గడుస్తున్నా అనేక హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. పేదల భూముల సమస్యలు, ఇండ్ల కూల్చివేతలు, ప్రభుత్వ భద్రత తదితర అంశాలపై ప్రభుత్వ తీరును వారు ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి, ఎన్నికల హామీలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకట్ నర్సింలు, నరేందర్ రెడ్డి, కోనేరు సాయిలు, నాగేష్ సాయిలు, రామకృష్ణ, విషనప్ప గౌడ్ రాజశేఖర్ రెడ్డి జనార్ధన్ రెడ్డి, సాయప్ప, మణికంఠ వెంకటేష్, శ్రీశైలం, నరేష్, పోషప్ప, మోహన్‌గౌడ్, ఆశప్ప, చెన్నప్ప, కృష్ణ, రుద్రప్ప బుగ్గప్ప వెంకట్రాం రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 7**
పానుగల్ మండల పరిధిలోని కేతేపల్లి గ్రామానికి చెందిన మాచుపల్లి అన్నే రాములు, వయసు 50 సం., తేదీ 07.08.2026 రోజు సాయంత్రం 06 గం ., ల సమయం లో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఈ రోజు ఉదయం 05 గం., కు +ఖ ఆసుపత్రి, వనస్థలిపురం, హైదరాబాద్ నందు మృతి చెందారు. ఆగస్టు 7 వ తేదీన తెల్లరాళ్లపల్లి గ్రామ సమీపంలో లిటిల్ స్టార్స్ స్కూల్ కు సంబంధించిన ప్రైవేటు స్కూల్ బస్సు బైక్ పై వెళ్తున్న రాములు ను ఢీ కొట్టడంతో తీవ్ర రక్త గాయాలు కాగా వెంటనే హైదరాబాద్ లో నిమ్స్ ఆసుపత్రికి తరలించారు.అక్కడి నుండి ఉస్మానియా ఆసుపత్రి కి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు.. ప్రమాదంలో కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో ఒక కాలును తొలగించారు. మృతునికి భార్య నారమ్మ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తేదీ 08.08.2026 రోజు మృతుని కుమారుడు అన్నే శివ కుమార్ ఫిర్యాదు మేరకు ఇధి వరకే కేసు నమోదు చేస్కొని దర్యాప్తు చేస్తున్నట్టు పాన్ గల్ ఎస్సై కురుమయ్య తెలిపారు.

# సర్వే నెం. 455లో ప్రభుత్వ భూమిని పరిరక్షించండి

## జిల్లా కలెక్టర్, ఆర్డీవో లకు రాంపల్లిదాయర గ్రామస్తుల వినతి




**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా:**
?కీసర: సెప్టెంబర్ 07 మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, రాంపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెం. 455లో ఉన్న విలువైన ప్రభుత్వ భూమిని అక్రమ ఆక్రమణదారుల నుంచి కాపాడాలని కోరుతూ రాంపల్లిదాయర గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి, కీసర ఆర్డీవో నల్ల వెంకట్ రెడ్డి లకు వినతిపత్రాలు అందజేశారు.?ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, సర్వే నెం. 455లోని ప్రభుత్వ భూమిని సర్వే చేసి, సరిహద్దులు గుర్తించాలని కోరుతూ గతంలో 2025 ఏప్రిల్ 21న, అలాగే ఈ ఏడాది జూలై 27న ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల ఉదాసీనతను ఆసరాగా చేసుకుని కొంతమంది అనధికార వ్యక్తులు ప్రభుత్వ స్థలంలోకి చొరబడి గదులు, ప్రహరీ గోడలు నిర్మిస్తూ భూమిని కబ్జా చేస్తున్నారని వారు ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు.?ఇప్పటికైనా యంత్రాంగం స్పందించి తక్షణ చర్యలు చేపట్టకపోతే విలువైన ప్రభుత్వ ఆస్తి శాశ్వతంగా అన్యాక్రాంతమయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సర్వే నెం. 455 లోని భూమికి సమగ్ర సర్వే నిర్వహించి, పక్కాగా హద్దులు నిర్ణయించాలని, అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూమి ఖచ్చితమైన విస్తీర్ణాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# “ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల కోసం పోరాటం - అక్రమ అరెస్టులు “

## ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా 40 లక్షల మంది విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**కోదాడ, సెప్టెంబర్ 07 (మీడియా టుడే)–:**



జీవో 97 తో పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును కాలరాస్తూ, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ అసమర్థ పాలనకు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు అధ్యక్షతలు పిలుపుమేరకు చలో ఇందిరా పార్క్ కార్యక్రమానికి వెళుతున్న సందర్భంలో కోదాడ పట్టణంలో బిజెపి నాయకులు కార్యకర్తలను కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం తీవ్రంగా ఖండిస్తున్నాం. విద్యార్థుల భవిష్యత్తు కోసం మా పోరాటం ఆగదు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసే వరకు బిజెపి ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుంది. ఈ కార్యక్రమంలో కొదుమూరి ప్రవీణ్, ఓరుగంటి పురుషోత్తం, జిల్లా జనార్ధన్ రావు, గణేష్, కొండ రవి, వంగాల పిచ్చయ్య, మునగ నరేష్, కుందుమూరి ఈశ్వరరావు, మండవ వెంకన్న నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల సమస్యల పట్ల మాట తప్పిన ప్రభుత్వం

## ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట వెంటనే నిలబెట్టుకోవాలి

## ఫిక్స్ డు వేతనం 18000 అమలు చేయాలి - సిఐటియు జిల్లా కోశాధికారి పొదిల రామయ్య.



తెలంగాణ కెరటం

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 7):**
తెలంగాణ రాష్ట్రంలో ఆశ వర్కర్లకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రేవంత్ రెడ్డి సర్కార్ మాట తప్పిందని ఇచ్చిన మాట వెంటనే నిలబెట్టుకోవాలని సిఐటియు జిల్లా కోశాధికారి పొదిల రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఇచ్చిన హామీల అమలు కోసం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్యానికి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగాపొదిల రామయ్య మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ఆశలు సమ్మె చేస్తున్నప్పుడు సమ్మె శిబిరాలకు వచ్చి మేము అధికారంలోకి వస్తే ఆశ వర్కర్లకు ఫిక్స్ డు వేతనం అమలు చేస్తామని తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిపోతున్న ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఘోరంగావిఫలమయ్యారని, ఆయన తీవ్రంగా విమర్శించారు. మరొకవైపు కనీస వేతనాలు అమలు చేశానని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి రాష్ట్రంలో పనిచేస్తున్న స్కీం వర్కర్లకు కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు ఎక్కడ అమలు చేశాడో సమాధానం చెప్పాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు. అందులో భాగంగా ఆరు నెలల పిఆర్సి ఏరియర్స్ లెప్రసి పల్స్ పోలియో ఎలక్షన్ డ్యూటీ తదితర పెండింగ్ బిల్లులు చెల్లించడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారని ఎన్సిడి ఆన్లైన్ సర్వే చేయించకూడదని అధికారులు చెప్తున్నా కింది స్థాయిలో మాత్రం వాటిని అమలు చేయడం లేదని ఆయన అన్నారు. ఏ ఎన్ సి టార్గెట్లు రద్దు చేయాలని, ఆదివారం పండుగ సెలవులు సంవత్సరానికి 20 క్యాజువల్ సెలవులు ఆరు నెలల వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలని అందులో భాగంగా ఆశ వర్కర్లకు 50 లక్షల ఇన్సూరెన్స్ అమలు చేయాలని మట్టి ఖర్చులకు 50 వేల రూపాయలు ఇవ్వాలని ప్రతి నెల ఒకటో తేదీ వేతనాలు చెల్లించాలని, అదే విధంగా ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫిక్స్ వేతనం అమలు చేస్తున్నప్పుడు మరి తెలంగాణ రాష్ట్రంలో ఫిక్స్ వేతనం ఎందుకు అమలు చేయరని ఆయన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే ప్రభుత్వంపై సమర శంఖం పూరిస్తామని వాటి అమలు కోసం రేపు జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఆశ కార్యకర్తలు పెద్ద ఎత్తున కదలి రావాలని ఆయన సందర్భంగాపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, ప్రధాన కార్యదర్శి కళావతి, ఉపాధ్యక్షురాలు రత్నమాల, సుకన్య, వరలక్ష్మి, అన్నపూర్ణ, సైదమ్మ, కృష్ణవేణి, కవిత, సునీత, భాగ్యమ్మ, వెంకటమ్మ, విజయనిలా, కృష్ణవేణి, సరస్వతి, వసంత, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

# కాటారం నూతన సబ్ కలెక్టర్ సౌరబ్ శర్మ సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేత



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి వీడియో టుడే సెప్టెంబర్ 7:**
కాటారం నూతన సబ్ కలెక్టర్‌గా నియమితులైన సౌరబ్ శర్మ సోమవారం ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మనుమర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు మొక్కను అందచేశారు. శని వారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా జిల్లా కలెక్టర్‌ను కలిసిన సబ్ కలెక్టర్, కాటారం డివిజన్‌లో పాలనాపరమైన అంశాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నూతన సబ్ కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కాటారం డివిజన్ పరిధిలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలనుసమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకుఅంకితభావంతోపనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ప్రభుత్వపథకాలప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని, ప్రజలకు అందుబాటులో ఉండేలా పాలన కొనసాగించాలని కలెక్టర్ సూచించారు.

# రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

## కేవీపీఎస్ డిమాండ్



**నాగలిగిద్ద:** నాగలి గిద్ద మండలం ముక్తాపూర్ చౌరస్తా నుండి కరస్ గుత్తి బార్డర్ వరకు గుంతలమయంగా మారిన ప్రధాన రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కేవీపీఎస్ మండల కార్యదర్శి గణపతి డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో మహేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ గణపతి తుకారం మాట్లాడుతూ... రోడ్డు పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మారడంతో నిత్యం వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు అధ్వాన పరిస్థితి వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూ అనేకమంది గాయపడుతున్నారని పేర్కొన్నారు. ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారని, పాలకులు మరియు అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టి కొత్త రోడ్డు నిర్మించాలని కోరారు. అదేవిధంగా రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యారంగంలో 34 ఏళ్లుగా అందిస్తున్న సేవలకు గుర్తింపుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన యాదగిరి గౌడ్ శుభాభినందనలు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే సెప్టెంబర్ 7:**



విశ్వ భారతి నవోదయ సెయింట్ జోసఫ్ డ్రీమ్ కాఫ్ట్ విద్యా సంస్థల ద్వారా ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణ కాలనీలో విశ్వ భారతి విద్యాసంస్థల అధినేత బందారపు యాదగిరి గౌడ్ ప్రత్యేక కృతజ్ఞినందనలు” జిల్లాలోని గణపురం మండలం కేంద్రానికి చెందిన గౌడ జాతి ముద్దుబిడ్డ విశ్వ భారతి విద్యాసంస్థల అధినేత బందారపు యాదగిరి గౌడ్ కు పెద్దపెల్లి జిల్లాలో విద్యారంగంలో 34 ఏళ్ల గా అందిస్తున్న సేవలకు గుర్తింపుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడంఎంతోసంతోషదాయకమని తెలంగాణ గౌడ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు బూర రమేష్ గౌడ్ శుభాభినందనలు తెలిపారు.యాదగిరి గౌడ్ జిల్లాకు విద్యావ్యవస్థలో ముందుండి ఎన్ని వడదు డుకులు ఎదుర్కొని విద్యావ్యవస్థను ముందుకు తీసుకువెళ్లిన వ్యక్తిగా గుర్తించబడిన బందరపు యాదగిరి గౌడ్ ఒక శక్తిగా నిలిచి విద్యా వ్యవస్థను ముందుకు నడిపిస్తున్న విశ్వభారతి విద్యాసంస్థల అధినేత బందారపు యాదగిరి గౌడ్ మరిఎన్నో మన్ననలు పొందుతూ ముందుకు సాగాలని గణపురం దక్షిణముఖ ఆంజనేయస్వామి ప్రత్యేక పూజారి గోవర్ధన వేణుగోపాలచార్యులు, గ్రామ సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్, గణపురం మండల వాస్తవ్యులు పోజ్వాల రవీందర్ రెడ్డి, ఆవుల రవికిరణ్,డాక్టర్ సిహెచ్ సంపత్,గుర్రం నరసింహస్వామిగౌడ్,సురేష్ గౌడ్,బూర సాయి కుమార్ గౌడ్,బుర్ర శంకర్ గౌడ్, ముల్కనూరు రవి, వెంపటి భద్రయ్య,గుర్రం నర్సయ్య గౌడ్, పసునూటి శంకర్, కుక్కమూడి బాబు తదితరులు ప్రత్యేక కృతజ్ఞాభినందనలు తెలియజేశారు.

# వినాయక చవితి పండుగను పర్యావరణ రహితంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే సెప్టెంబర్ 7**
:వినాయక చవితి పండుగనుపర్యావరణహితంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతిని పూజిద్దాం ... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే వాల్ పోస్టర్లు, మట్టి గణపతుల ఉచిత పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా ఉత్సవాలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 2 వేలు మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు, రసాయనిక రంగుల వినియోగం వల్ల విగ్రహాల నిమజ్జనం సమయంలో నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. రసాయనాలు, రంగులు నీటిలో కలవడం వల్ల జలచరాలు చనిపోవడంతో నీటి నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందన్నారు.ప్రకృతి సిద్ధమైన మట్టితో తయారు చేసిన విగ్రహాలు పర్యావరణానికి అనుకూలమని, వాటిని ఉపయోగించడం ద్వారా నీటి వనరుల పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు.పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని జిల్లా కలెక్టర్ అన్నారు. పండుగలుమనసంప్రదాయాలు, సంస్కృతికి ప్రతీకలని, అదే సమయంలో ప్రకృతి పరిరక్షణకు కూడా ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరం ఉందన్నారు. చెరువులు, కుంటలు, నదులు తదితర నీటి వనరులను కాలుష్యం నుంచి కాపాడేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.మట్టి గణపతిని పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే సందేశాన్ని ప్రతి కుటుంబం పాటించి పర్యావరణహిత వినాయక చవితి నిర్వహణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల ఏర్పాటుపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, ఆర్డీఓ హరికృష్ణ, కాలుష్య నియంత్రణ మండలి ఏఈఎస్ శ్రీకాంత్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 33 ఫిర్యాదులు స్వీకరణ : జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 07 :**



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే తెలిపారు. సోమవారం రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 33 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# కిట్స్ కళాశాల లో టాస్క్ ఆధ్వర్యంలో నైపుణ్యాబివృద్ధి పై శిక్షణ



**కోదాడ, సెప్టెంబర్ 07 (మీడియా టుడే)–:**
కోదాడలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి ( టాస్క్ ) ఆధ్వర్యంలో బీటెక్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ ,నాలుగవ సంవత్సరం చదువు తున్న విద్యార్థినులకు, టాస్క్ నిపుణులు రమేష్ ఆధ్వర్యంలో మహీంద్రా ప్రైడ్ స్కిల్స్ మీద శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగినది.ఈ శిక్షణ తరగతులలో విద్యార్థి నులకు మహేంద్ర ప్రైడ్ స్కిల్స్ పేరు మీద విద్యార్థి నులకు ఎంప్లాబిలిటీ స్కిల్స్ కోసం ట్రైనింగ్ ఇవ్వటం జరుగుతుంది. ఈ శిక్షణ తరగతులు ఆరు రోజుల పాటు జరుగుతాయి అని తెలిపారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ మాట్లాడుతూ , నేటి పోటీ ప్రపంచం లో విద్యార్థినులు వివిధ నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడు మాత్రమే ఉన్నత ఉపాధి అవకాశాలు అందుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమం లో విబాగాదిపతి ప్రవంతి, అధ్యాపకులు, విద్యార్థి నులు పాల్గొన్నారు.

# ధ్యానంతో లాభాలు ఎన్నో

## తహసీల్దార్ ఎల్. మంగ



**నడిగూడెం, సెప్టెంబర్ 07(మీడియా టుడే)–:**
మన తెలంగాణ నడిగూడెం, : ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని తహసీల్దార్ ఎల్. మంగ అన్నారు. నడిగూడెం మండలశీ లో నీ వల్లాపురం , జక్కేపల్లి సరిహద్దులో ఉన్న గరుడ పిరమిడ్ లో సోమవారం నిర్వహించిన ధ్యాన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ నిత్య జీవితంలో ఎదురయ్యే ఒత్తిడి, ఆందోళనను తగ్గించుకోవడానికి ధ్యానం ఎంతో ఉపయోగకరమన్నారు. ప్రతిరోజూ కొంత సమయం కేటాయించి ధ్యానం చేయడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉండటంతో పాటు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయని తెలిపారు.ధ్యానం వల్ల కోపం, ఆందోళన తగ్గి సానుకూల ఆలోచనలు పెరుగుతాయని, ఆరోగ్యకరమైన జీవనశైలికి ఇది ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో ధ్యానాన్ని ఒక భాగంగా చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ తేజస్విని, సీనియర్ పిరమిడ్ మాస్టర్ అచ్చిరెడ్డి, ధ్యానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఐఏఎస్



మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి: సెప్టెంబర్ 07
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా నిబంధనల ప్రకారం వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ తో కలిసి కలెక్టర్ అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, సివిల్ సప్లైస్, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించి మొత్తం 105 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి వేగంగా పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ మాలతి, లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లకు నోటీసులు అందజేయడం పూర్తి

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 7**




వనపర్తి జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 లొ భాగంగా 88727 నోటీసులకు గాను 61116 మంది ఓటర్లకు నోటీసులు అందజేయడం పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. సోమవారం ఎస్. ఐ. ఆర్ ప్రక్రియలో భాగంగా అనామలీస్, అన్ మ్యాపింగ్ జాబితాలొ నోటీసులు జనరేట్ అయిన వారికి నోటీసులు అందజేత, హియరింగ్ నిర్వహణ, ఆమోదించిన దరఖాస్తుల పై రాష్ట్ర ప్రధాన ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అనామలీస్, అన్ మ్యాపింగ్ జాబితాలో నోటీసులు నమోదు అయిన వాటిని సంబంధిత ఓటర్లకు అందజేసే ప్రక్రియ వేగవంతం చేయాలని సి. ఈ. ఒ ఆదేశించారు. నోటీసులు అందుకున్న వారికి హియరింగ్ జరిపి వారు ఇచ్చిన డాక్యుమెంట్లను బి. ఎల్ ఒ ల ద్వారా అప్లోడ్ చేసిన అనంతరం డాటా ఎంట్రీ చేయించే ప్రక్రియ సైతం వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లొ పాల్గొన్న జిల్లా కలెక్టర్ వివరిస్తూ వనపర్తి జిల్లాలో ఇప్పటి వరకు 61,116 వేల నోటీసులు సంబంధిత ఓటర్లకు అందజేయడం జరిగిందని, అదేవిధంగా 4757 హియరింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల అథారిటి సూచించిన నిబంధనల ప్రకారం హియరింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేసారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ టి వినోద్ కుమార్, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, వనపర్తి తహసీల్దార్ రమేష్ రెడ్డి తదితరులు వి. సి.లొ పాల్గొన్నారు.

# మైనింగ్ శాఖ అండదండలతో క్వారీల దందా

**కడారం నుంచి హత్నూర వరకు రాళ్ల రవాణా జోరు**
**ఓవర్‌లోడ్ టిప్పర్లతో రోడ్లు గుల్ల.. దుమ్ము, ధూళితో ప్రజల అవస్థలు**
**క్వారీల బ్లాస్టింగ్‌తో ఇళ్లకు బీటలు.. పంటలు దెబ్బతింటున్నాయని రైతుల ఆవేదన**
**టిప్పర్ల వెనుక వెళ్లే ద్విచక్ర వాహనదారుల బాధలు వర్ణనాతీతం**
**అధికారుల అండదండలపై ఆరోపణలు.. ఉన్నతాధికారులు స్పందించాలని ప్రజల డిమాండ్**




**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, సెప్టెంబర్ 7.**
క్వారీ లా పై ప్రత్యేక్య కదనం. సంగారెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాల్లో క్వారీ వ్యాపారం యథేచ్ఛగా సాగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లకడారం, కాజీపల్లి, మాదారం, జిన్నారం, హత్నూర ప్రాంతాల మీదుగా క్వారీల నుంచి భారీగా కంకర, రాయి తరలిస్తున్న టిప్పర్లు, లారీల రాకపోకలు రోజురోజుకూ పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అధిక లోడుతో నిత్యం భారీ వాహనాలు తిరుగుతుండటంతో రహదారులు పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.క్వారీల్లో నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు, బ్లాస్టింగ్‌లు, రవాణా జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. జిల్లా మైనింగ్ శాఖ అధికారుల అండదండలతోనే క్వారీ వ్యాపారం మూడు పువ్వులు.. ఆరు కాయలుగా సాగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అనుమతులు, తవ్వకాల పరిమితులు, రవాణా నిబంధనలు, ఓవర్‌లోడ్ వంటి అంశాలపై అధికారులు సమగ్రంగా తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు, క్వారీల నుంచి కంకర, రాళ్లను తరలించే టిప్పర్లు, లారీల్లో పరిమితికి మించి లోడ్ వేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. భారీ వాహనాల నిరంతర రాకపోకలతో ఇప్పటికే ఉన్న రోడ్లు మరింత దెబ్బతింటున్నాయని అంటున్నారు. రహదారులపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడ టంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో గుంతలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టిప్పర్ల వెనకాల ప్రయాణించే ద్విచక్ర వాహనదారుల బాధలు వర్ణనాతీతం. భారీ వాహనం వెళ్లే సమయంలో దుమ్ము, ధూళి ఒక్కసారిగా కమ్మేయడంతో ముందున్న రహదారి, వాహనాలు కనిపించని పరిస్థితి ఏర్పడుతోందని వాహనదారులు వాపోతున్నారు. దీంతో కళ్లలో దుమ్ము పడటం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కలగడంతో పాటు ప్రమాదాల ముప్పు కూడా పొంచి ఉందంటున్నారు.ఇక టిప్పర్ల నుంచి కంకర రాళ్లు కిందపడటం, రోడ్డుపై చెల్లాచెదురుగా ఉండటంతో ద్విచక్ర వాహనాలు అదుపుతప్పే ప్రమాదం ఉందని చెబుతున్నారు. టిప్పర్ల వెనకాల వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.క్వారీల నుంచి రాళ్లను తరలించే సమయంలో వాహనాలకు సక్రమంగా కవర్లు కప్పడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో రహదారుల వెంట దుమ్ము, ధూళి విపరీతంగా వ్యాపిస్తోందని చెబుతున్నారు. ఇళ్లలోకి దుమ్ము చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రహదారి వెంట ఉన్న వ్యాపారులు కూడా తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని అంటున్నారు.క్వారీల్లో భారీ పేలుళ్లు జరుపుతున్నారని, వాటి ప్రకంపనలతో సమీపంలోని ఇళ్లు కంపిస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ఇళ్ల గోడలకు పగుళ్లు ఏర్పడుతున్నాయని ఆరోపిస్తున్నారు. బ్లాస్టింగ్ సమయంలో పెద్ద శబ్దాలు రావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని చెబుతున్నారు. క్వారీలకు సమీపంలోని వ్యవసాయ భూములు, బోరుబావులపై కూడా ప్రభావం పడుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు రోడ్లు గుంతలమయం కావడం.. మరోవైపు ఓవర్‌లోడ్ టిప్పర్ల వేగం.. ఇంకోవైపు దుమ్ము, ధూళి.. ఇవన్నీ కలిపి ప్రజలకు ఇబ్బందిగా మారాయని స్థానికులు అంటున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, ద్విచక్ర వాహనదారులు నిత్యం ఇదే మార్గంలో ప్రయాణించాల్సి ఉండటంతో ప్రమాదాల భయం వెంటాడుతోందని చెబుతున్నారు,లకడారం నుండి పఠాన్ చెరువు ౫== వరకు, కాజీపల్లి నుండి ౫== సర్వీస్ రోడ్డు వరకు మాదారం నుండి మెడికల్ డివైస్ పార్క్ సుల్తాన్ పూర్ ౫== వరకు హత్నూర బ్రాహ్మణగూడ నుండి అటు పక్క జోగిపేట వరకు ఇటు పక్క పఠాన్ చెరువు వరకు క్వారీల కార్యకలాపాలు కొనసాగుతున్న ఒకదగ్గర కూడా వాటినీ పోలీసు లు కానీ రెవెన్యూ శాఖల అధికారులు కానీ తనిఖీలు చేయడం లేదని ఇప్పటికైనా అధికారులు సంయుక్తముగా తనిఖీలు చేయాలనీ స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ఓవర్‌లోడ్ వాహనాలపై చర్యలు తీసుకోవడంతో పాటు రోడ్లను మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. క్వారీల్లో బ్లాస్టింగ్, తవ్వకాలు నిబంధనల ప్రకారం జరుగుతున్నాయా? అనుమతుల మేరకే తవ్వకాలు సాగుతున్నాయా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నారు.ప్రజల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో పెట్టుకుని అధికారులు ఇప్పటికైనా స్పందించి క్వారీ దందాకు అడ్డుకట్ట వేయాలని.. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# ఫీజుల బకాయి - బీజేపీ లడాయి



**సూర్యాపేట / హుజూర్‌నగర్, సెప్టెంబర్ 07. మీడియా టుడే:**
బీజేపీ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించిన బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బీజేపీ హెచ్చరిక!విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నారపురాజు రామచంద్ర రావు పిలుపుమేరకు సోమవారం హైదరాబాద్‌లో చేపట్టిన ఫీజుల బకాయి--బీజేపీ లడాయి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనేందుకు హుజూర్‌నగర్ పట్టణ బి జే పి ఆధ్వర్యంలో వెళ్తున్న నాయకులను పోలీసులు ముందస్తుగా అడ్డుకుని, అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులు, బెదిరింపు ధోరణలు ఉద్యమాలను ఆపలేవని, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలు పేరుకుపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని వారు మండిపడ్డారు. ఫీజులు చెల్లించలేక పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అనేక మంది విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఎన్నికల సమయంలో విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించడం సిగ్గుచేటని విమర్శించారు. విద్యార్థుల హక్కుల కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేస్తున్న బీజేపీ నాయకులను అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవాలని చూస్తోందని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు సంబంధించిన పూర్తి బకాయిలను విడుదల చేయాలని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఫీజు బకాయిలు పూర్తిగా విడుదల చేసే వరకు బీజేపీ పోరాటం ఆగదని, ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో మరింత ఉధృతంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అరెస్టైన వారిలో పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ తో పాటు పట్టణ ప్రధాన కార్యదర్శిలు గుండా గోపి, రాళ్లబండి రామారావు, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి కంటు నాగరాజు, దళిత మోర్చా జిల్లా నాయకులు మేళ్లచెరువు లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు పైడిమర్రి విజయ్, కార్యదర్శి చుక్క హరీష్, యువ నాయకులు కొప్పెర సాయిరాం తదితరులు ఉన్నారు.

# ఎస్సీ గ్రూప్--III రోస్టర్ పాయింట్లలో మార్పులు చేయాలి

**- సబ్ కలెక్టర్‌కు అంబేద్కర్ ఐడల్ ప్రొటెక్షన్ కమిటీ వినతి -- 5 శాతం రిజర్వేషన్‌ను సమర్థంగా అమలు చేయాలని డిమాండ్**





**భైంసా సెప్టెంబర్ 7 మీడియా టుడే జిల్లా ప్రతినిది**
. ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో గ్రూప్--IIIకి కేటాయించిన రిజర్వేషన్ రోస్టర్ పాయింట్లను సవరించి, అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ అంబేద్కర్ ఐడల్ ప్రొటెక్షన్ కమిటీ ప్రతినిధులు సోమవారం భైంసా సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. 2025లో ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ నిబంధనల ప్రకారం గ్రూప్--IIIకి కేటాయించిన 5 శాతం రిజర్వేషన్ పూర్తి స్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఎస్సీ గ్రూప్-IIIకి ప్రస్తుతం రోస్టర్ పాయింట్లు 22, 41, 62, 77, 91 కేటాయించబడ్డాయి. అయితే ప్రస్తుత రోస్టర్ విధానంలో గ్రూప్--IIIకి సంబంధించిన రిజర్వేషన్ పూర్తిస్థాయిలో అమలయ్యే పరిస్థితి లేదని కమిటీ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా 20 రోస్టర్ పాయింట్లలో ఒక పోస్టు మాత్రమే కేటాయించే విధానం వల్ల గ్రూప్-IIIకి నిర్దేశించిన 5 శాతం రిజర్వేషన్ లక్ష్యం నెరవేరడం లేదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం 2025లో సర్వీస్ రూల్స్‌లోని రూల్--22కు సవరణ చేసి గ్రూప్-IIIకి పై ఐదు రోస్టర్ పాయింట్లను నిర్దేశించింది.5 శాతం రిజర్వేషన్ పూర్తిగా అమలు చేయాలిరాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ గ్రూప్--××× అభ్యర్థులకు ప్రభుత్వం నిర్దేశించిన రిజర్వేషన్ ప్రయోజనం అందేలా రోస్టర్ విధానాన్ని పునఃపరిశీలించాలని కమిటీ కోరింది. ప్రస్తుతం ఉన్న విధానంలో కొన్ని నియామకాల్లో పోస్టుల సంఖ్య తక్కువగా ఉండటంతో గ్రూప్--III అభ్యర్థులకు కేటాయించిన రిజర్వేషన్ ప్రయోజనం పూర్తిగా అందడం లేదని వారు వివరించారు.ప్రత్యేకంగా 25 అంతకంటే ఎక్కువ పోస్టులు ఉన్న నియామకాల్లో కూడా గ్రూప్--III రిజర్వేషన్ స్పష్టంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రోస్టర్ పాయింట్ల కేటాయింపులో ఏర్పడుతున్న సమస్యలను సరిచేసి, భవిష్యత్తులో జరిగే నియామకాల్లో ఎలాంటి అన్యాయం జరగకుండా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.రోస్టర్ పాయింట్లను సవరించాలని డిమాండ్గ్రూప్-IIIలోని అభ్యర్థులకు రిజర్వేషన్ ప్రయోజనం అందించేందుకు రోస్టర్ పాయింట్ నంబర్ 22తో పాటు తదుపరి రోస్టర్ పాయింట్లను అవసరానికి అనుగుణంగా సవరించాలని కమిటీ ప్రతినిధులు కోరారు. అలాగే ఇప్పటికే ఉన్న రోస్టర్ పాయింట్లను సరిచేసిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో వాటిని కచ్చితంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియలో రోస్టర్ పాయింట్ల అమలుపై స్పష్టత లేకపోవడం వల్ల అర్హులైన అభ్యర్థులకు అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడకూడదని వారు అన్నారు. రిజర్వేషన్ ఉద్దేశం కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, వాస్తవ నియామకాల్లోనూ ప్రతిఫలించాలి అని పేర్కొన్నారు.జోనల్ రిక్రూట్‌మెంట "లోనూ స్పష్టత కావాలిజోనల్ రిక్రూట్‌మెంట్‌లో తక్కువ సంఖ్యలో పోస్టులు ఉన్నప్పుడు గ్రూప్-III రిజర్వేషన్‌ను ఎలా అమలు చేయాలనే అంశంపై కూడా ప్రభుత్వం స్పష్టమైన విధానం ప్రకటించాలని కమిటీ కోరింది. తక్కువ పోస్టులు ఉన్న నియామకాల్లో కూడా రిజర్వేషన్ ప్రయోజనం కోల్పోకుండా రోస్టర్ విధానాన్ని శాస్త్రీయంగా రూపొందించాలని సూచించారు.అదేవిధంగా, ఇప్పటికే ప్రకటించిన లేదా రానున్న ఉద్యోగ నియామకాల్లో గ్రూప్--III రిజర్వేషన్‌కు సంబంధించిన రోస్టర్ పాయింట్లను అధికారులు ఒకసారి సమీక్షించి, అవసరమైన చోట సవరణలు చేయాలని కోరారు. దీనివల్ల ఎస్సీ గ్రూప్--III అభ్యర్థులకు సముచిత ప్రాతినిధ్యం లభించడంతో పాటు, ప్రభుత్వ రిజర్వేషన్ విధానం లక్ష్యం నెరవేరుతుందని వారు తెలిపారు.సబ్ కలెక్టర్‌కు వినతిపత్రంఈ అంశంపై ప్రభుత్వం, సంబంధిత నియామక సంస్థలు ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ ఐడల్ ప్రొటెక్షన్ కమిటీ ప్రతినిధులు కోరారు. గ్రూప్--×××కి కేటాయించిన 5 శాతం రిజర్వేషన్ సంపూర్ణంగా అమలయ్యేలా రోస్టర్ పాయింట్లను సవరించి, అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమర్పించిన ఈ వినతిపత్రంపై అధికారులు పరిశీలించి, సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని కమిటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గిరిధర్ జంగ్మె, రాజారాం దాసరి, లక్ష్మణ్ జాడే, ముత్యం కాంబ్లె, గౌతమ్ పింగ్లే, గంగాధర్ ఉమ్డే, న్యాయవాదులు అశోక్ చంద్రే, దేవిదాస్ హాస్దే తదితరులు పాల్గొన్నారు.

# డీజేలకు నో పర్మిషన్

### వినాయక ఉత్సవాల్లోనూ డీజేలు పెట్టొద్దు

### డీజే యజమానులకు గరిడేపల్లి ఎస్సై బత్తిని శ్రీకాంత్ గౌడ్ కౌన్సెలింగ్



**గరిడేపల్లి: సెప్టెంబర్ 7: మీడియా టుడే:**

శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు డీజేలకు అనుమతులు ఇవ్వబోమని గరిడేపల్లి ఎస్సై బత్తిని శ్రీకాంత్ గౌడ్ స్పష్టం చేశారు. గరిడేపల్లి మండలంలోని డీజే యజమానులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, అధిక శబ్దంతో డీజేలు నిర్వహించడం వల్ల వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి అధిక శబ్దం ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందన్నారు. పెళ్లిళ్లు, శుభకార్యాలు, వివిధ సామాజిక కార్యక్రమాలు, ఊరేగింపులు తదితర కార్యక్రమాల్లో డీజేలు ఏర్పాటు చేయరాదని ఎస్సై సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేస్తే సంబంధిత డీజే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వచ్చే వినాయక చవితి ఉత్సవాల్లోనూ డీజేలకు అనుమతి లేదని ఎస్సై స్పష్టం చేశారు. వినాయక ఉత్సవాల పేరుతో అధిక శబ్దంతో డీజేలు ఏర్పాటు చేస్తే నిర్వాహకులు, డీజే యజమానులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం, ప్రశాంత వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్సై బత్తిని శ్రీకాంత్ గౌడ్ కోరారు. శబ్ద కాలుష్యానికి సంబంధించిన నిబంధనలను ఉల్లంఘిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు.

# ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధం



**సూర్యాపేట, సెప్టెంబర్ 7 (మీడియా టుడే)**

అసెంబ్లీకి నల్ల దుస్తులతో వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ సూర్యాపేట తెలంగాణ తల్లి చౌరస్తాలో బీఆర్ఎస్వీ నాయకులు ఆందోళన చేపట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకుడు బంటు సందీప్ మాట్లాడుతూ.. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేల గొంతు నొక్కే ప్రయత్నాలను సహించబోమని, ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు చామకూరి మహేందర్, ఎలగబోయిన వంశీ, కేశగాని సతీష్, వర్రే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

### జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహ



**సూర్యాపేట, సెప్టెంబర్ 7 (మీడియా టుడే):**

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ ప్రజల నుంచి ఫిర్యాదులు, అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదులపై సంబంధిత పోలీస్‌స్టేషన్ల అధికారులతో మాట్లాడి, సమస్యలను చట్ట ప్రకారం పరిశీలించి తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి పైరవీలు, మూడో వ్యక్తుల ప్రమేయం లేకుండా నేరుగా పోలీసులను ఆశ్రయించాలని ఎస్పీ సూచించారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, వారికి నిర్భయంగా పోలీస్ సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతలను సమర్థవంతంగా పరిరక్షించడమే జిల్లా పోలీస్ శాఖ లక్ష్యమని ఎస్పీ తెలిపారు.

**ఆర్ఐలుగా ఉద్యోగోన్నతి పొందిన ఇద్దరు ఆర్ఎస్ఐలు :**

జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్‌లో ఆర్ఎస్ఐలుగా విధులు నిర్వహిస్తున్న టి. రాజశేఖర్, కె. అశోక్‌లు రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఆర్ఐ)లుగా ఉద్యోగోన్నతి పొందారు. ఈ సందర్భంగా వారు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నరసింహ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఉద్యోగోన్నతి పొందిన ఇద్దరు అధికారులను ఎస్పీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి స్టార్స్ ధరింపజేసి ప్రమోషన్ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఉద్యోగోన్నతితో హోదా పెరగడంతో పాటు బాధ్యతలు కూడా మరింత పెరుగుతాయని అన్నారు. పోలీస్ శాఖకు అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. రాజశేఖర్, అశోక్‌లు ఆర్ఎస్ఐలుగా జిల్లాలో అందించిన సేవలను ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతు నొక్కడమే

### విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు ఆడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### బిజెపి మండల అధ్యక్షులు పారెల్లి మహేష్



**చిలుకూరు సెప్టెంబర్ 07 (మీడియా టుడే-:)**

రాష్ట్ర ప్రభుత్వం పై ఫీజు రీయింబర్స్మెంట్ కోసం పేద విద్యార్థుల పక్షాన పోరాడుతున్న బీజేవైఎం, బిజెపి నేతలను చలో ఇందిరాపార్క్ కి శాంతియుతంగా ధర్నాకు వెళ్తున్న బిజెపి నాయకులను అప్రజాస్వామికంగా అరెస్టు చేశారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని పోలీసుల తీరును బిజెపి మండల అధ్యక్షులు పారెల్లి మహేష్ ఖండించారు .ఇటువంటి అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని విద్యార్థుల 15 వేల కోట్లు 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అని నేటి బాలల రేపటి పౌరులు దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతిలో ఉందని విద్యార్థులు తో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోయే రోజులు దగ్గరలో ఉన్నవని ప్రభుత్వంపై సమరశంఖం పూరించేది భారతీయ జనతా పార్టీ అని అన్నారు చిలుకూరు నుండి వెళు _న్న రెండు వాహనాలను మార్గమధ్యలో తెల్లారుజామున అడ్డగించి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు అరెస్ట్ అయిన వారిలో జిల్లా కౌన్సిల్ మెంబర్ మోదుగు శ్రీనివాసరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బత్తిని శ్రీనివాస్, జడ్పీటిసి ఎన్నికల కన్వీనర్ తిపిరిశెట్టి బసవయ్య, మండల ప్రధాన కార్యదర్శులు రామినేని నరసింహా వర్మ, కొండా శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు వన్నాపురం సతీష్, బేతావోలు గ్రామ శాఖ అధ్యక్షులు బుడిగ సురేష్, దళిత మోర్చా నాయకులు మీసాల మట్టయ్య తదితరులు ఉన్నారు

# పేరుకే ప్రజావాణి సంతకాలు పెట్టి వెళుతున్న అధికారులు

### ప్రజావాణి కి హాజరు కానీ వివిధ శాఖల అధికారులు - సీపీఎం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు



**మీడియా టుడే ఎర్రుపాలెం:**

ఎర్రుపాలెం మండలం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రాలను అందజేసిన మండల పార్టీ కార్యదర్శి మద్దాల ప్రభాకర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండట్లేదని భూ సమస్యలు సంక్షేమ పథకాలు ఇతర అర్జీలు పెట్టుకున్న వాటిపై రోజువారి పని అధికారులు చేయకుండా ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ తప్పించుకునే ధోరణిలో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మరోవైపు, ప్రజావాణి ద్వారా వచ్చే సమస్యలను ట్రాక్ చేయడానికి ప్రజావాణి వెబ్ పోర్టల్ అందుబాటులో ఉన్నా, ఫిర్యాదుదారులకు రసీదు ఇవ్వకుండా సమస్య ఎప్పటికీ తీరుతుందో ఏ అధికారిని కలవాలో స్పష్టత లేక దరఖాస్తుదారులు గందరగోళానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజావాణిలో ఉన్నత అధికారులు అన్ని శాఖల సంబంధించిన అధికారులు ఉండాలని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, మత్స్య శాఖ, విద్యా, ఆరోగ్యా,మైనింగ్ భూ సమస్యల వంటి కీలక దరఖాస్తులపై త్వరితగతిన నిర్ణయాలు తీసుకోకపోతే ఈ కార్యక్రమం కేవలం 'పేరుకే' మిగిలిపోతుశీదాని అసంతృప్తి ప్రజల్లో వ్యక్తమవుతుందని ప్రజా సమస్యల దరఖాస్తులకు పరిష్కార మార్గంగా జవాబుదారీగా అధికారులు, ప్రభుత్వం ఉండాలని డిమాండ్ చేశారు. ఈరోజు వచ్చిన అర్జీలలో మండలంలో విపరీత అక్రమ మైనింగ్ జరుగుతుందని అక్రమార్కులు అధిక వేగంతో అధిక లోడులతో నిబంధన ఉల్లంఘిస్తూ ప్రజలు ,మూగజీవులు ప్రాణాలు తీస్తున్నారని ,అక్రమ మైనింగ్ ఆగడాల పై అధికారుల చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కొత్త గోపవరం గ్రామ శ్రీ వెంకటేశ్వర డ్వాక్రా గ్రూపులో జరుగుతున్న అవకతవకలపై అధికారులు చర్యలు తీసుకోవాలని, మీనవోలు గ్రామంలో డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని ,పెద్ద గోపవరం ,రేమిడిచర్ల మండలంలో ఉన్న వివిధ భూ సమస్యలు పరిష్కారం చేయాలని,అక్రమ మైనింగ్ నిలుపుదల వెంటనే చేయాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మరో పోరాటానికి సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొబ్బూరి కృష్ణంరాజు, షేక్ గాలి సాహెబ్, ధర్మయ్య, చిరంజీవి,ఉన్నం శ్రీనివాసరావు, నక్కా పుల్లారావు, కృష్ణ, మురళి,షేక్ బేబీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలి :అదనపు కలెక్టర్ పాండు



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో,సెప్టెంబర్ 07.**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదు, వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అదనపు కలెక్టర్ పాండు ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, జడ్పీ సీఈవో జానకిరెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లు కలిసి ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణిలో ప్రధానంగా హాస్టల్స్ అడ్మిషన్లు, హౌసింగ్, పౌర సరఫరాలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతులు వస్తున్నాయని, ఆయా శాఖల అధికారులు వీటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో జిల్లావ్యాప్తంగా మొత్తం 80 ఫిర్యాదులు, వినతులు అందాయని అధికారులు తెలిపారు. ఇందులో కలెక్టరేట్‌లో 50, సంగారెడ్డి డివిజన్‌లో 24, జహీరాబాద్ డివిజన్‌లో 5, నారాయణఖేడ్ డివిజన్‌లో 1 ఫిర్యాదు, వినతి అందగా, అందోల్ డివిజన్‌లో ఎలాంటి ఫిర్యాదులు అందలేదు. అదేవిధంగా జిల్లాలోని మండల స్థాయిలో ఆందోల్, చౌటకూర్, గుమ్మడిదల, హత్నూర, ఝరాసంగం, జిన్నారం, కల్హేర్, కంది, కంగ్టి, కోహీర్, కొండాపూర్, మనూర్, మొగుడంపల్లి, మునిపల్లి, నాగలిగిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, న్యాల్కల్, పటాన్‌చెరు, పుల్కల్, రాయికోడ్, సదాశివపేట, సిర్గాపూర్, వట్టిపల్లి, సంగారెడ్డి, జహీరాబాద్ మండలాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాలకు మొత్తం 317 ఫిర్యాదులు, వినతులు అందినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ప్రజావాణిలో ప్రధానంగా రెవెన్యూ, హౌసింగ్, పెన్షన్లు, పంచాయతీరాజ్, కాలుష్య నియంత్రణ మండలి, పోలీస్, ఎంప్లాయ్‌మెంట్, ఎస్సీ, బీసీ అభివృద్ధి, సహకార, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, వ్యవసాయం, డీఆర్డీఏ, మిషన్ భగీరథ, నీటిపారుదల, ఆర్ సి ఓ- ఎస్సీ, ఎస్టీ, బీసీ , మున్సిపల్, విద్య, పౌర సరఫరాలు, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఐసీడీఎస్, వైద్య ఆరోగ్య, వక్ఫ్ బోర్డు తదితర శాఖలకు సంబంధించిన సమస్యలపై ఫిర్యాదులు, వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి రీ సర్వేతో భూ రికార్డుల ప్రక్షాళన

### రైతుల హక్కులు, హద్దులకు మరింత భద్రత- ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు.



**మీడియా టుడే ఎర్రుపాలెం:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రీ సర్వేతో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు భూ రికార్డులు మరింత పారదర్శకంగా, పకడ్బందీగా రూపొందుతాయని మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు స్పష్టం చేశారు. భవిష్యత్తులో భూ వివాదాలు, హద్దుల సమస్యలు, రికార్డుల్లో తలెత్తే లోపాలకు రీ సర్వే ద్వారా శాశ్వతంగా చెక్ పెట్టే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎర్రుపాలెంమండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో తాటిగూడెం రెవెన్యూ పరిధిలోని రైతులకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సోమవారం భూ భారతి రీ సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, తహసీల్దార్ కె. సునీతా ఎలిజబెత్ హాజరై రైతులకు రీ సర్వే ప్రక్రియ, దాని ప్రాధాన్యత, రైతులకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ.. భూ భారతి రీ సర్వే ద్వారా భూముల వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, భూముల హద్దులను ఖచ్చితంగా గుర్తించి, అందుకు అనుగుణంగా భూ రికార్డులను నవీకరించడం జరుగుతుందని తెలిపారు. రీ సర్వే పూర్తయితే రైతుల భూములకు సంబంధించిన వివరాల్లో మరింత స్పష్టత ఏర్పడుతుందని, భవిష్యత్తులో భూ లావాదేవీలు, వారసత్వ హక్కులు తదితర వ్యవహారాల్లో రైతులకు ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. భూమి కొలతలు, హద్దులు, యాజమాన్య హక్కులు తదితర అంశాల్లో స్పష్టత రావడం వల్ల తరతరాలుగా కొనసాగుతున్న భూ సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఉంటుందన్నారు. భూ రికార్డులు పకడ్బందీగా ఉంటే రైతులకు బ్యాంకు రుణాలు, భూముల క్రయవిక్రయాలు, వారసత్వ బదలాయింపులు తదితర వ్యవహారాల్లో ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. రైతులు రీ సర్వే ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్వే సమయంలో ప్రతి రైతు తమ భూమికి సంబంధించిన వివరాలను పరిశీలించుకోవడంతో పాటు, అధికారులకు అవసరమైన సమాచారం అందించి సహకరించాలన్నారు. భూముల హద్దులు, రికార్డులకు సంబంధించి ఏవైనా సందేహాలు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని వ్యాఖ్యానించారు. రైతులకు న్యాయం జరిగేలా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మధిర నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ,రైతులందరూ రీ సర్వే కార్యక్రమానికి పూర్తి సహకారం అందించి, తమ భూములకు సంబంధించిన రికార్డులను సరిచేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె. సునీతా ఎలిజబెత్,ఆర్ ఐ లు రవి కుమార్, శ్రీషా, ఏఎస్ఓ జానీ,జీపీవో శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొగ్గుల శ్రీనివాసరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,ఉప సర్పంచ్ గౌర్రాజు మల్లేశ్వరి,కర్నాటి సుధాకర్ రెడ్డి,వేముల వెంకటేశ్వరావు, గౌర్రాజు రాములు రెవెన్యూ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జయాన్ష్ చంద్ర ను దీవించిన పలువురు ప్రముఖులు

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సెప్టెంబర్ 07




ఆదివారం ఎస్వీఆర్ కన్వెన్షన్ లో జరిగిన శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ఫౌండర్డ చైర్మన్, కీసర మండల్ మాజీ ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ గౌడ్ ,తారామతిపేట్ మాజీ సర్పంచ్ మూల మహేష్ గౌడ్ మనుమడు మూల జయాన్ష్ చంద్ర మొదటి పుట్టినరోజు వేడుకలు అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర స్పెషల్ సీఎస్ నవీన్ మిట్టల్ , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ మనాలి రాజ్ ఠాకూర్ , ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి తోటకూర వజ్రెష్ యాదవ్ , మాజీ మంత్రి సినీ నటుడు బాబు మోహన్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ,ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ,కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ వివిధ పార్టీ నాయకులు హాజరయి చిన్నారి జయాన్స్ చంద్ర గౌడ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు.

# చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న బిజెపి నాయకులను అక్రమ అరెస్టులు




ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే : సెప్టెంబర్ 07

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు ఆదేశాల మేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతున్న బిజెపి నాయకులను సోమవారం రోజు ఉదయం 4 గంటలకు పోలీసులు అక్రమంగా అరెస్టు లు చేసినారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ గత బీ అర్ ఎస్ ప్రభుత్వం బిజెపి నాయకులపైన ఇలాంటి అక్రమ కేసులు ఎన్నోపెట్టి ఇబ్బందులకు గురిచేసినది ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదేకోవలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల పక్షాన నిలబడుతున్న బిజెపి నాయకులను అక్రమ అరెస్టులకు పాల్పడితే భయపడేవారు కారు ఈ అరాచక పాలనకు త్వరలోనే చమర గీతం పలికే విధంగా తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ అక్రమ అరెస్ట్ లో బిజెపి మాజీ మండలాధ్యక్షుడు నాగ సముద్రాల సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి పినికాశి అనిల్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మంత్రి అరుణ్ లను ముందస్తు అరెస్ట్ చేశారు

# బుల్లెట్ ట్రైన్ ఉద్యమానికి మెకానిక్ సంఘం మద్దతు




సూర్యాపేట, సెప్టెంబర్ 07 (మీడియా టుడే)

సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ వచ్చేంతవరకు తమ పూర్తి మద్దతు ఉంటుందని సూర్యాపేట మెకానిక్ సంఘం అధ్యక్షుడు రాదేని ఆదినారాయణ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆటోనగర్‌లో వివిధ యూనియన్ నాయకులు బుల్లెట్ ట్రైన్ కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లా కేంద్రం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని సూర్యాపేట మీదుగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా వస్తే రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు వ్యాపార, పారిశ్రామిక, విద్యా రంగాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధించేందుకు చేపడుతున్న ఉద్యమానికి తమ సంఘం తరఫున పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా వచ్చేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. బుల్లెట్ ట్రైన్ వచ్చేంతవరకు ఉద్యమానికి తమ మద్దతు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు యాదగిరి, ప్రధాన కార్యదర్శి సోమ్లు నాయక్, కోశాధికారి సలీం, కదారి వెంకన్న, బాలయ్య, నాగిరెడ్డి, మల్లయ్య, రాంబాబు, జానీమియా తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఎస్ఈగా పెరికేటి యాదగిరి బాధ్యతల స్వీకరణ.



సూర్యాపేట, సెప్టెంబర్ 7 (మీడియా టుడే)

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో నూతన సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ)గా హైదరాబాద్ నుంచి బదిలీపై వచ్చిన పెరికేటి యాదగిరి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యుత్ శాఖ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు నూతన ఎస్ఈ పెరికేటి యాదగిరికి శుభాకాంక్షలు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో విద్యుత్ శాఖ సేవలను మరింత మెరుగుపరచడంతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యుత్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మేంద్రరావు, కంపెనీ సెక్రటరీ బొబ్బిలి మురళి, జిల్లా అధ్యక్షుడు గుండు పరుశురాం, కార్యదర్శి బెల్లంకొండ భరత్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు ఉపేందర్, డివిజన్ కార్యదర్శి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# వారసత్వ ఆస్తుల వివాదాలకు చట్టమే పరిష్కారం

## రెవిన్యూ లేదా న్యాయస్థానాన్ని ఆశ్రయించాలి - సునిత రెడ్డి, ఐపీఎస్.,



వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 7

చట్టబద్ధమైన హక్కులను చట్టబద్ధ మార్గంలోనే సాధించుకోవాలిభూ, ఆస్తి వివాదాల పేరుతో బెదిరింపులు, దౌర్జన్యాలు, ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు ప్రజావాణిలో 10 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీవారసత్వ ఆస్తులు, భూములు, స్థలాల విషయంలో అన్నదమ్ములు, ఆస్తి, భూ హక్కుల వివాదాలు సివిల్ స్వభావానికి సంబంధించినవైతే సంబంధిత రెవిన్యూ అధికారులను లేదా న్యాయస్థానాన్ని ఆశ్రయించి చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ తెలిపారు ప్రజలకు సత్వర, పారదర్శక, నిష్పక్షపాత సేవలు అందించడంతో పాటు వారి సమస్యలను చట్టపరమైన పరిధిలో సమర్థవంతంగా పరిష్కరించేందుకు జిల్లా పోలీసుశాఖ నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., ప్రజల నుంచి నేరుగా 10 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... వారసత్వ ఆస్తులు, భూములు, స్థలాలు మరియు కుటుంబ ఆస్తుల పంపకాల విషయంలో అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లు లేదా ఇతర వారసుల మధ్య ఏర్పడే హక్కులు, వాటాల వివాదాలు ప్రధానంగా సివిల్ స్వభావానికి సంబంధించినవని తెలిపారు. ఇటువంటి వివాదాలకు శాశ్వతమైన పరిష్కారం పొందేందుకు సంబంధిత రెవిన్యూ అధికారులను లేదా న్యాయస్థానాన్ని ఆశ్రయించి చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని ఆస్తి మనదే అనే భావనతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, ఎదుటివారిని బెదిరించడం, దౌర్జన్యం చేయడం, బలవంతంగా భూమిని ఆక్రమించడం లేదా ఇతరులను భయభ్రాంతులకు గురిచేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావు. చట్టబద్ధమైన మార్గమే శాశ్వత పరిష్కారానికి మార్గంవారసత్వ ఆస్తుల విషయంలో పట్టాలు, హక్కులు, వాటాలు, సరిహద్దులు, వారసత్వ హక్కులు, భూమి పంపకాలు వంటి అంశాలపై వివాదం ఉన్నప్పుడు సంబంధిత రెవిన్యూ అధికారులను సంప్రదించాలని, అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి తమ హక్కులనుచట్టబద్ధంగా పొందాలని సూచించారు. అయితే భూ లేదా ఆస్తి వివాదాల పేరుతో బెదిరింపులు, దౌర్జన్యాలు, దాడులు, బలవంతపు ఆక్రమణలు, మోసాలు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే పోలీసుశాఖ చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటుందని కుటుంబ సభ్యుల మధ్య ఆస్తి వివాదాలు వ్యక్తిగత కక్షలు, గొడవలు, దాడులు, నేరాలకు దారితీయకుండా ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని సమస్యలను చర్చల ద్వారా సాధ్యమైనంతవరకు సామరస్యంగా పరిష్కరించుకోవాలని, పరిష్కారం సాధ్యం కాని సందర్భాల్లో రెవిన్యూ లేదా న్యాయస్థానాన్ని ఆశ్రయించి చట్టబద్ధమైన తీర్పును పొందాలని తెలిపారు. ప్రజావాణి ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీసు అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం ఉందని, ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి చట్టపరిధిలో తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన మొత్తం ఫిర్యాదులు -- 10 07-- భూ/ఆస్తి వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు01 -- భార్యాభర్తల మధ్య వివాదానికి సంబంధించిన ఫిర్యాదు 02 -- పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులుప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిశీలించి, బాధితులకు చట్టపరమైన పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సిబ్బందిని ఆదేశించారు.

# ప్రజావాణిలో ఎంపీఓ కృష్ణకు టిఆర్ఎస్ నేతలు వినతి పత్రం అందజేత

## ఇచ్చిన హామీలను మాట తప్పకుండ అమలు చేయాలి

మీడియా టుడే ఎర్రుపాలెం:

ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎర్రుపాలెం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఎంపీ ఓ కు వినతలతో కూడిన వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లేర్లేషన్లు,6 గ్యారంటీలను అమలు చేస్తామని ప్రకటించారని అయితే హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆరోపించారు. ప్రధానంగా ఆడబిడ్డలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ. 2,500 తులం బంగారం, స్కూటీలు అందించాలని, రైతులకు ప్రతి పంటకు రైతు భరోసా, బోనస్ ,24 గంటలు ఉచిత విద్యుత్తు అందించాలని, రైతు కూలీలకు సంవత్సరానికి గాను రూ .12 వేల ఆర్థిక సాయం చేయాలని, ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని తెలిపారు. అర్హులైన నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు ,జాబు క్యాలెండర్ ప్రకటించాలని, విద్యార్థులకు పెండింగ్ ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని, వృద్ధులు వితంతువులు దివాంగులు, బీడీ కార్మికులకు పెంచిన 4000 పింఛన్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆటో కార్మికులకు ఇస్తానన్న రూ. 12,000 ఆర్థిక సాయం కూడా అందించాలని, బిసి, ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ విద్యార్థి యువజన రైతు వర్గాలకు ఇచ్చిన డిక్లరేషన్ లోని హామీలన్నిటిని అమలు చేసి తీరాలని కోరారు, గ్రామంలో పారిశుద్ధ నిర్వహణను మెరుగుపరచాలని ,ప్రభుత్వ హామీలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శీలం కవిత, మండల కార్యదర్శి యన్నం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరు రమణారెడ్డి,మాజీ ఎంపీటీసీ కుడుముల మల్లికార్జున రెడ్డి,నాయకులు బుర్ర నరసింహారావు , యర్రమల కృష్ణారెడ్డి,శ్రీపాలశెట్టి తిరుపతిరావు, గద్దల శ్రీనివాసరావు, కుక్కల అఖిల్, అశోక్, వెంకట్ రెడ్డి, పొదిల శివరాజ్ ,గుమ్మ శ్రీను తదితరులు పాల్గొన్నారు




# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజావాణి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు - ప్రజావాణి కి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి**

**ప్రజావాణి లో 66 దరఖాస్తులు - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

సూర్యాపేట సెప్టెంబర్ 7(మీడియా టుడే)

ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి సోమవారం జరుగు ప్రజావాణి కి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రతి అధికారి తమ లాగిన్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరిం చాలని లేనియెడల వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, . ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 35 దరఖాస్తులు, హౌజింగ్ 12, డి పి ఓ 3 , డిఎంహెచ్వో 3, మిగిలిన 13 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 66 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డిఆర్డిఓ పిడి సన్యాసయ్య, డిఎంహెచ్వో వెంకటరమణ, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిఎస్ఓ మోహన్ బాబు, డిడబ్ల్యూఓ నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి , జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు.



# నల్లమల్లలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

## యువతకు స్థానికంగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి





మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 7):

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నల్లమల్ల ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని సిపిఎం అచ్చంపేట మండల కార్యదర్శి వర్ధం సైదులు ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నల్లమల్ల ప్రాంతంలో అపారమైన సహజ వనరులు, వ్యవసాయ ఉత్పత్తులు ఉన్నప్పటికీ వాటిని ఆధారంగా చేసుకుని పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడుతోందన్నారు. అచ్చంపేటనియోజకవర్గంలోని చదువుకున్న యువతకు స్థానికంగా సరైన ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నల్లమల్ల ప్రాంతంలో పర్యావరణానికి హాని కలగకుండా పర్యావరణహిత పరిశ్రమలు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. స్థానిక వనరులకు విలువ జోడించే పరిశ్రమలను ప్రోత్సహిస్తే రైతులకు, యువతకు, కార్మికులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. నల్లమల్ల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక పారిశ్రామిక ప్రణాళిక రూపొందించి, పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వర్ధం సైదులు డిమాండ్ చేశారు. స్థానిక యువతకు ఉద్యోగాలు, ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే వరకు సిపిఎం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.

## రామన్నపేట మండలం బిజెపి నాయకుల అక్రమ అరెస్టు

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,**
**సెప్టెంబర్ 07: రామన్నపేట,ప్రతినిధి**



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య బీజేపీ మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి నీ అక్రమంగా అరెస్టు చేయడం మండల శాఖ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం రూ.15000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా 40 లక్షల మంది తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం ఆసన్నమైంది.విద్యార్థుల హక్కుల సాధనకై ధర్నా చౌక్ లో విద్యార్థి మహాధర్నా'కు బిజెపి పిలుపునిస్తే.. భయంతో వణికిపోయి అనుమతి నిరాకరించిన ఈ పిరికి,నియంత కాంగ్రెస్ సర్కారు బిజెపి నాయకులను అక్రమ అరెస్టులు చేసి అరాచక పాలనని సృష్టిస్తుంది ఇలాంటి చర్యలకు బిజెపి ఎప్పటికీ భయపడదు ప్రశ్నించే గొంతులను నొక్కేయాలని చూస్తే ఊరుకునేది లేదు. విద్యార్థుల పక్షాన బిజెపి పోరాటం ఆగదు.ఈ అహంకార ప్రభుత్వ మెడలు వంచేదాకా వదిలిపెట్టే ప్రసక్తే లేదు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాకముందుకు కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ నీ త్వరలోనే గద్దె దించి ఈ అరాచక పాలన నీ అంతమొందించేవరకు బిజెపి పోరాటం ఆగదు అని స్పష్టం చేయడం చేశారు.

## 7 రకాల వరి వంగడాల సాగు, ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి

**మీడియా టుడే( మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 07)**



వానాకాలం--2026 సీజన్‌లో ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఏడు రకాల వరి వంగడాలను సాగు చేసే రైతులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ సూచించారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న వరి వంగడాల సాగును ప్రోత్సహించడంతో పాటు, రైతుల వివరాలను పక్కాగా నమోదు చేయడంపై వ్యవసాయ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది.డీలర్ వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల వివరాలను సంబంధిత డీలర్ ద్వారా పోర్టల్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అదే విధంగా స్వంతంగా నిల్వ చేసుకున్న విత్తనాలను లేదా ఇతర రైతుల నుంచి పొందిన విత్తనాలను వినియోగించే రైతులు రైతు ధృవీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.రైతుల డేటా ఎంట్రీ, ధృవీకరణ ప్రక్రియను సెప్టెంబర్ 10, 2026లోపు పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ ఆదేశించింది. అర్హత కలిగిన రైతులెవరూ నమోదు ప్రక్రియలో మిగిలిపోకుండా ప్రత్యేకంగా గుర్తించి వారి వివరాలను నమోదు చేయాలని సూచించారు.నమోదైన రైతుల వివరాలను సివిల్ సప్లైస్ శాఖకు అందజేయనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ డేటా ఆధారంగానే సంబంధిత రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించడంతో పాటు, ప్రభుత్వం ప్రకటించిన క్వింటాల్‌కు రూ.500 బోనస్‌కు అర్హత పొందుతారని వివరించారు.రైతులు నిర్ణీత గడువులోగా తమ వివరాలను నమోదు చేసుకుని, అవసరమైన ధృవీకరణ పత్రాలను సమర్పించాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

## విద్యార్థినులకు వ్యక్తిత్వ వికాసం, టైం మేనేజ్‌మెంట్‌పై అవగాహన



**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 07)**

విద్యార్థినులు చదువుతో పాటు మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకుని, జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు సమయపాలన, క్రమశిక్షణ ఎంతో అవసరమని ఎంఈఓ ఏ. సుజాత అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని జీటీహెచ్‌ఎస్ గర్ల్స్ స్కూల్‌లో విద్యార్థినులకు వ్యక్తిత్వ వికాసం, టైం మేనేజ్‌మెంట్, విద్యా విలువలపై ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్ జన్ను రాజమౌళి, గాదం స్వామినాథం, బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ట్రైనర్లు జన్ను రాజమౌళి, గాదం స్వామినాథం విద్యార్థినులకు పలు విలువైన అంశాలపై అవగాహన కల్పించారు. జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవడం, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం, చదువుతో పాటు మంచి వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకోవడం, క్రమశిక్షణ, నైతిక విలువలను పాటించడం వంటి అంశాలను ప్రాక్టికల్‌గా వివరించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ ఏ. సుజాత మాట్లాడుతూ.. విద్యార్థినుల వ్యక్తిత్వ వికాసానికి, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. విద్యార్థినులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, నేర్చుకున్న విషయాలను తమ దైనందిన జీవితంలో ఆచరించాలని సూచించారు.కార్యక్రమం అనంతరం ట్రైనర్లు జన్ను రాజమౌళి, గాదం స్వామినాథంలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అనిత, ఉపాధ్యాయులు శ్రీలత, సునీత, ఉమారాణి, కళ్యాణి, రాజలక్ష్మి, అనితతో పాటు పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## రాపోలు రమేష్‌కు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 'కళారత్న'2026 పురస్కారం అవార్డు ప్రధానం

**యాభై సంవత్సరాల ప్రస్థానానికి**

**కొండా లక్ష్మణ్ బాపూజీ కళారత్న అవార్డు ప్రధానం**

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 7 రామన్నపేట,ప్రతినిధి**





నేతన్న టీవీ,స్వరాజ్ న్యూస్ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ సాధించిన పద్మశాలి ప్రముఖులకు అవార్డ్స్ ప్రధాన కార్యక్రమం హన్మకొండ పట్టణంలోని ఎస్ వి ఎస్ క్యాంపస్ ఆడిటోరియంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.బెస్ట్ ఫార్మసిస్ట్ రంగంలో అర్ధ శతాబ్దపు నమ్మకమైన వ్యాపార ప్రతిభకు సత్కారంగా రామన్నపేట మండల కేంద్రంలోని రమేశ్ మెడికల్ ఁ జనరల్ స్టోర్స్ కు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 'కళా రత్న' 2026 పురస్కారం (అవార్డ్) ప్రధానం జరిగింది.ఈ మేరకు జరిగిన కార్యక్రమంలో నేతన్న టీవీ సిఇ ఓ పులిపాటి రాజేందర్ చేతులమీదుగా రాపోలు రమేశ్ ను అభినందించి సత్కరించారు.అవార్డు ప్రధాన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా చైర్మన్ శ్రీమతి గుండు సుధారాణి,అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి,తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి,తెలంగాణ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి సేవా కాలంపై రికార్డుల మిస్టరీ

**ఒకే ఉద్యోగి.. రెండు రకాల అధికారిక వివరాలు!- సేవా కాలం తేల్చే అసలు రికార్డులు ఎక్కడ?**

**'రికార్డులు అందుబాటులో లేవు' అనే సమాధానంతో మరిన్ని సందేహాలు**

**ఆర్టీఐ సమాచారంలో వ్యత్యాసం.. ఉన్నతాధికారుల విచారణకు డిమాండ్**




**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 6: ( మీడియా టుడే)**

గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో పనిచేసిన ఓ పంచాయతీ కార్యదర్శి సేవా కాలానికి సంబంధించిన రికార్డుల వ్యవహారం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఒకే ఉద్యోగికి సంబంధించిన సేవా కాలంపై ఒక అధికారిక లేఖలో ఒక విధమైన తేదీలు పేర్కొనగా, సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా అందిన సమాచారంలో భిన్నమైన వివరాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో అసలు రికార్డులు ఏం చెబుతున్నాయి? అధికారికంగా పేర్కొన్న వివరాలకు ఆధారం ఏమిటి? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**ఒకే ఉద్యోగి.. రెండు రకాల సేవా వివరాలేంటి?**

సదరు పంచాయతీ కార్యదర్శి 29-04-2016 నుంచి 30-09-2018 వరకు విధులు నిర్వహించినట్లు ఒక అధికారిక లేఖలో పేర్కొన్నట్లు సమాచారం. అయితే ఇదే ఉద్యోగికి సంబంధించిన సేవా కాలంపై ఆర్టీఐ ద్వారా అందిన సమాచారంలో వేరే వివరాలు ఉన్నట్లు తెలుస్తోంది.ఒకే ఉద్యోగి, ఒకే శాఖ, ఒకే సేవా కాలానికి సంబంధించి రెండు రకాల అధికారిక సమాచారం బయటకు రావడం ఇప్పుడు అనేక అనుమానాలకు కారణమవుతోంది. ఈ రెండు వివరాల్లో ఏది వాస్తవం? ఏ తేదీలను ఏ రికార్డు ఆధారంగా నిర్ధారించారు? అధికారిక లేఖ తయారు చేసే సమయంలో ఏ పత్రాలను పరిశీలించారు? ఆర్టీఐ దరఖాస్తుకు సమాధానం ఇచ్చేటప్పుడు ఏ రికార్డులను ఆధారంగా తీసుకున్నారు? అనే ప్రశ్నలకు అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**అసలు రికార్డులు అడిగితే.. 'అందుబాటులో లేవు'!**

సేవా కాలంపై ఏర్పడిన సందేహాలను నివృత్తి చేయాలంటే ఉద్యోగి విధుల్లో చేరిన తేదీ, బదిలీ అయిన తేదీ, రిలీవ్ అయిన తేదీకి సంబంధించిన అసలు పత్రాలను పరిశీలించడం అత్యంత కీలకం. ఈ నేపథ్యంలో జాయినింగ్ రిపోర్ట్, రిలీవింగ్ ఆర్డర్, బదిలీ ఉత్తర్వులు, పోస్టింగ్ ఉత్తర్వులు, సర్వీస్ రికార్డులు, సంబంధిత కార్యాలయ ఉత్తర్వులు వంటి పత్రాలే వాస్తవాలను నిర్ధారించగలవు.అయితే ఈ కీలక రికార్డులు కార్యాలయంలో ప్రస్తుతం అందుబాటులో లేవని సమాధానం వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో అసలు సేవా కాలాన్ని ఏ ఆధారంగా నిర్ధారించారు? అధికారిక లేఖలో తేదీలను ఎవరు, ఏ రికార్డు ఆధారంగా పేర్కొన్నారు? ఆర్టీఐ సమాచారాన్ని సిద్ధం చేసే సమయంలో ఏ పత్రాలను పరిశీలించారు? రికార్డులు లేకపోతే రెండు వేర్వేరు వివరాలు ఎలా వెలువడ్డాయి? అనే ప్రశ్నలు మరింత బలంగా వినిపిస్తున్నాయి.

**మున్సిపాలిటీగా మారిన తర్వాత నాటి రికార్డులు ఎక్కడ?**

ములుగు గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిన నేపథ్యంలో నాటి గ్రామపంచాయతీకి సంబంధి ంచిన పాత రికార్డుల పరిరక్షణ అంశం కూడా ప్రాధాన్యం సంతరించుకుంది.గ్రామపంచాయతీకి సంబంధించిన పాత పరిపాలనా, ఉద్యోగ, సర్వీస్ రికార్డులు ఏ కార్యాలయానికి బదిలీ అయ్యాయి? వాటిని ఎవరు స్వీకరించారు? రికార్డుల హ్యాండోవర్ సమయంలో రికార్డుల జాబితా రూపొందించారా? రూపొందించి ఉంటే ఆ జాబితా ప్రస్తుతం ఎక్కడ ఉంది? నాటి రికార్డులను ఏ అధికారి లేదా కార్యాలయం సంరక్షిస్తోంది? అనే అంశాలను అధికారులు వెల్లడించాల్సిన అవసరం ఉంది.ఒకవేళ రికార్డులు మున్సిపాలిటీకి లేదా ఇతర సంబంధిత కార్యాలయానికి బదిలీ చేసి ఉంటే.. వాటి స్వీకరణకు సంబంధించిన ఆధారాలు బయటపెట్టాల్సిన అవసరం ఉంది. రికార్డులు బదిలీ కాలేదంటే అవి ప్రస్తుతం ఎక్కడ ఉన్నాయన్నదానిపైనా స్పష్టత రావాల్సి ఉంది.

**రికార్డులు లేకపోతే.. సేవా కాలం ఎలా నిర్ధారించారు?**

ప్రభుత్వ ఉద్యోగి సేవా వివరాలు పరిపాలనా వ్యవస్థలో అత్యంత కీలకమైన అంశాలు. ఉద్యోగి ఏ తేదీన విధుల్లో చేరారు? ఎప్పుడు బదిలీ అయ్యారు? ఏ తేదీన రిలీవ్ అయ్యారు? ఏ హోదాలో ఎక్కడ పనిచేశారు? వంటి వివరాలకు సంబంధించి సాధారణంగా అధికారిక రికార్డులు ఉండాల్సి ఉంటుంది.అలాంటి రికార్డులు ప్రస్తుతం అందుబాటులో లేవని చెబుతున్న నేపథ్యంలో.. అధికారికంగా పేర్కొన్న సేవా కాలానికి ప్రామాణిక ఆధారం ఏమిటన్నది తేలాల్సి ఉంది.ఒక రికార్డు ఆధారంగా సేవా కాలాన్ని నిర్ధారించారా? లేక ఇతర కార్యాలయాల నుంచి వచ్చిన సమాచారాన్ని ఆధారంగా తీసుకున్నారా? అన్నది కూడా అధికారులు వెల్లడించాల్సిన అంశంగా మారింది.

**రికార్డులు గల్లంతయ్యాయా? బదిలీ అయ్యాయా?**

కీలకమైన సర్వీస్ రికార్డులు నిజంగానే లభ్యం కాకపోతే అవి ఎప్పుడు అందుబాటులో లేకుండా పోయాయి? రికార్డుల సంరక్షణ బాధ్యత ఎవరిది? వాటిని మరో కార్యాలయానికి బదిలీ చేశారా? బదిలీ చేసి ఉంటే హ్యాండోవర్ పత్రాలు ఎక్కడ ఉన్నాయి? రికార్డుల గల్లంతుపై గతంలో ఎప్పుడైనా నివేదికలు ఇచ్చారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఇది కేవలం ఓ పంచాయతీ కార్యదర్శి సేవా కాలానికి సంబంధించిన అంశంగా మాత్రమే కాకుండా ప్రభుత్వ రికార్డుల పరిరక్షణ, అధికారిక సమాచార నిర్వహణ, ఆర్టీఐ చట్టం కింద సమాచారం అందజేత, ఉద్యోగుల సర్వీస్ రికార్డుల నిర్వహణ వంటి కీలక అంశాలకు సంబంధించినదిగా మారుతోంది.

**ఆర్టీఐ సమాచారంలో వ్యత్యాసానికి కారణమేంటి?**

సమాచార హక్కు చట్టం ద్వారా ఒక పౌరుడు కోరిన సమాచారాన్ని సంబంధిత కార్యాలయం అందించినప్పుడు, ఆ సమాచారం అందుబాటులో ఉన్న అధికారిక రికార్డుల ఆధారంగా ఉండాలి. అయితే ఒకే అంశంపై గతంలో జారీ చేసిన అధికారిక లేఖలో ఒక విధమైన సమాచారం ఉండగా, ఆర్టీఐ సమాధానంలో మరో విధమైన వివరాలు ఉన్నట్లయితే ఆ వ్యత్యాసానికి కారణం ఏమిటో అధికారులు వివరించాల్సిన అవసరం ఉంది.సమాచారం అందించే సమయంలో పాత రికార్డులను పరిశీలించారా? రికార్డులు లభ్యం కాకపోతే ఆ విషయాన్ని స్పష్టంగా పేర్కొన్నారా? లేక ఇతర ఆధారాల ఆధారంగా వివరాలు ఇచ్చారా? అనే అంశాలు కూడా వెలుగులోకి రావాల్సి ఉంది.

**మండల స్థాయి అధికారిగా పదోన్నతిపైనా ప్రశ్నలు**

ఇదిలా ఉండగా, ఇదే పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన అధికారి అనంతరం మండల స్థాయి అధికారిగా పదోన్నతి పొందినట్లు సమాచారం. దీంతో సంబంధిత పదోన్నతి ప్రక్రియకు సంబంధించిన సర్వీస్ వివరాల పరిశీలనపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

పదోన్నతికి ముందు సదరు ఉద్యోగి సర్వీస్ రికార్డులను పరిశీలించారా? పరిశీలించి ఉంటే ఏ రికార్డులను ఆధారంగా తీసుకున్నారు? సేవా కాలం, విధుల్లో చేరిన తేదీ, బదిలీ, రిలీవింగ్ వివరాలను ఎవరు ధృవీకరించారు? ఆ రికార్డులు ప్రస్తుతం ఎక్కడ ఉన్నాయి? వంటి ప్రశ్నలకు కూడా సమాధానం రావాల్సి ఉంది.అయితే కేవలం పదోన్నతి పొందిన విషయాన్ని ఆధారంగా చేసుకుని ఎలాంటి నిర్ధారణకు రావడం సరికాదని, సంబంధిత అసలు సర్వీస్ రికార్డులను పరిశీలించిన అనంతరం మాత్రమే వాస్తవాలను నిర్ధారించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**ఉన్నతాధికారుల విచారణకు డిమాండ్**

ఒకే ఉద్యోగికి సంబంధించిన సేవా కాలంపై రెండు రకాల అధికారిక సమాచారం ఎందుకు వచ్చింది? అసలు జాయినింగ్, రిలీవింగ్, బదిలీ, పోస్టింగ్ ఉత్తర్వులు ఎక్కడ ఉన్నాయి? నాటి గ్రామపంచాయతీకి సంబంధించిన సర్వీస్ రికార్డులు ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉన్నాయి? ఆర్టీఐ సమాచారాన్ని ఏ రికార్డు ఆధారంగా అందించారు? రికార్డులు అందుబాటులో లేకపోతే సేవా కాలాన్ని ఏ విధంగా నిర్ధారించారు? అనే అంశాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని పలువురు కోరుతున్నారు.వ ుందుగా నాటి గ్రామపంచాయతీకి సంబంధించిన అసలు రికార్డులను గుర్తించి, వాటి హ్యాండోవర్ వివరాలను పరిశీలించి, సర్వీస్ రికార్డులను ధృవీకరించి, వాస్తవ సేవా కాలాన్ని అధికారికంగా నిర్ధారించాలని డిమాండ్ చేస్తున్నారు.అలాగే అధికారిక లేఖ, ఆర్టీఐ సమాధానంలో కనిపిస్తున్న వ్యత్యాసానికి కారణాలను వెల్లడించాలని, రికార్డులు బదిలీ అయి ఉంటే వాటిని గుర్తించాలని, నిజంగానే రికార్డులు గల్లంతై ఉంటే వాటి బాధ్యత ఎవరిదో విచారణ ద్వారా తేల్చాలని కోరుతున్నారు.అసలు రికార్డులు వెలుగులోకి వస్తేనే ఈ సేవా కాలం మిస్టరీకి తెరపడే అవకాశం ఉందని స్థానికులు, సంబంధిత వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# సన్న వరి రైతులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

**చివ్వెంల, సెప్టెంబర్ 7 (మీడియా టుడే):**

వానాకాలంలో సన్న వరి రకాలను సాగు చేస్తున్న రైతులందరూ తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని చివ్వెంల మండల వ్యవసాయ అధికారి డి. వెంకటేశ్వర్లు సూచించారు. ప్రభుత్వం సన్న వరి సాగు రైతులకు బోనస్ ప్రకటించిన నేపథ్యంలో ఈ నమోదు ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు.ప్రభుత్వం గుర్తించిన సన్న వరి రకాల్లో బీపీటీ-5204 (సాంబమసూరి), కేఎన్ఎం-1638, కేఎన్ఎం-7715, ఆర్ఎన్ఆర్-15048 (తెలంగాణ సోన), హెచ్ఎంటీ సోన, డబ్ల్యూజీఎల్-44, జై శ్రీరామ్ ఉన్నాయని తెలిపారు. డీలర్ వద్ద విత్తనాలు కొనుగోలుచేసినరైతులుఅక్కడేనమోదు చేయించుకోవాలని, సొంత విత్తనాలతో లేదా పరిశోధనా కేంద్రం నుంచి పొందిన విత్తనాలతో సాగు చేస్తున్న వారు సంబంధిత ఏఈఓ వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదుకు సెప్టెంబర్ 10 చివరి తేదీ అని, గడువులోగా నమోదు చేసుకోకపోతే బోనస్ పొందడంలో ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందన్నారు.డిజిటల్ క్రాప్ సర్వేకు సహకరించాలివానాకాలం--2026లో చేపడుతున్న డిజిటల్ క్రాప్ సర్వే (డీసీఎస్)లో రైతులు పూర్తి సహకారం అందించాలని వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం ఉండ్రుగొండ గ్రామంలో డీసీఎస్ వాలంటీర్ పంట నమోదు విధానాన్ని పరిశీలించారు. డీసీఎస్‌లో భాగంగా రైతుల పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సాగులో ఉన్న పంటను ధ్రువీకరించి జియో-ట్యాగ్ ఫొటోలతో వివరాలను నమోదు చేస్తారని తెలిపారు.పంట వివరాలు తప్పుగా లేదా అసంపూర్ణంగా నమోదు కాకుండా రైతులు సర్వేయర్లకు సహకరించాలని సూచించారు.డీసీఎస్/క్రాప్ బుకింగ్ వివరాలు ఎంఎస్‌పీ కింద పంటల కొనుగోళ్లకు కీలక ఆధారంగా ఉంటాయని తెలిపారు.పంట వివరాలు నమోదు కాకపోయినా, తప్పుగా నమోదైనా వెంటనే సంబంధిత ఏఈఓను సంప్రదించాలని సూచించారు. డిజిటల్ క్రాప్ సర్వేను సెప్టెంబర్ 30లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించిందని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ డి. మానస, వాలంటీర్లు నరసింహారావు, ఉప్పలయ్య పాల్గొన్నారు.



# ఎస్ ఐఆర్‌లో అనామలీస్

**నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు అందించి పకడ్బందీగా విచారణ చేపట్టాలి**

**: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి.**

**ప్రతి ఓటరుకు నోటీసు అందేలా చర్యలు తీసుకోవాలి.**

**విచారణ ప్రక్రియను పారదర్శకంగా,నిబంధనల ప్రకారం నిర్వహించాలి.**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి.**

**ములుగు జిల్లా సెప్టెంబర్07(మీడియా టుడే)**

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో అనామలీస్, నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు అందించి, వారితో పకడ్బందీగా విచారణ నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసుల జారీ, పంపిణీ, విచారణ ప్రక్రియపై జిల్లాల వారీగా సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అనామలీస్, నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు పంపిణీ చేయాలని సూచించారు. నోటీసులు అందించిన అనంతరం సంబంధిత ఓటర్లకు విచారణకు పూర్తి అవకాశం కల్పించి, వారి వివరాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.విచారణ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, ప్రతి కేసుకు సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. నిర్ణీత గడువులోగా నోటీసుల పంపిణీ, విచారణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి పై జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ జిల్లాలో అసమానతలు ఉన్న, మ్యాపింగ్ కాని ఓటర్లకు సంబంధించి 41,900 నోటీసులు సిద్ధం చేయగా, ఇప్పటివరకు 24,394 నోటీసులను జారీ చేసి సంబంధిత వివరాలను యాప్‌లో నవీకరించినట్లు తెలిపారు.నోటీసులపై విచారణ ప్రక్రియను పూర్తి చేసి, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భారత ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ వీడియో సమావేశంలో ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీఓ కృష్ణవేణి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎండీ సలీం, ఎన్నికల విభాగం నాయబ్ తహసీల్దార్ ఎం. నితీష్,సంబధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# శాంతియుత వాతావరణంలో వినాయక ఉత్సవాలు నిర్వహించాలి




**మంచాల, సెప్టెంబర్ 07 (మీడియా టుడే):**
రాబోయే వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో మంచాల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గణేష్ మండపాల నిర్వాహకులు, గ్రామ సర్పంచులు, ముఖ్య నాయకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీఐ మధు సూచనలు చేశారు.మండపాలు, నిమజ్జన ఊరేగింపుల్లో డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండపాల వద్ద అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నాణ్యమైన విద్యుత్ వైరింగ్ ఉపయోగించాలని సూచించారు. ఊరేగింపుల సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు పోలీసులకు సహకరించి పండుగను ప్రశాంతంగా నిర్వహించాలని సీఐ మధు కోరారు.

# ప్రజావాణికి మూడు ఫిర్యాదులు

**యాచారం (మీడియా టుడే ) సెప్టెంబర్ 07 న్యూస్:**




యాచారం మండల కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం మూడు ఫిర్యాదులు వచ్చినట్లు ఎంపీడీవో రాధా రాణి తెలిపారు. మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి ఫిర్యాదులను అందజేశారు.ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు పంపించి సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో రాధా రాణి, ఎమ్మార్వో అయ్యప్ప తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

# ఏటూరునాగారం ట్రైబల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌లో దారుణ పరిస్థితులు

**నీటి సౌకర్యం లేక విద్యార్థినుల అవస్థలు**

**మూడో అంతస్తు వరకు బకెట్లతో నీరు మోస్తున్నామని ఆవేదన**

**ప్రశ్నిస్తే వార్డెన్ వేధింపులు చేస్తున్నారని విద్యార్థినుల ఆరోపణ**

**మీడియా టుడే**




మీడియాతో మాట్లాడకుండా విద్యార్థినులను గదిలో బంధించారంటూ ఆరోపణలు

ములుగు జిల్లా, ఏటూరు నాగారం: ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌లో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వెలువడ్డాయి. హాస్టల్‌లో సరైన నీటి సౌకర్యం లేకపోవడంతో విద్యార్థినులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.హాస్టల్‌లోని బాత్రూంలు, మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నాయని, కనీస వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని విద్యార్థినులు ఆరోపించారు. నీటి సమస్య కారణంగా మూడో అంతస్తు వరకు బకెట్లలో నీటిని మోసుకెళ్లాల్సి వస్తోందని వారు తెలిపారు.తమ సమస్యలను వార్డెన్ దృష్టికి తీసుకెళ్తే తమను బూతులు తిడుతూ వేధింపులకు గురిచేస్తున్నారని కొందరు విద్యార్థినులు ఆరోపించారు. సమస్యలపై ప్రశ్నిస్తే తమపై దాడి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కూడా వారు వాపోయారు.తీవ్ర ఆవేదనకు గురైన విద్యార్థినులు హాస్టల్ నుంచి బయటకు వచ్చి రోడ్డెక్కి తమ సమస్యలను మీడియా ముందు వెల్లడించారు. కొందరు విద్యార్థినులు కంటతడి పెట్టి బోరున విలపిస్తూ తమకు న్యాయం చేయాలని కోరారు.అయితే విద్యార్థినులు మీడియాతో మాట్లాడకుండా కొందరు ఉపాధ్యాయులు అడ్డుకున్నారని, వారిని గదిలోకి పంపి మీడియాతో మాట్లాడకుండా నిరోధించారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ట్రైబల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్ విద్యార్థినులు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొనడం దురదృష్టకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి హాస్టల్‌లో నీటి సమస్యను పరిష్కరించాలని, బాత్రూంలు, మరుగుదొడ్లను మరమ్మతులు చేయించాలని, విద్యార్థినుల ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# తిమ్మాపూర్‌లో ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మ దహనం

**మీడియా టుడే న్యూస్ మానకొండూర్ నియోజకవర్గం సెప్టెంబర్ 07.**



తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖఆధ్వర్యంలో బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేత కేసీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మలను దహనం చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్ మాట్లాడుతూ రాజ్యాంగపరమైన స్పీకర్ పదవిలో ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్ పరుషపదజాలంతో ధూషించడం ఆక్షేపణీయన్నారు. స్పీకర్ కు భేషరతుగా ఎమ్మెల్సీ మధు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దళితులంటేనే గిట్టని కేసీఆర్, మధు లాంటి వారి అహంకారాన్ని తగ్గించాలంటే శిక్ష తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దావు సంపత్ రెడ్డి, నుస్తులాపూర్, పోరండ్ల ప్యాక్స్ చైర్మన్లు మోరపల్లి రమణారెడ్డి,గోపు మల్లారెడ్డి,పార్టీ నాయకులు గంకిడి లక్ష్మారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, బుదారపు శ్రీనివాస్, కొండలరావు, కొత్త తిరుపతిరెడ్డి, పోలు రాము, రమేష్, తమ్మనవేణి రమేశ్, పొన్నాల సంపత్, రెడ్డిగాని రాజు, మంచాల అంజయ్య, సంపత్ రెడ్డి, శ్రీనివాస్, పోతుగంటి శ్రీనివాస్, రజాక్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పై సమగ్ర విచారణ జరపాలంటూ కరపత్రాల విడుదల..!

**పెద్ది ఎవరివల్ల చనిపోయారనేది బిఆర్ఎస్ అగ్ర నాయకత్వానికి తెలుసంటూ కరపత్రాల్లో వెల్లడి**

**కరపత్రాల ముద్రణ వెనుక ఎవరి హస్తం ఉందో.- పోలీసుల సమగ్ర విచారణలో తెలియాల్సి ఉంది**



**వరంగల్, సెప్టెంబర్ 7 (మీడియా టుడే):**
తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మృతిని అటు ఉద్యమకారులు, ఇటు పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. పెద్ది మృతి చెంది రెండు నెలలు కావస్తున్నా ఆయన అకాల మృతి పై అనేక అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. ఎంతో క్రమశిక్షణ జీవన విధానం కలిగిన పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మృతి వెనుక ఎవరి హస్తమైన ఉందా అనే అనుమానం ఆయన అభిమానుల్లో వెళ్ళువెత్తుతున్నాయి. తాజాగా కొన్ని పెద్ది ఫోటోలతో పాటు రెండు పేజీల కరపత్రాలను నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని మాదన్నపేట చెరువు కట్టపై గుర్తు తెలియని వ్యక్తులు వదిలేసిన విషయం దావనంల వ్యాపించింది. పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి సహజంగా లేదని, దీని వెనకాల ఎవరి పాత్ర ఉందో వెలికి తీయాలని ఆ కరపత్రాల్లో పోలీసు అధికారులను కోరుతున్నారు.

**కరపత్రాల వెనుక ఉన్నది ఎవరు..?**

పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి సహజమైనది కాదని దీని వెనుక బలమైన, అత్యంత సన్నితమైన వ్యక్తి పాత్ర ఉందంటూ నిజాలు వెలికి తీయాలంటూ కరపత్రాలతో పాటు కొన్ని పెద్ది చిత్రాలను మాదన్నపేట కట్టపై గుర్తు తెలియని వ్యక్తులు వదిలివేసిన సంఘటన కలకలం సృష్టిస్తుంది. ఈ కరపత్రాలు అధికార పార్టీ నాయకులు ఉన్నారా, లేదంటే సొంత పార్టీలోనే అవిశ్వాస నాయకుల పాత్ర ఉందా అనే విషయాలు పోలీసుల సమగ్ర విచారణలో తేలనున్నది. లేదంటే ఉద్యమకారులు తమ సహజర ఉద్యమకారుడు మార్గదర్శి పెద్ది మృతుని తట్టుకోలేక, అతని అంతరింగీకంగా జరిగిన విషయాలు తెలిసిన ఉద్యమకారులు ఎవరైనా ఈ కరపత్రాలను వేసి ఉంటారా అనేదానిపై కూడా ప్రజల్లో చర్చ కొనసాగుతున్నది.

**పోలీసులకు తలనొప్పిగా మారిన పెద్ది మరణం**

విగ్రహాల పంచాయతీ ముగుస్తుందనుకొనే లోపే పెద్ది మృతి అనుమానాస్పదం అంటూ కరపత్రాల లభ్యంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చినట్లుగా పోలీసులు తలలు పట్టుకున్నారు. ఈ కరపత్రాల సంఘటన నియోజకవర్గం లో శాంతి భద్రత సమస్యగా మారనున్నట్లుగా తెలుస్తుంది. ఈ విషయంపై పోలీసులు సంపాదించడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

# హెచ్ సిఏ అండర్-19 మహిళల రాష్ట్రస్థాయి క్రికెట్ లీగ్‌కు

# నాగార్జునపు సింధుజ ఎంపిక -గ్రామీణ ప్రతిభకు పట్టం

**కోదాడ, సెప్టెంబర్ 07 (మీడియా టుడే)-:**
హెచ్ సిఏ ఉమెన్ లీగ్ అండర్-19 ఎఫ్ జట్టు పగ్గాలు సింధుజను వరించిందని అన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సిఏ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఉమెన్స్ అండర్-19 క్రికెట్ లీగ్ పోటీలకు కోదాడ క్రికెట్ అకాడమీకి చెందిన ప్రతిభావంతమైన క్రీడాకారిణి నాగార్జునపు సింధుజ ఎంపికయ్యారు. అంతేకాకుండా ఆమెను హెచ్ సిఏ ఉమెన్స్ అండర్-19 ఎఫ్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక చేయడం విశేషం.ఈ రాష్ట్రస్థాయి లీగ్ మ్యాచ్‌లు సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు హైదరాబాద్ వేదికగా నిర్వహించనున్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన క్రీడాకారిణి రాష్ట్రస్థాయి పోటీల్లో జట్టుకు నాయకత్వం వహించే స్థాయికి ఎదగడం పట్ల కోదాడ క్రికెట్ అకాడమీ సభ్యులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కోదాడ క్రికెట్ అకాడమీ కోచ్ షేక్ సిద్ధిఖ్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సహకారం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తున్నారని తెలిపారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ అందిస్తున్న ప్రోత్సాహం, సహకారం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ మరింత విస్తరిస్తోందని, ప్రతిభ కలిగిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయిలో మంచి అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. నల్గొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ సయ్యద్ అమీన్‌ఉద్దీన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారికి అవకాశాలు కల్పించడంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని కోచ్ సిద్ధిఖ్ అన్నారు. నాగార్జునపు సింధుజ ప్రస్తుతం ఇంటర్ ప్రథమ సంవత్సరంసుగుణకళాశాలలోవిద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. చదువుతో పాటు క్రికెట్‌లోనూ రాణిస్తూ హెచ్ సిఏ అండర్-19 ఎఫ్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక కావడం ఆమె ప్రతిభకు నిదర్శనమని కోచ్ షేక్ సిద్ధిఖ్ తెలిపారు. సింధుజ ఎంపిక పట్ల కోదాడ క్రికెట్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు సలీం షరీఫ్, అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సురేష్, డాక్టర్ నందకిషోర్, ట్రెజరర్ ఖాజామియా, సతీష్,



బడుగుల సైదులు, హమీద్, సురేష్, శంకర్, బుల్లయ్య, శ్రీకాంత్, శ్రీను, బాల్ రాజు తదితరులు హర్షం వ్యక్తం చేసి, సింధుజకు అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ఆమె అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కోదాడకు, నల్గొండ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి



**మీడియా టుడే( మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 07)**
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మరింత పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తమ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఇతర శాఖలకు సంబంధించిన వాటిని సంబంధిత అధికారులకు పంపించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, హౌసింగ్ పీడీ పురుషోత్తం, డీఆర్వో నాగలక్ష్మి, న్యాయ సేవ సంస్థ ప్రతినిధి ఆనంద్ కుమార్‌తో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణికి వచ్చే అర్జీదారులు తమ దరఖాస్తులను స్పష్టమైన అక్షరాలతో రాసి, పేరు, చిరునామా, ఫోన్ నంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని సూచించారు. సమస్యకు సంబంధించిన ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టాదార్ పాస్‌బుక్ తదితర అవసరమైన ధృవీకరణ పత్రాల నకళ్లను అర్జీకి జత చేయాలని తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10:30 గంటలలోపు పేరు నమోదు చేసుకుని టోకెన్ ప్రాతిపదికన అధికారులను కలవాలని సూచించారు.ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు పాత దరఖాస్తు లేదా ఐడీ నంబర్‌ను కొత్త అర్జీతో పాటు సమర్పించాలని తెలిపారు. ప్రజావాణికి వచ్చే అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని, సమస్య తీవ్రతను బట్టి అధికారులు క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. దరఖాస్తుపై తీసుకున్న చర్యలను లేదా తిరస్కరణకుగలారణాలనుఅర్జీదారులకు లిఖితపూర్వకంగా లేదా ఎస్ఎంఎస్ ద్వారా తెలియజే యాలని సూచించారు.ప్రజావాణికి సంబంధించిన అర్జీల స్థితిని ప్రజావాణి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి శాఖల ముఖ్య అధికారులు ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ప్రజావాణికి తప్పనిసరిగా హాజరుకావాలని, అత్యవసర పరిస్థితులు మినహా ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరు కాకూడదని స్పష్టం చేశారు.

**144 దరఖాస్తులు స్వీకరణ**

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 144 దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు. వాటిని సంబంధిత శాఖలకు వెంటనే పంపించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అంతకుముందు నారాయణపురం గ్రామానికి చెందిన దారావత్ రవి నాయక్, యమునా సర్పంచ్, కైక, వెంకట్ రెడ్డి, సుమన్, శ్రీలతలకుపట్టాదార్ పాస్‌బుక్కులను కలెక్టర్ అందజేశారు.

**మట్టి గణపతుల వినియోగంపై అవగాహన**

వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతులను వినియోగించాలని ప్రజలకు అవగాహన కల్పించే పోస్టర్‌ను కాలుష్య నియంత్రణ మండలిఆధ్వర్యంలోకలెక్టర్ఆవిష్కరించారు.పర్యావరణానికి హాని కలిగించే పదార్థాలకు బదులుగా మట్టి గణపతులను వినియోగించాలనిప్రజలకుసూచించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, వివిధ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల దగా పాలనపై బీఆర్ఎస్ భగ్గుమంది

**ఏటూరునాగారంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

**మీడియా టుడేఏటూరునాగారం:**
ఎన్నికల సమయంలో ప్రజలకు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వెయ్యి రోజులు పూర్తవుతున్నా వాటిని అమలు చేయకుండా తీవ్రంగా మోసం చేసిందని ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లిక్రాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆగ్రహం వ్యక్తం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ దిగజారుడు పాలనకు నిరసనగా ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లిశ్రీ కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో ఏటూరునాగారంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల దగా పాలనకు నిరసనగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ... శాసనసభలో ప్రజా సమస్యలపై, కాంగ్రెస్ వైఫల్యాలపై నిలదీసేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలతో పాటు ప్రజాప్రతినిధులను, ఎమ్మెల్యేలను పోలీసులు అక్రమంగా అసెంబ్లీకి పోకుండా అడ్డుకుని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం తమ వైఫల్యాలు బయటపడతాయనే భయంతోనే ప్రతిపక్ష నాయకులను అసెంబ్లీలోకి రాకుండా అడ్డుకుంటోందని ఆరోపించారు. ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుతం వాటి అమలును పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు చేసి, ఇప్పటికైనా ప్రజలకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుని ఎన్నికల హామీల అమలుపై స్పష్టమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ తుమ్మ మల్లారెడ్డి, ,రాజా చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, కాకులమర్రి ప్రదీప్ రావు గారజిల్లా నాయకులు పోరిక గోవింద నాయక్, తాటి కృష్ణయ్య, భూక్య జంపన్న, ఎండి వలీ బాబా, తాడూరి రఘు, సర్పిడి రామ్ నర్సయ్య, కర్ర రవీందర్, సయ్యద్ సర్దార్ పాషా, బుల్లెట్ ఓదెలు, తాడువాయి మాజీ అధ్యక్షులు దండుగల మల్లయ్య,కుమ్మరి చంద్రబాబు కుమ్మరి కాటాపురం సర్పంచ్ మోహన్ గారు,చంద్రబాబు, మాదరి చంద్రమౌళి,ఎక్స్ ఎంపీపీ తురం పద్మ, బడిక రమేష్, చిట్టి మల్ల సమ్మయ్య, తాడ్వాయి సర్పంచ్ శిరీష,జాడి బోజారావు,ఉప సర్పంచ్ పర్వతల ఎల్లయ్య, యలవర్తి శ్రీనివాస్,దొడ్డ కృష్ణ, కావిరి చిన్నికృష్ణ, వావిలాల పోశయ్య,




వావిలాల ముత్తయ్య, వావిలాల రాంబాబు, కటుకూరి రాఖి, యశ్వంతు, మెరుగు వెంకటేశ్వర్లు, పాలకుర్తి శ్రీనివాస్, చంద లక్ష్మీనారాయణ, వావిలాల కిషోర్, బట్టు రమేష్, ప్రజా ప్రతినిధులు కొండాయి చిన్ని, గంప కిరణ్, ఏంపెల్లి రాజు,పెద్ద బోయిన బాలకృష్ణ, బట్టు గోపి, ఎస్.కె బాబా, తాడ్వాయి ఉపసర్పంచ్ నవీన్, మాదరి రాంబాబు, తాళ్ల పెల్లి మోహన్, కమలమ్మ,సంగం లక్ష్మి, బండి లక్ష్మి, మహేశ్వరి, భానుమతి, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దెత్తున నినాదాలు చేశారు.

# స్పీకర్‌కు ఎమ్మెల్సీ మధు బేషరతుగా క్షమాపణ చెప్పాలి



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 07 :**
తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగ ఎమ్మెల్సీ తాతా మధు, కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు.అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల రంగు టీ షర్టు, వాటిపై అసభ్యకరంగా రాసి ఉండటం వల్లలో పోలీసులు వారిని అసెంబ్లీలోకి వెళ్లకుండా గేటు వద్ద అటకాయించారని, ఈ క్రమంలో పోలీసులను, స్పీకర్ ను ఎమ్మెల్సీ మధు ధూషణలకు దిగారని, అతడి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వెంటనే స్పీకర్ కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఎస్ఏ చైర్మన్ ఒగ్గు దామోదర్, , మాజీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, పార్టీ నాయకులు జెట్టి రమేష్, బైరా సంతోష్, గుర్రాల బాల్ నరసింహారెడ్డి, గాజ శ్రీనివాస్, తిరుపతి, గండికోట సురేష్, జెల్ల ప్రభాకర్,, మాజీ సర్పంచ్ రావుల నరసయ్య,ఉప సర్పంచ్ మచ్చ కుమార్ , వార్డు సభ్యులు ఎలిగే సతీష్, బొనగం రమేష్, కుంట శ్రీనివాస్ యూత్ అధ్యక్షులు కర్రావుల సందీప్, బోనగిరి శ్రీనివాస్, శ్రీహరి, కుసుంబ శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ కుంట హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల విఫల పాలనపై ప్రజావాణిలో బి ఆర్ఎస్ వినతి

**జనగామ జిల్లా కొడకండ్లమీడియాటుడే , సెప్టెంబర్ 7:**





కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, వెయ్యి రోజుల విఫల పాలనపై కొడకండ్ల మండల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు సోమవారం రోజు మండల ప్రజావాణిలో ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

# ఫిర్యాదు వస్తే పరిష్కారం తక్షణమే

**- బాధితులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం: ఎస్పీ జానకి షర్మిల**




**నిర్మల్ సెప్టెంబరు 7 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి చట్టపరంగా సత్వర పరిష్కారం చూపడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల అన్నారు. సోమవారం నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల ఫిర్యాదులు, వినతులను ఎస్పీ స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు.సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలపై వెంటనే స్పందించాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును చట్టపరంగా పరిశీలించి, బాధితులకు సకాలంలో న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఫిర్యాదుల పరిష్కారంపై నిరంతర పర్యవేక్షణప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, వాటి పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తూ.. సమస్యల పరిష్కారంలో ఎలాంటి అనవసర జాప్యానికి తావివ్వకూడదని సూచించారు.పోలీసు స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని చట్టపరమైన పరిష్కారం చూపాలని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడంతో పాటు, బాధితులకు అండగా నిలవడమే పోలీసుశాఖ ప్రధాన బాధ్యత అన్నారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీసు శాఖ దృష్టికి తీసుకురావడం ద్వారా వాటిపై వేగంగా స్పందించి పరిష్కారం చూపేందుకు అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు. బాధితులకు సత్వర న్యాయం అందించడంతో పాటు, పోలీసు శాఖపై ప్రజల్లో నమ్మకం, భరోసా మరింత పెరిగేలా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలందించడమే లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు.

# ముంబై అంధేరీలో ఘనంగా గంగపుత్రుల బోనాల పండుగ

**మహారాష్ట్ర)**
ముంబై గావ్ దేవి గంగపుత్ర బెస్త సంఘం- అంధేరీ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం పశ్చిమ అంధేరీ డోంగరి ప్రాంతంలో గల పురాతన ఎల్లమ్మ దేవి గుట్ట చుట్టూ మహిళలు నెత్తిపై బోనాలు ధరించి ముందుకు సాగారు. పురుషులు, పిల్లలు, స్త్రీలు డప్పులతో క్రమశిక్షణలో ఊరేగింపు సాగింది. తమ ప్రియతమా గావ్ దేవికి /ఎల్లమ్మ దేవికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ప్రాంతంలో గత కొన్నేళ్ళ నుంచి తెలంగాణ నుంచి మరిముఖ్యంగా నల్గొండ, యాదాద్రి, వరంగల్, యాదగిరి తదితర జిల్లాల నుంచి వచ్చి బస చేసిన వారు ఉండడం విశేషం. అయితే ఈ బోనాల పరంపర గత 65ఏళ్ల నుంచి తన తండ్రి తదుపరి తాను కొనసాగిస్తున్నామని ముంబై గావ్ దేవి గంగపుత్ర బెస్త సంఘం- అంధేరీ అధ్యక్షులు మంగిలిపెల్లి శ్రీనివాస్ గంగపుత్ర తెల్పారు. ఈ వైభవశాలి పండుగలో సుక్కల వీరయ్య, ఇటికెల నాగయ్య, సంజేయు బాలగోని, బెరగల నర్సయ్య, మహిళ మండలి నాయకురాలు మంగిలిపెల్లి రేణుకదేవి, అంబటి నాగమ్మ, పూస బాలమణి, కడారి కౌరమ్మ, అంబటి లక్ష్మమ్మ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# గణేష్ ఉత్సవాలకు పోలీసుల కట్టుదిట్టమైన భద్రత

**- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**

**- మండపాల నిర్వాహకులతో సమన్వయంతో పోలీసుల భద్రతా చర్యలు**


**- నిమజ్జనం, ఊరేగింపు మార్గాల్లో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక.**





**నిర్మల్, సెప్టెంబరు 7 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
వినాయక చవితి, గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్మల్ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా చర్యలకు సిద్ధమవుతోంది. గణేష్ మండపాలు, ఊరేగింపులు, విగ్రహాల నిమజ్జనం సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల పోలీస్ అధికారులను ఆదేశించారు. నిర్మల్ ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఐఏఎస్, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపైసమన్వయసమావేశం ర్వహించారు.గణేష్ మండపాల వద్ద భద్రతా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఎస్పీ సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి అక్కడ అదనపు భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మండపం నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో పోలీసులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఉత్సవాల నిర్వహణలో తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు.ఉత్సవాల సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు సహా భక్తులందరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గణేష్ విగ్రహాల ఊరేగింపు, నిమజ్జనం జరిగే మార్గాలను ముందుగానే పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎస్పీ తెలిపారు. నిమజ్జనం రోజున భారీగా వాహనాలు, ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు. ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, నిమజ్జన ప్రదేశాల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.గణేష్ ఊరేగింపుల సందర్భంగా డీజేలు, అధిక శబ్దం, రెచ్చగొట్టే నినాదాలు, ఇతరులను ఇబ్బందులకు గురిచేసే చర్యలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్పీ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉత్సవాల పేరుతో ఎలాంటి గొడవలు, వివాదాలు చోటుచేసుకోకుండా పోలీసులుఅప్రమత్తంగాఉండాలని ాచించారు. ఊరేగింపుల్లో మద్యం సేవించి పాల్గొనే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ తెలిపారు. ఇలాంటి చర్యల వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉన్నందున ముందస్తుగా నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచడంతో పాటు, గతంలో వివాదాలకు కారణమైన వ్యక్తులను గుర్తించి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారుఉత్సవాల సందర్భంగా ఎవరైనా కావాలనే శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే ఉపేక్షించేది లేదని ఎస్పీ స్పష్టం చేశారు. సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులను ముందుగానే గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదే సమయంలో సామరస్యపూర్వక వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా ప్రజలు, యువత, గణేష్ ఉత్సవ కమిటీలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా నిబంధనలుపాటించాలి. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలి" అని ఎస్పీ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డీఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, డీఎస్పీ శ్రీనివాస్, శాంతి కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు, సీఐలు, ఎస్ఐలు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు...

# ప్రభుత్వ భూములను కాపాడండి



**మర్కుక్, సెప్టెంబర్ 7 ,మీడియా టుడే**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం కర్కపట్ల గ్రామపంచాయతీ పరిధిలో గ్రామానికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూములు, ప్రభుత్వ స్థలాలు మరియు ఇతర ప్రభుత్వ ఆస్తులపై కొంతమంది అక్రమంగా ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు స్థానికంగా సమాచారం ఉంది. ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రజావాణిలో స్థానిక అధికారులకు పాలే మహేందర్ కొంతమంది గ్రామస్తులతో కలిసి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను ఆక్రమించి వాటిని వెంచర్లలో రోడ్లుగా వినియోగించడం, అలాగే ప్రభుత్వ భూములకు ఆనుకొని ఉన్న భూములను వెంచర్లుగా అభివృద్ధి చేసి, అందులో ప్రభుత్వ భూములను కూడా కలిపి ప్లాట్లుగా చూపిస్తూ వినియోగదారులకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ విధంగా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైతే భవిష్యత్తులో ప్రభుత్వ ఆస్తులు కోల్పోవడంతో పాటు, ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలు కూడా న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది.కావున కర్కపట్ల గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని ప్రభుత్వ భూములను, గ్రామానికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాలను సమగ్రంగా సర్వే చేయించి, సంబంధిత రెవెన్యూ రికార్డులతో పరిశీలించి, భూముల హద్దులను స్పష్టంగా గుర్తించి ఫౌండేషన్ పికెట్లు ఏర్పాటు చేయవలసిందిగా మనవి.అదేవిధంగా ఇప్పటికే ప్రభుత్వ భూములను ఆక్రమించి ఉంటే వాటిని గుర్తించి, సంబంధిత వ్యక్తులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాము.అలాగే వెంచర్లలోని రోడ్లు, ఓపెన్ స్థలాలు మరియు ఇతర ప్రాంతాల్లో ప్రభుత్వ భూమి కలిసిపోయిందా లేదా అనే విషయాన్ని కూడా రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైతే సంబంధిత వెంచర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.ప్రభుత్వ భూముల పరిరక్షణ మరియు గ్రామ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ విషయంపై తక్షణమే విచారణ చేపట్టి, సర్వే నిర్వహించి, అక్రమ ఆక్రమణలను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని మనవి .

# సెప్టెంబర్ 19న కోదాడ మెగా జాబ్ మేళా

**నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు నిరంతర కృషి అవసరం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**కోదాడ,సెప్టెంబర్ 7: (మీడియా టుడే)–:**
నిరుద్యోగం నేడు మన సమాజం ఎదుర్కొంటున్న అత్యంత తీవ్రమైన సమస్యల్లో ఒకటని రాష్ట్ర నీటిపారుదల, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. విద్యావంతులైన యువతకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రైవేట్ సంస్థలు, నైపుణ్యాభివృద్ధి సంస్థల సమష్టి బాధ్యత అని పేర్కొన్నారు.నిరుద్యోగ సమస్య ఒక్కరోజులో లేదా ఒక్క జాబ్ మేళాతో పూర్తిగా పరిష్కారం కాదని మంత్రి స్పష్టం చేశారు. యువత విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిరంతర, ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతను నియామక సంస్థలతో నేరుగా అనుసంధానం చేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు.తన 32 ఏళ్ల ప్రజాజీవితంలో ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా, టీపీసీసీ అధ్యక్షుడిగా సాధ్యమైనంతమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేశానని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రయత్నాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా కొనసాగిస్తామని చెప్పారు.సెప్టెంబర్ 19వ తేదీ శనివారం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కోదాడ పట్టణంలోని సి.సి. రెడ్డి కాన్వెంట్ స్కూల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సహకారంతో ఈ కార్యక్రమం జరుగుతుందని, అవసరమైన ఆర్థిక సహాయాన్ని సింగరేణి సంస్థ సీఎస్ఆర్ నిధుల ద్వారా అందిస్తుందని తెలిపారు. 2025 అక్టోబర్‌లో నిర్వహించిన హుజూర్‌నగర్ మెగా జాబ్ మేళాకు దాదాపు 40 వేల మంది నమోదు చేసుకోగా, 20,463 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని గుర్తుచేశారు. వారిలో 2,041 మంది ఉద్యోగాలకు ఎంపిక కాగా, మరో 1,533 మంది తదుపరి నియామకాల కోసం షార్ట్‌లిస్ట్ అయ్యారని తెలిపారు. మొత్తం 3,574 మంది యువతకు ప్రత్యక్షంగా లేదా భవిష్యత్తులో ఉపాధి పొందే అవకాశం లభించిందన్నారు.కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి కన్వీనర్‌గా జాబ్ మేళా నిర్వహణ కమిటీని ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. నల్గొండ ఎంపీ శ్రీ కె. రఘువీర్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే శ్రీ మందుల సామేల్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నందలాల్ పవార్, ఐఏఎస్, జిల్లా ఎస్పీ శ్రీ నరసింహ, ఐపీఎస్, కోదాడ ఆర్డీఓ శ్రీ సూర్యనారాయణ, కోదాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్ శ్రీమతి ఎర్నేని కుసుమ, వైస్ ఛైర్‌పర్సన్ శ్రీమతి మల్లేశ్వరి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ కోటేశ్వరరావుతోపాటు పరిశ్రమల శాఖ, సింగరేణి సంస్థ ప్రతినిధులు కమిటీలో సభ్యులుగా ఉంటారని తెలిపారు.అభ్యర్థుల నమోదు, కంపెనీల భాగస్వామ్యం, ప్రచారం, ఇంటర్వ్యూ సదుపాయాలు, రవాణా, భద్రత, ఆహారం, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర ఏర్పాట్లను



కమిటీ సమన్వయం చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమ తేదీ సమీపించే నాటికి మరికొందరు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతర ప్రముఖులను నిర్వహణ కమిటీలో చేర్చనున్నట్లు తెలిపారు. నిర్వహణ కమిటీ తొలి సమావేశం సెప్టెంబర్ 10న సాయంత్రం 5 గంటలకు సచివాలయంలో జరుగుతుందని వెల్లడించారు.

మీడియా టుడే

మంగళవారం, సెప్టెంబర్ 8, 2026

# వారాహి భక్తితో ఆధ్యాత్మిక చైతన్యానికి అనుపమ మాత విశేష కృషి

**వారాహి నవరాత్రులు, ధ్యానం--పూజలు--యజ్ఞాల ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మికతకు చేరువ**

**ఆలయాల అభివృద్ధి, గోసంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం**

**ఆర్.కె. కళా సాంస్కృతిక ఫౌండేషన్ గురు పూజలో ఘన సన్మానం**




**హైదరాబాద్ సెప్టెంబర్ 07 (మీడియా టుడే):**
అమ్మ వారాహి అనుగ్రహంతో గత కొన్ని సంవత్సరాలుగా వారాహి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, ధ్యానం, పూజలు, యజ్ఞాల ద్వారా ప్రజలను ఆధ్యాత్మికతకు చేరువ చేస్తున్న దేవ పూజ్యులు అనుపమ మాత సేవలను గుర్తిస్తూ ఆర్.కె. కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఘనంగా సన్మానించింది.ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణతో పాటు ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తూ, గోవుల సంరక్షణకు తనవంతు సేవలను అందిస్తూ అనుపమ మాత భిన్నమైన ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు సాగుతున్నారు. భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించేలా ఆమె నిర్వహిస్తున్న కార్యక్రమాలకు మంచి స్పందన లభిస్తోంది.ఆర్.కె. కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గురు పూజా కార్యక్రమంలో అనుపమ మాతను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె చేస్తున్న ఆధ్యాత్మిక, ధార్మిక సేవలను నిర్వాహకులు కొనియాడారు. సమాజంలో ఆధ్యాత్మిక విలువలు, సేవా భావన మరింత విస్తరించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం

## కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాని శివ

**నడిగూడెం సెప్టెంబర్ 07 (మీడియా టుడే-:)**



నడిగూడెం మండల కేంద్రంలో సోమవారం ఒక ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ కోదాడ నియోజకవర్గం నాయకులు కాసాని శివ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పాలన వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉత్తంకుమార్ రెడ్డి ఉత్తం పద్మావతి రెడ్డి తమదైన శైలిలో కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తున్నారని వేలకోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు బిల్డింగులు రోడ్లు ఈ ప్రాంత అభివృద్ధికి మణిహారంగా మారాయని ముఖ్యంగా ఉత్తంకుమార్ రెడ్డి తనకున్న విశేష అనుభవంతో ఈ ప్రాంతంలో ఉన్న రైతుల భూములు తడపడానికి నిర్మిస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు ముఖ్యంగా ఆర్ నైన్ దాదాపు 3000 ఎకరాల సాగులోకి తెస్తుందని ఎన్నో సంవత్సరాలుగా నీటి కోసం ఎదురు చూస్తున్న ఈకే పేట రామాపురం తెల్లబెల్లి గ్రామ ప్రజల పాలిట కల్పతరవూ గా మారబోతుందని తెలిపారు ఉత్తంకుమార్ రెడ్డి తన విశేష అనుభవం ఉపయోగించి చరిత్రలో నిలిచి పోయే అభివృద్ధి ఈ ప్రాంతంలో చేస్తున్నారని వారికి రుణపడి ఉంటామని అన్నారు

# మొక్కలే మానవాళి మనుగడకు ఆధారం

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత


**నాగరాజు,చెన్నా రావుపేట,మీడియా టుడే,సెప్టెంబర్ 07**



పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెన్నారావుపేటలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మానుపాటి పాపమ్మ మాట్లాడుతూ.. చెట్లను పెంచడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు.పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని,ప్రతి పౌరుడు మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ మానుపాటి పాపమ్మ,వేముల కిషోర్,పోలేపెల్లి రవి,అక్కెర ఉమాదేవి,కొక్కొండ రజిని, రావుల శ్రీనివాస్ రెడ్డి,దయనంపల్లి మంజుల,సునీల్, రాజశేఖర్ తదితర ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మిస్సింగ్ కేసులు నమోదు

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 7 :**



పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మిస్సింగ్ కేసులు నమోదయ్యాయి. ఇస్నాపూర్ పరిధిలోని పద్మారావు నగర్ కాలనీలో అప్పారావు కుటుంబం నివాసం ఉంటుంది. అప్పారావుకు కూతురు మీనా, కుమారుడు ధనుంజయ్ ఉన్నారు. ఎప్పటిలాగే కుటుంబ సభ్యులు డ్యూటీకి వెళ్లారు. తిరిగి రాత్రి 7:30 ప్రాంతంలో ఇంటికి వచ్చి చూడగా కూతురు మీనా (19) కనిపించలేదు. చుట్టుపక్కల వెతికిన, తెలిసిన వాళ్ళను దగ్గర వెతికిన జాడ కనిపించలేదు. సీసీ కెమెరా పరిశీలించగా సెప్టెంబర్ 5వ తేదీన సుమారు రెండున్నర గంటల ప్రాంతంలో మీనా సూట్ కేస్ తీసుకొని ఇంటి నుంచి వెళ్లిపోయినట్టు రికార్డు అయిందన్నారు. ఇంటి నుంచి వెళ్లిన సమయంలో గ్రీన్ డ్రెస్ వేసుకుందని చెప్పారు. ఈ మేరకు అప్పారావు కుమారుడు ధనుంజయ్ ఫిర్యాదు మేరకు, పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఇస్నాపూర్ కాకతీయ నగర్ కి చెందిన దినేష్ కుమార్ తన తమ్ముడు హరికృష్ణ (26)కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంట్లో తల్లి మందలించడంతో సెప్టెంబర్ 4 తేదీన ఎవరికి చెప్పా పెట్టకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయారని చెప్పారు. గ్రీన్ కలర్ టీ షర్టు, బ్లాక్ కలర్ జీన్స్ ప్యాంటు వేసుకున్నారని తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చిట్కుల పరిధిలో నివాసం ఉంటున్న నరసింహారెడ్డి కనిపించడం లేదని కుమారుడు నిరంజన్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాము మొదటి అంతస్తులో ఉండగా, తన తండ్రి నరసింహారెడ్డి గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్నారని తెలిపారు. ఆయనకు మతిస్థిమితం సరిగా లేదని చెప్పారు. సెప్టెంబర్ 5వ తేదీన ఇంటి నుంచి వెళ్లిన నరసింహారెడ్డి నలుపు రంగు లుంగి, తెల్ల బనియన్ మీద ఉన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో కేసులు దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో గ్రాండ్ పేరెంట్స్ డే

## పోషకాహార వారోత్సవం ఘనంగా నిర్వహణ




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 07 :**
కరీంనగర్ శ్రీ సరస్వతి శిశుమందిర్ హైస్కూల్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రాండ్ పేరెంట్స్ డే మరియు న్యూట్రిషన్ వీక్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో కుటుంబ విలువలు, పెద్దల పట్ల గౌరవం, ఆరోగ్యం మరియు పౌష్టికాహారం పట్ల అవగాహన పెంపొందించడమే కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.న్యూట్రిషన్ వీక్లో భాగంగా విద్యార్థులకు వివిధ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు డా. అనూష పౌష్టికాహారం ప్రాముఖ్యత, సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల గురించి వివరించారు.అదేవిధంగా గ్రాండ్ పేరెంట్స్ డే సందర్భంగా విద్యార్థుల తాత, నానమ్మ, అమ్మమ్మలను పాఠశాలకు ఆహ్వానించి, వారి గ్రాండ్ చిల్డ్రన్తో పాదసేవ చేయించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో తాతయ్య, నానమ్మల పట్ల ప్రేమ, గౌరవం మరియు కృతజ్ఞతా భావాలను పెంపొందించే ప్రయత్నం చేశారు. లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు ఎర్రమరాజు సింగమ రాజు గ్రాండ్ పేరెంట్స్ కుటుంబంలో పోషించే కీలక పాత్ర, వారి అనుభవం, ఆప్యాయత మరియు మార్గదర్శకత్వం గురించి విద్యార్థులకు వివరించారు. గ్రాండ్ పేరెంట్స్ ప్రాముఖ్యతపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తరగతుల వారీగా ప్రథమ, ద్వితీయ బహుమతులను విజేతలకు అందజేశారు.ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ వివరించారు. పిల్లల వ్యక్తిత్వ వికాసంలో తాతయ్యలు, నానమ్మలు, అమ్మమ్మలు అందించే ప్రేమ, అనుభవం, సంస్కారం ఎంతో విలువైనవని, అలాగే విద్యార్థుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 38వ వార్డు కార్పొరేటర్ దేవసాని సరస్వతీ సత్యం, 36వ వార్డు కార్పొరేటర్ కోడూరి చంద్ర (టింకు అన్న) హాజరయ్యారు.అతిథులుగా పాఠశాల సెక్రటరీ ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సభ్యులు తణుకు మహేష్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మ్యాడమ్ శివకాంత్ (సాగర్ కలర్ లాబ్), బట్టు వినోద్, మెతుకు కృష్ణ చైతన్య, అయిత సూరజ్, ఆచార్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కుటుంబ పెద్దల పట్ల గౌరవం, ఆరోగ్యకరమైన జీవనశైలి, పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతనువిద్యార్థులకు తెలియజేసేలా ఈ కార్యక్రమాలు ఆద్యంతం ఉత్సాహంగా కొనసాగాయి.

# కుల సంఘం భూమిని తిరిగి కుల సంఘానికే అప్పగించాలి

**అన్యాయంగా పట్టా చేసుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి**


**ప్రజావాణిలో ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన గుబ్బడి ముదిరాజ్ కులస్తులు**

**సమగ్ర విచారణ చేపట్టాలని అక్కన్నపేట ఎమ్మార్వోకు ఆదేశాలు జారీచేసిన ఆర్డీవో రామ్మూర్తి**



**సిద్దిపేట జిల్లా మీడియా టుడే బ్యూరో హుస్నాబాద్, సెప్టెంబర్ 7:**
అక్కన్నపేట మండలం గుబ్బడి గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తుల భూమిని అన్యాయంగా పట్టా చేసుకున్న వ్యక్తి నుంచి తిరిగి కుల సంఘానికే అప్పగించాలని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో రామ్మూర్తికి ముదిరాజ్ కులస్తులు వినతిపత్రం అందజేశారు. తమ కుల సంఘానికి చెందిన భూమిని మాజీ కుల పెద్దమనిషి మెడబోయిన రాజయ్య 2018లో ఆర్ఓఆర్లో తన పేరుపై అక్రమంగా పట్టా చేయించుకున్నారని వారు ఆరోపించారు.వివరాల్లోకి వెళితే.. గుబ్బడి గ్రామంలో ముదిరాజ్ కులస్తుల తాతల కాలం నుంచి భూమికి సంబంధించిన హక్కులు కొనసాగుతున్నాయని కులస్తులు తెలిపారు. 1983లో అప్పటి కొండా మాధవరెడ్డి తనకు ఉన్న 30 ఎకరాల భూమిని వివిధ కుల సంఘాలకు రెండు ఎకరాల చొప్పున రూ.3,000కు ఇవ్వడానికి ముందుకు వచ్చారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ముదిరాజ్ కులస్తులు గోపు తిరుపతిరెడ్డి, హరికృష్ణరెడ్డి తదితరుల వద్ద రెండు ఎకరాల భూమిని పట్టా చేయించుకున్నారని తెలిపారు. అదే సమయంలో మెడబోయిన రాజయ్య కూడా రెండున్నర ఎకరాల భూమిని కొనుగోలు చేశారని పేర్కొన్నారు.అనంతరం మెడబోయిన రాజయ్య గుబ్బడి ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని, 2018లో తన భూమిని ఆర్ఓఆర్లో పట్టా చేయించుకునే క్రమంలో ముదిరాజ్ కులస్తుల ఆధీనంలో ఉన్న రెండు ఎకరాల భూమిని కూడా తన పేరుపై అక్రమంగా పట్టా చేయించుకున్నారని కులస్తులు ఆరోపించారు. ఈ విషయంపై గతంలో పెద్దమనుషుల సమక్షంలో చర్చ జరగగా, భూమిని కులస్తులకు తిరిగి అప్పగిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.అయితే ప్రస్తుతం 2026లో కుల సంఘం భూమిని దున్నేందుకు వెళ్లిన సమయంలో తమ భూమిని తమకు ఇవ్వాలని రాజయ్యను కోరగా, “మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి.. కోర్టుకు వెళ్లండి” అంటూ సమాధానం ఇస్తున్నారని ముదిరాజ్ కులస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తమ భూమిని కాపాడుకోవడం కోసం అధికారులను ఆశ్రయించినట్లు తెలిపారు.సుమారు 180 మంది సభ్యులు ఉన్న ముదిరాజ్ కుల సంఘానికి చెందిన భూమిని కాపాడాలని కులస్తులు అధికారులను కోరారు. అధికారులు సమగ్ర విచారణ జరిపి భూమికి సంబంధించిన పాత రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, పట్టా వివరాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.తమ కుల సంఘానికి చెందిన భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నట్లు విచారణలో తేలితే సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, పట్టాను రద్దు చేసి భూమిని తిరిగి ముదిరాజ్ కుల సంఘానికి అప్పగించాలని ఆర్డీవోను కోరారు. కుల సంఘం భూమిని కాపాడి 180 మంది సభ్యులకు న్యాయం చేయాలని ముదిరాజ్ కులస్తులు విజ్ఞప్తి చేశారు.అనంతరం హుస్నాబాద్ ఆర్డిఓ ఈ విషయంపై సమగ్ర విచారణ చేపట్టాలని అక్కన్నపేట ఎమ్మార్వో కి ఆదేశాలు జారీ చేశారు.

# నన్యత ప్రమాణాలు పాటించని కోళ్ల ఫారాలపై తగిన చర్యలు తీసుకోండి




**మర్కుక్ ,సెప్టెంబర్ 7, మీడియా టుడే**
మర్కుక్ మండలం,కర్కపట్ల గ్రామ పరిసరాల్లోని కోళ్ల ఫారాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు దుర్వాసన, ఈగలు, కోళ్ల వ్యర్థాలు, చనిపోయిన కోళ్లను సక్రమంగా పూడ్చి పెట్టకపోవడం వీధికుక్కల బెడద తదితర సమస్యలపై సదానంద్ కొంతమంది గ్రామ యువకులతో కలిసి ప్రజావాణిలో స్థానిక అధికారులకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ వెంటనే అధికారులు తనిఖీలు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా వర్షాకాలంలో తేమ, కోళ్ల వ్యర్థాల కారణంగా దుర్వాసన మరింత పెరుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అలాగే, గ్రామస్థుల ఆరోపణల ప్రకారం కొన్ని సందర్భాల్లో చనిపోయిన కోళ్లను సరైన శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వర్తించకుండా బయట పడేయడం జరుగుతోంది. దీంతో వీధికుక్కలు వాటిని గ్రామంలోని ఇళ్ల సమీపానికి లాక్కొచ్చే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. దీనివల్ల గ్రామంలో పరిశుభ్రత దెబ్బతినడంతో పాటు ప్రజల ఆరోగ్య భద్రతపై ఆందోళన నెలకొంది.ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు మరియు మహిళలు ఈ సమస్యల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు తెలియజేస్తున్నారు. ఇళ్లలో ఆహారం తీసుకోవడం, పిల్లలను బయటకు పంపడం వంటి సాధారణ పనులు కూడా ఇబ్బందికరంగా మారుతున్నాయని ప్రజలు వాపోతున్నారు.ఈ సమస్యలపై గతంలో పలుమార్లు సంబంధిత అధికారులకు మరియు గ్రామ పంచాయతీ ప్రతినిధులకు ఫిర్యాదు చేసినప్పటికీ, సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కావున, గ్రామంలోని కోళ్ల ఫారాలపై సంబంధిత అధికారులతో సమగ్ర తనిఖీ నిర్వహించి,కోళ్ల ఫారాల నుంచి వెలువడుతున్న దుర్వాసనపై పరిశీలన చేయాలి.కోళ్ల వ్యర్థాలు, చనిపోయిన కోళ్లను నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారా లేదా తనిఖీ చేయాలి.ఈగలు, దోమలు మరియు వీధికుక్కల సమస్యకు తగిన చర్యలు తీసుకోవాలి.ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతకు హాని కలిగించే పరిస్థితులు ఉంటే సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి.“ఉపాధి పేరుతో వచ్చిన ఫారాలు... ప్రజల జీవన ప్రమాణాలకు భారంగా మారకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వద్దు

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ కలెక్టరేట్: మీడియా టుడే సెప్టెంబర్ 07, 2026**
ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందే ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఒక సమస్య పరిష్కారానికి ఒకటి కంటే ఎక్కువ శాఖల ప్రమేయం ఉన్నప్పుడు ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలు తదితర అంశాలకు సంబంధించి ప్రజల నుంచి దరఖాస్తులు అందాయి. ప్రతి అర్జీని పరిశీలించి, అర్హత, నిబంధనల మేరకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ అధికారుల ప్రధాన బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డి.ఆర్.ఓ. రాథోడ్ రమేష్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 14 వేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులను వెంటనే చెల్లించాలి

## భూపాలపల్లి జిల్లా నాయకులు డిమాండ్




**భూపాలపల్లి / మీడియా టుడే సెప్టెంబర్ 8**

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 14 వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్ వద్ద 100 మంది విద్యార్థులతో కలిసి ధర్నా రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా బీసీ ఎస్ సి ఎస్ టి జేఏసీ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్ మరియు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్ లు మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం 30 లక్షల మంది విద్యార్థులకు చెల్లించాల్సినటువంటి 14000 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులను చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ గత వారం రోజుల నుండి కలెక్టరేట్లు కార్యాలయాల నుండి మొదలుకుంటే ఆర్డీవో, ఎంఆర్ఓ కార్యాలయాల స్థాయి వరకు అనేక వినతి పత్రాలు అందించినా కూడా ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రాలలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాల్సి వచ్చిందని, ఫీజు రియంబర్స్మెంట్ విషయంలో గత వారం రోజుల నుండి బీసీ ఎస్ సి ఎస్ టి జేఏసీ డీడీస్పీ చేస్తున్న పోరాటాలకు సంబంధించి రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం రాష్ట్ర ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నప్పటికీ ప్రభుత్వం ముఖ్యమంత్రి నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు.. అంతేకాకుండా రాష్ట్రంలో రైట్ ఎడ్యుకేషన్ యాక్టు 2009 ప్రకారం ప్రభుత్వం అన్ని ప్రైవేట్ స్కూళ్లలో 25% సీట్లను ఉచితంగా పేద విద్యార్థులకు అందించాల్సి ఉండగా ఆ చట్టం ఎక్కడ రాష్ట్రంలో అమలుకు నోచుకోలేక లక్షలాది మంది పేద విద్యార్థులు ప్రైవేట్ విద్య సంస్థల్లో ఫీజు లు కట్టుకునే దీనమైన పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం కలిపించిదని వారు వాపోయారు.ఫీజు రియంబర్స్మెంట్తో సంబంధం లేకుండా కళాశాలలో విద్యార్థులని ఏ రకంగా కళాశాలల యాజమాన్యాలు ఇబ్బంది పెట్టకుండా ఉచితంగా వారి సర్టిఫికెట్లను జారీ చేసేందుకు ఒక గవర్నమెంట్ ఆర్డర్( జీవో )ని విడుదల చేయాలనీ, విద్యా శాఖలో అనేక రకాల అంశాలు ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్లు, ఆర్ టి ఈ ఫీజు బకాయిలు,ఉచిత విద్య, భోజనం, విద్యార్థుల ఆరోగ్యాల ల పట్ల తీసుకున్న జాగ్రత్తలు, వారి మెస్ ఛార్జ్, హాస్టల్ ల నిర్వహణ వంటి అన్ని అంశాలపై ప్రభుత్వం వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు..లేని పక్షంలో విద్యార్థుల భవిష్యత్ కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం ఆమరణ నిరాహార దీక్షకి సైతం దిగుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు జేరిపోతుల సనత్,ఎంజేస్ జిల్లా కన్వీనర్ పర్లపెల్లి వంశీ మహారాజ్ , డి ఎస్ పి జిల్లా నాయకులు చిట్యాల శ్రీనివాస్,పుల్ల అశోక్,శీలపాక హరీష్,కండె రవి, నద్దునూరి రాజు కుమార్, రత్న రమేష్,గుండ్ల ఓంకార్,పంగ మహేష్ , మంద ప్రవీణ్ మేకల ఓంకార్,బోనగిరి తేజ, ఎర్రబెల్లి శ్రవణ్, మౌర్య జన్నే జనార్దన్ కొర్రి అశోక్ వంగపండ్ల రాజయ్యా యాదవ్ లు విద్యార్థులు తదితర నాయకులు పాల్గొన్నారు..

# బిఆర్ఎస్ నాయకుల నిరసన

**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 7:**

రాయికల్ పట్టణంలో అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్నా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ప్రదాన రహదారిపై మండల, పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు రోడ్డుపై బైటయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు పడుతున్న ఇబ్బందులను కష్టాలను అసెంబ్లీలో చర్చించకుండా అరెస్టు చేయడం సరికాదని అన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బిఆర్ఎస్ నాయకులను తరలించారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్ కుమార్, కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి మహేష్ గౌడ్, సర్పంచ్ గుమ్మడి సంతోష్, సుధీర్ రెడ్డి, మహేశ్వర్ రావు, చింతలపెల్లి గంగారెడ్డి, జకిలేటి హరిష్ రావు, కన్నక మహేందర్, రాజేందర్ గౌడ్, రమాపతి రావు, మండ రమేష్, ఎనుగంటి రవి, రాజేశ్వర్ రావు, కోల రాజు, కునుమల్ల రాజం, తిరుపతి రావు, ముంజాజ్, రాంప్రసాద్, తలారి రమేష్, సుతారి తిరుపతి, సాగర్, గంగారెడ్డి, గంగ మల్లయ్య, సత్యనారాయణ, భుక్యలక్ష్మి, బుజ్జక్క, సోహైల్, రాజేంధర్ రెడ్డి,



నవీన్, జగతిరెడ్డి, లక్ష్మణ్, చిన్నా,రవి గౌడ్, నారాయణ, రాజేందర్ రెడ్డి, శ్రీను నాయక్, వినోద్, మహేష్, అస్లాం, బట్టు రంజిత్, కంది రంజిత్, రాజు, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 15 వినతులు





**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 7:**

రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా పలు సమస్యలపై ప్రజావాణికి 15 వినతులు వచ్చినట్టు ఎంపిఓ సుష్మ తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన వైఫల్యంపై, హామీలు అమలు చేయాలని.... యువ నాయకులు మహమ్మద్ షాకీర్ పట్టణంలోని హేమ థియేటర్ పక్కన గల రహదారిని 30 సంవత్సరాల నుండి ప్రజలు ఉపయోగిస్తున్నారని కాల క్రమేణా రహదారి నిర్వహణ లేక కనుమరుగయ్యే పరిస్థితి ఉందని రహదారి అందుబాటులోకి తేవాలని.... జగన్నాథ్ పూర్ నవశక్తి యూత్ ఆధ్వర్యంలో నిదులు మంజూరు చేసి మూడు సంవత్సరాలు గడుస్తున్నా జగన్నాథ్ పూర్, బోర్నపల్లి మద్య వాగుపై వంతెన నిర్మాణం చేపట్టలేదని తొందరగా వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రజావాణిలో వినతి పత్రాలు సమర్పించారు. తహశీల్దార్ నాగార్జున, మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, ఎస్సై సుధీర్ రావు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి లోని ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాలని కలెక్టర్ కు ఫిర్యాదు.

**జనగామ, సెప్టెంబర్ 07, మీడియా టుడే:-**

పాలకుర్తి మండల కేంద్రములోని సర్వే నెంబర్ 393 లోని ప్రభుత్వ భూమి ని దివి: 28.03.1972 సంవత్సరంలో స్థానిక షెడ్యూల్డు కులాల వారికి ఇండ్ల స్థలాల కొరకు అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 393/దీ (6ం8) ాాణ 393/దీ (2ం4) 6.32 (ఆరు ఎకరముల ముప్పై రెండు గుంటల) భూమి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ పేరున రిజిస్ట్రేషన్ చేయబడిన భూమిలో నుండి ఎ.1.00 (ఒక ఎకరము) భూమిని కొంతమంది అక్రమార్కులు పోర్జరి పత్రాలతో పట్టాదారు పాసు పుస్తకాలు సృష్టించుకొని క్రయ విక్రయాలకు పాల్పడుతూ దురాక్రమణ చేస్తున్నారని, వారిపై తగు చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా చూడాలని సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో పాలకుర్తి కి చెందిన అంబేద్కర్ కమిటీ సభ్యులు, ఎడవెల్లి సోమ మల్లయ్య, జి.వై సోమయ్య, ఎడవెల్లి సునీల్ మహాజన్ లు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తిలోని సర్వే నెంబర్ 393 లో దళితుల కోసం 6.32 ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసి దళిత కాలనీకి కేటాయించగా దళిత కాలనీ నిర్మాణం జరిగిందని ఆ భూమిని అమ్మిన వీరమనేని యాదమ్మ, వీరమనేని కమలాకర్ రావు లు ప్రభుత్వానికి విక్రయించగా ఇట్టి భూమిలోని రోడ్డు కు దక్షణం వైపు ఉన్న ఒక ఎకరాన్ని అమ్మిన వారి వారసుడు వీరమనేని వెంకటేశ్వరరావు అక్రమంగా తప్పుడు పత్రాలు సృష్టించుకుని, ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టించి పాస్ పుస్తకాలు పొంది భూమిని ఇతరులకు విక్రయించి రిజిస్ట్రేషన్ చేయగా వీరు ఆవుల నాగమ్మ అనే మహిళలకు విక్రయించి రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. ఈ క్రమంలో భూమి హక్కులలో తప్పిదం జరిగిందని తెలుసుకున్న ఆవుల నాగమ్మ కోర్టులో కేసు వేసిందని కేసు నెం, 413/2020 ఈ కేసులో ప్రతివాదులుగా జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వోలను చేర్చి నోటీసులు పంపగా ఈ కేసు జనగామ జిల్లా జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారణలో ఉందని తెలిపారు. ఈ భూమిపై మేము అందించిన



ఆధారాలతో కలెక్టర్ విచారణ జరిపి ఈ భూమిని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, మరియు గ్రంథాలయానికి దళితులు కెటాయించుకోగా అంబెడ్కర్ భవనం నిర్మాణంలో ఉందని ఇతరులు ఎవరూ ఆక్రమించు కోకుండా దళితులు నిర్మించుకుంటున్న అంబెడ్కర్ కమ్యునిటీ హాల్, గ్రంథాలయంకోసం కాపాడాలని కోరుకుంటున్నామని తెలిపారు.

# దళిత జాతిని చిన్నచూపు చూస్తున్న బి ఆర్ఎస్ పార్టీ



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే సెప్టెంబర్ 07:**

దళితులు అంటే అంత చిన్న చూపా!ఖాబర్దార్ తాత మధు! స్పీకర్ కి వెంటనే మరియు నా దళిత జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలీనా దళిత వర్గానికి చెందిన స్పీకర్పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన వల్గర్, అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని. కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అన్నారు.ఖబడ్దార్ తాత మధు.. దళిత స్పీకర్ను కించపరిచేలా మాట్లాడటం వెంటనే ఆపాలి. తక్షణమే స్పీకర్కు, నా దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి" అని డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదని, దళిత జాతి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తుంది బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. దళితులను కించపరిచినా ఎమ్మెల్సీ తాత మధు దళితులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి ప్రశ్నించారు. తాత మధు వ్యాఖ్యలపై బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం మౌనం వీడి, ఆయనపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా ఎమ్మెల్సీ పదవిపై అనర్హత చర్యలు పరిశీలించాలని డిమాండ్ చశారు.నిన్న ఫామ్హౌస్లో బిఆర్ ఎస్ పార్టీ స్క్రిప్ట్.. ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అసెంబ్లీలో ఆస్కార్ లెవెల్ యాక్టింగ్?పోలీసులపై దౌర్జన్యం చేస్తే చూస్తూ ఊరుకోవాలా?కేటీఆర్, కౌశిక్ రెడ్డి, తాత మధు తదితరులు విధుల్లో ఉన్న పోలీసులతో గల్లా పట్టడం, తోసేయడం, భుజాలపై కొట్టడం వంటి ఘటనలకు పాల్పడితే ప్రభుత్వం, పోలీసు శాఖ చేతులు కట్టుకుని చూస్తూఊరుకోవాలా?అనిప్రశ్నించారు.ప్రజాప్రతినిధులమ నే అహంకారా ధోరణితో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని, చట్టం ముందు అందరూ సమానమేనని.బి ఆర్ ఎస్ నేతలు అది గుర్తుంచు కోవాలి అని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా తమ భాష, ప్రవర్తన మార్చుకోవాలి. లేకపోతే ప్రజలే తగిన రాజకీయ గుణపాఠం చెబుతారు.కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షులుధరావత్ సురేష్ నాయక్ అన్నారు.



రామంతాపూర్ 8ష్ట్ర డివిజన్ యూత్ ప్రెసిడెంట్ సర్వ ఆనంద్ యాదవ్ గారి పుట్టిన రోజు సందర్భంగా గా BRS పార్టీ ఆఫీస్ లో సిదిపేట్ MLA హరీష్ రావు ఉప్పలబండారి లక్ష్మారెడ్డి గారు ఆనంద్ యాదవ్ కి శాలువ కాపీ జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు..

# వాటర్ ప్యూరిఫైడ్ అందజేత




రాయికల్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలకు స్నేహం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం వాటర్ ప్యూరిఫైడ్ అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్, అధ్యక్షులు సందెల విక్రమ్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి నీరు అందించేందుకు ప్యూరిఫైడ్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అన్వేష్, విజయ్, సునీల్, కార్తీక్, నవీన్, వినయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 7:**

మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సులోచన డిమాండ్ చేశారు. రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో సోమవారం మధ్యాహ్న భోజన కార్మికుల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సులోచన మాట్లాడుతూ కార్మికులకు ప్రతినెలా బిల్లులు సకాలంలో చెల్లించాలని, మధ్యాహ్న భోజనంలో భాగంగా అందించే కోడిగుడ్లను ప్రభుత్వమే నేరుగా సరఫరా చేయాలని, వంటకు అవసరమైన గ్యాస్కు ప్రభుత్వం సబ్సిడీ అందించాలని, కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, రిటైర్మెంట్ అనంతరం బెనిఫిట్స్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు గుండ శంకరమ్మ, దంతుల లక్ష్మీ, నీల, గంగ రాజమ్మ, కమల, లావణ్య, రాజేశ్వరి, గంగమణి తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులకు ఇండ్లు మంజూరు చేయాలని వినతి





**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 7:**

రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో అర్హులైన పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని సోమవారం ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో తహశీల్దార్ నాగార్జునకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ అధ్యక్షులు చింతకుంట సాయికుమార్, ప్రధానకార్యదర్శి సింగిడి శంకరయ్య, కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్ లు మాట్లాడుతూ రాయికల్ పట్టణంలో అనువైన ప్రదేశంలో మండల వ్యాప్తంగా వివిధ వార్త మాధ్యమాలలో పని చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా నిలుస్తున్నా జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు మంజూరు చేయవలసిందిగా తహశీల్దార్ ను కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఎండి ముజాఫర్, గుర్రాల వేణు, ఉపాధ్యక్షులు యాచమనేని కిరణ్ కుమార్, సింగని శ్యాంసుందర్, ఓరుగంటి బీమారాజ్, ఇమ్మడి విజయ్, కల్లెం శ్రీనివాస్, మాలావత్ వెంకటేష్ , గంట్యాల ప్రవీణ్, మహమ్మద్ షాకీర్, కోమటిరెడ్డి కిష్టారెడ్డి, మామడిపల్లి లక్ష్మణ్, గట్టుపల్లి నరేష్, దుగ్యాల రమాపతి రావు, మారుతి, ఇర్ఫాన్, కొండ కళ్యాణ్, ఉరుమాండ్ల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్? ట్యాంక్? ఎక్కి మున్సిపల్ కార్మికుడి నిరసన

**నిజామాబాద్ ( మీడియా టుడే ) సెప్టెంబర్ 07.**



నిజామాబాద్? నగరంలో ఓ మున్సిపల్? కార్మికుడు నిరసన తెలిపారు.తమను వేధిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.?కార్పొరేషన్?లో వాటర్? వర్క్స్?? విభాగంలో పని చేస్తున్న యూసుఫ్ వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపాడు.ఔట్? సోర్సింగ్? ఉద్యోగులకు సమయానికి వేతనాలు ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం జోన్? --2 కార్యాలయం గోల్? హనుమాన్? వాటర్? ట్యాంక్? ఎక్కి నిరసన తెలిపాడు. తమను వేధిస్తున్న శానిటేషన్ అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే వేతనాలు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలన్నారు.

## కాంగ్రెస్ హామీలకు 'బాకీ కార్డు'

### రేవంత్ దిగిపోవాలంటూ బీఆర్ఎస్ నిరసన



**జగదేవ్‌పూర్ :సెప్టెంబర్ 7, (మీడియా టుడే)**

జగదేవపూర్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ పలుగుగడ్డ గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం వినూత్న నిరసన చేపట్టారు. గ్రామ అధ్యక్షుడు పిట్టల అంజయ్య ఆధ్వర్యంలో ఇంటింటికీ 'బాకీ కార్డులు' పంపిణీ చేసి, ప్రభుత్వం ప్రజలకు నెరవేర్చాల్సిన హామీల వివరాలను వివరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నర్ర కనకయ్య మాట్లాడుతూ.. హామీలు అమలు చేయకపోతే ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. మహిళలకు నెలకు రూ. 2,500, పెన్షన్ల పెంపు, దివ్యాంగులకు రూ. 6,000, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కింద తులం బంగారం వంటి హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీపతి రాజేశ్వరి రవి, వార్డు సభ్యుడు నర్ర కృష్ణ, లింగాల కనకయ్య, చెక్కల కృష్ణ, నర్ర కనకయ్య, గువ్వ రమేష్, చెక్కల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




**: నిర్మల్: కలెక్టరేట్ :మీడియా టుడే సెప్టెంబర్ 07, 2026**

జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అన్ని మండలాల ఎంపిడివోలతో సోమవారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారీగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయో అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, నిజమైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. గుర్తించిన లబ్ధిదారుల వివరాలు ఎంపీడీవోల లాగిన్ ల నుంచి పై స్థాయికి వెంట వెంటనే పంపాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లు త్వరిత గతిని పూర్తయ్యేలా అధికారులు చొరవ చూపాలన్నారు. సాంకేతిక సమస్యలు ఏవైన ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఎప్పటికప్పుడు పూర్తయ్యేలా చూడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ బొల్లరపు స్వప్న గిరిధర్ గృహప్రవేశానికి హాజరైన ఆడువాల జ్యోతి లక్ష్మణ్



**జగిత్యాల మీడియా టుడే –; సెప్టెంబర్ 6**

జగిత్యాల ఇందిరమ్మ కాలనీలో 14వ వార్డు కౌన్సిలర్ బొల్లరపు స్వప్న గిరిధర్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ గృహప్రవేశ కార్యక్రమానికి జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం హాజరై బొల్లరపు స్వప్న గిరిధర్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహంలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, సొంతింటి కల నెరవేరడం ప్రతి కుటుంబానికి ఎంతో ఆనందకరమైన విషయమని అన్నారు. ఇందిరమ్మ కాలనీలో నూతన గృహాన్ని నిర్మించుకుని గృహప్రవేశం చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ పంట సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు07:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని 17 రెవెన్యూ గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ పంట సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. అశోక్ కుమార్ కోరారు. సన్న రకాల వరి సాగు చేసే రైతులు వివరాలు నమోదు చేయిస్తేనే క్వింటాలుకు రూ. 500 బోనస్ వర్తిస్తుందని తెలిపారు. సెప్టెంబర్ 30, 2026 చివరి తేదీలోపు ప్రతి రైతు తమ పొలాల వివరాలను నమోదు చేయించుకోవాలని, సందేహాల కోసం రైతువేదికను సంప్రదించాలని సూచించారు.

### అసెంబ్లీ ప్రాంగణంలో అవమానానికి నిరసనగా

# కౌడిపల్లిలో బీఆర్ఎస్ భారీ ర్యాలీ



**కౌడిపల్లి, సెప్టెంబర్ 7: మీడియా టుడే**

నర్సాపూర్ శాసనసభ్యురాలు, మాజీ మంత్రి వాకిటి సునీత లక్ష్మారెడ్డికి అసెంబ్లీ ప్రాంగణం వద్ద జరిగిన అవమానకర ఘటనను నిరసిస్తూ కౌడిపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో కౌడిపల్లి మండల కేంద్రానికి చేరుకుని ర్యాలీలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి జరిగిన అవమానాన్ని తీవ్రంగా ఖండిస్తూ నినాదాలు చేశారు. ప్రజా ప్రతినిధులను అవమానించడం సరికాదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి అండగా నిలుస్తామని, ఆమెకు జరిగిన అవమానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడే ప్రజా ప్రతినిధుల పట్ల గౌరవం ఉండాలని అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సారా రామగౌడ్, నాయకులు దుర్గారెడ్డి, మహిపాల్ రెడ్డి, సర్పంచులు రవి యాదవ్, శివానందరెడ్డి, కోల శ్రీనివాస్, అలాగే బాలకృష్ణ, కుమార్, గణేష్ కుమార్, కుద్బుద్దీన్ పాషా, నాయకులు గోపాల్, రమేష్ నాయక్, పోచయ్య, రవి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే యువ నాయకులు సందీప్ కుమార్, యాదుల్లా, మహబూబ్, సుధాకర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు.బీఆర్ఎస్ శ్రేణుల భారీ

### స్పీకర్‌ను కించపరిచేలా, అసభ్య పదజాలంతో మాట్లాడటం

# ప్రజాస్వామ్య వ్యవస్థకు, శాసనసభ గౌరవానికి అవమానకరం

### - మంత్రి దామోదర్ రాజనర్సింహ



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 07:**

అసెంబ్లీ స్పీకర్ వంటి అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిపై ఓ ఎమ్మెల్సీ బూతులు తిడుతూ, అమర్యాదకరంగా మాట్లాడటాన్ని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ తీవ్రంగా ఖండించారు.స్పీకర్‌ను కించపరిచేలా, అసభ్య పదజాలంతో మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థకు, శాసనసభ గౌరవానికి అవమానకరం అని మంత్రి పేర్కొన్నారు.రాజకీయ విభేదాలు ఉండవచ్చు. విధానాలపై విమర్శలు చేయవచ్చు. కానీ ఒక రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిని వ్యక్తిగతంగా కించపరిచేలా మాట్లాడటం ఏ విధంగానూ సమర్థనీయం కాదన్నారు. ప్రత్యేకించి, దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్నప్పటికీ ఆయనను అవమానించేలా మాట్లాడటం అత్యంత ఆందోళనకరమైన విషయం అని మంత్రి అన్నారు.దళితులు ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత స్థాయికి ఎదిగి, అత్యున్నత పదవులను అలంకరించినప్పటికీ వారిపై వివక్ష, చిన్నచూపు, అవమానకరమైన వ్యవహారశైలి ఇంకా కొనసాగుతుండటం దురదృష్టకరమన్నారు.స్వాతంత్ర్యం వచ్చి ఎనభై ఏళ్లు అవుతున్నా ఇప్పటికి కూడా దళితుల పట్ల ఇలాంటి మానసిక వివక్ష కొనసాగడం బాధాకరం అని దామోదర్ రాజనర్సింహ అన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, గౌరవం కల్పించినప్పటికీ, దళితులు ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా వారిని ఇంకా చిన్నచూపు చూసే మనస్తత్వం కొనసాగడం సమాజం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అంశమన్నారు.ఒక దళితుడు అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్నప్పుడు కూడా ఇలాంటి అవమానకరమైన వ్యాఖ్యలకు గురికావడం కేవలం ఒక వ్యక్తిని అవమానించడం మాత్రమే కాదని, దళిత సమాజం పట్ల ఉన్న వివక్షపూరిత మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తుందని మంత్రి అన్నారు. ప్రజాప్రతినిధులు తమ హోదా, బాధ్యతలను గుర్తించి మాట్లాడాలని, పరస్పర గౌరవాన్ని పాటించాలని ఆయన సూచించారు. రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందన్నారు.సదరు ఎమ్మెల్సీ గారిపై శాసనసభ నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పీకర్ గారిని మంత్రి కోరారు.

# తాత మధు, కేటీఆర్‌ల దిష్టిబొమ్మ దగ్ధం



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్: మీడియా టుడే , సెప్టెంబర్ 07**

దళిత వర్గానికి చెందిన శాసనసభ స్పీకర్‌ను ఎమ్మెల్సీ తాత మధు, ఎమ్మెల్యే కేటీఆర్ దూషించడాన్ని నిరసిస్తూ వారి దిష్టిబొమ్మలను సోమవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, బాధ్యతాయుతమైన పదవిలో ఉండి స్పీకర్‌పై అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాత మధును వెంటనే శాసనమండలి నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే చర్యలను కాంగ్రెస్ పార్టీ సహించబోదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మామిడి రాజు, వల్లంపట్ల గ్రామ సర్పంచ్ నేరెళ్ళ విజయ్, రేపాక గ్రామ సర్పంచ్ కాత మల్లేశం,బోటిమీదపల్లి సర్పంచ్ సుమను–శివాని, వార్డు సభ్యులు రేగుల కార్తిక్, ప్యాక్స్ డైరెక్టర్లు ఒగ్గు రమేష్, ఎలుక అనిల్, యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మచ్చ రాజేశం, వీరేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతగిరి బాలపోచయ్య, బాలరెడ్డి, హనుమంత రెడ్డి, బడుగు లింగం, న్యాత బాబు, శ్రీనివాస్, జమాల్, నరేందర్ రెడ్డి, నవీన్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు తుమ్మ బాలు, దాసరి శివ, ఒగ్గు మధు, యాస నిఖిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చేసింది మూడు ఎగ్గొట్టింది 30 హామీలు.

**ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు మాజీ ఎమ్మెల్యే మర్రి, సవాల్.**

**అచ్చంపేటలో అధికార పార్టీకి కౌన్డౌన్ మొదలైంది-రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ బీమా సవాల్.**





**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 7):**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మొండి చేయి చూపుతోందని మాజీ ఎమ్మెల్యే, అచ్చంపేట సమన్వయకర్త మర్రి ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని మినీ ఎన్టీఆర్ స్టేడియం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సబ్‌స్టేషన్ ఎదుట నిరసన చేపట్టి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీల్లో చేసింది మూడు మాత్రమేనని, మరో 30 హామీలను ఎగ్గొట్టిందని విమర్శించారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు ఎగ్గొట్టిన హామీలపై చర్చకు సిద్ధమని ఆయన సవాల్ విసిరారు.కొట్లాడి ఒక ప్రాజెక్టు అయిన తెచ్చావా "అచ్చంపేట కోసం కొట్లాడి ఒక్క ప్రాజెక్టునైనా సాధించారా? చర్చకు సిద్ధమా?" అని ప్రశ్నించారు."నల్లమల ముద్దుబిడ్డ సీఎం రేవంత్‌రెడ్డి" అని పదేపదే చెప్పుకునే ఎమ్మెల్యే.. అచ్చంపేటకు ఏం తీసుకొచ్చారో, ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కొడంగల్, కొండారెడ్డిపల్లి ప్రాంతాలకు ఎన్ని నిధులు ఇచ్చారు? అచ్చంపేట బిడ్డనని చెప్పుకునే ముఖ్యమంత్రి అచ్చంపేటకు ఎన్ని నిధులు కేటాయించారని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, పేదల ఉసురు తగిలి ఈ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని ఆయన వ్యాఖ్యానిం చారు. తెలంగాణ సాధించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప విలువలు కలిగిన నాయకుడని పేర్కొన్నారు. కేసీఆర్‌పై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటనివి మర్శించారు." గ్గు, శరం ఉంటే ఇచ్చిన హామీలను అమలు చేయాలి. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో అధికార పార్టీకి కౌంట్ డౌన్అచ్చంపేటలో అధికార కాంగ్రెస్ పార్టీకి కౌంట్‌డౌన్ మొదలైందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ భీమా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు.అచ్చంపేట పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. హామీల అమలుపై ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కల్లబొల్లి మాటలు చెబుతున్నారని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు."అంబేద్కర్ సాక్షిగా ఇదిగో బీఆర్ఎస్ క్యాడర్ కదం తొక్కుతోంది. ప్రజా సమస్యలపై పోరాటానికి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారు" అని శ్రీకాంత్ భీమా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, హామీల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మనోహర్, శ్రీకాంత్ భీమా, నరసింహ గౌడ్, తులసి రామ్, వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.